Crime News
దీ క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

మంగళవారం, ఫిబ్రవరి 11, 2025 | సంపుటి - 20 | సంచిక 136 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# కుంభమేళాకు హాజరైన రాష్ట్రపతి ముర్ము

**ఘనంగా స్వాగతించిన సిఎం యోగి, గవర్నర్ ఆనందీబెన్**

**త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన ద్రౌపది**




ప్రయాగరాజ్ : ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఢిల్లీ నుంచి బయల్దేరిన ముర్ము.. 10 గంటలకు ప్రయాగ్ రాజ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి యూపీ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. 2లో

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ

**సమయం కోరిన అసెంబ్లీ సెక్రటరీ లాయర్**

**మరోమారు 18కి వాయిదా వేసిన సుప్రీం**



2

# పరీక్షలే సర్వస్వం కాదు.. మనం రోబోలం కూడా కాదు

## పరీక్షలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందుకు సాగాలి

**బంతిపై బ్యాటర్ దృష్టిలా చదువుపై శ్రద్ధ పెట్టాలి**

**తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచరాదు**

**పరీక్షాపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ**

తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.'బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. 2



# ఉత్తరాది రాష్ట్రాలకంటే అభివృద్ధి చెందటం తప్పా

**ప్రధాని ఒకే ఎన్నిక వెనుక ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ దాని సారాంశం**

**రాష్ట్రాల హక్కులు లాక్కునేందుకు కేంద్రం యత్నం**

**దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి**

**మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సిఎం**




ఉత్తరాది రాష్ట్రాలకంటే దక్షిణాది రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయనా కేంద్రం నిధులు విడుదల చేయడం లేదా అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. దేశం.. ఒకే ఎన్నిక నిజానికి ఒకే వ్యక్తి..ఒకే పార్టీ అనే విధానమని..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రహస్య అజెండా అదే అని రేవంత్ రెడ్డి అన్నారు. నియోజక వర్గాల పునర్విభజన మరో అంశమని, కుటుంబ నియంత్రణ విధానంతో పాటు ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే దక్షిణాది రాష్ట్రాలు మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినందుకు దక్షిణాది ని శిక్షిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు.

హైదరాబాద్ :

మలయాళీ దినపత్రిక మాతృభూమి కేరళ రాజధాని తిరువనంతపురంలో ఆదివారం ఏర్పాటు చేసిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సిఎం ప్రసంగించారు. రాజ్యాంగం ప్ర సాదించిన గ్యారంటీలను, మన హక్కులను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు చేతులు కలపాలని సిఎం ఆకాంక్షించారు. తెలంగాణ రైజింగ్ అ నేది నినాదం మాత్రమే కాదని, అది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం లాకోవాలని చూస్తోందని, అందుకు ప్రధాన ఉదాహరణ యుజిసిలో సంస్కరణల పేరిట విసిల నియామకాన్ని సిఎం గుర్తుచేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఒక్కతాటిపైకి రాకుంటే ఇప్పుడున్న పార్లమెంట్ స్థానాలు కూడా జనాభా దామాషా ప్రకారం తగ్గే ప్రమాదం ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు లాంటిదని అన్నారు. తెలంగాణను భారత దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలపాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్.. విజన్ -2050, దక్షిణాది రాష్ట్రాలు ఎందుకు కలిసి పనిచేయాలనే దానిపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని, 60 ఏళ్ల కలను నెరవేర్చినందున తెలంగాణ ప్రజలు సోనియా గాంధీని ఎంతగానో ప్రేమిస్తున్నారన్నారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కోసం చేసింది ఏమీ లేదని, ఆ పార్టీ నాయకులు ఎన్నో వాగ్దానాలు చేశారే తప్ప వాటిని నెరవేర్చలేదన్నారు. తెలంగాణ జీడీపీ సుమారు 200 బిలియన్ యూఎస్ డాలర్లుగా ఉందని, 2035 నాటికి దానిని ఒక ట్రిలియన్ యూఎస్ డాలర్లుగా మార్చాలనుకుంటున్నామని వివరించారు. మిగతా 2లో

# మతతత్వ ఎజెండాతో బిజెపి పోటీ

**ఎమ్మెల్సీ నామినేషన్లలో పొన్నం విమర్శలు**

**పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబు**

2




# ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం

**భారీగా నామినేషన్ల దాఖలు**

**నేడు నామినేషన్ల పరిశీలన**



కరీంనగర్ : కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు నామినేషన్లు వెల్లువెత్తాయి. ఇప్పటి వరకు 60కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. సోమవారం సాయంత్రంతో నామినేషన్ల దాఖల గడువు ముగిసింది. ఈ ఎన్నికల్లో దాఖలైన నామినేషన్లను మంగళవారం పరిశీలించనున్నారు. 2లో

# తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన

**అధికారంలోకి వచ్చాక రైతులు సహ అందరికీ మోసం**

**రైతులు భూములు గుంజుకోవడమే రేవంత్‌కు తెలుసు**

**బిఆర్ఎస్ రైతు నిరసన సభలో కెటిఆర్ విమర్శలు**




తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన నడుస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కొడంగల్‌లో కురుక్షేత్రం మాదిరిగా యుద్ధం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, వృద్ధులు, యువతకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కొడంగల్‌లో భారాస రైతు నిరసన దీక్ష సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.

నారాయణపేట : రేవంత్ రెడ్డి ప్రజల కోసం పనిచేయడం లేదు. అనుముల అన్నదమ్ములు, అదానీల కోసమే పనిచేస్తున్నారు. రూ.కోట్లు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారు. మా ఎమ్మెల్యే సీఎం అయితే మాకు మంచి చేస్తారని కొడంగల్ ప్రజలు ఆశించారు. కానీ, రేవంత్ ప్రజల కోసం పనిచేయడం లేదు. భూములు గుంజుకోవాలనేదే ఆలోచనని అన్నారు.. రైతు బంధు డబ్బులు ఎవరికైనా వచ్చాయా?' అని ప్రశ్నించారు. నారాయణ పేట జిల్లా కోస్గిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రైతుల సంక్షేమంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. మా హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాలకు రైతుబంధు పథకానికి అందించామన్నారు. ఇది రైతుల సంక్షేమానికి మా ప్రభుత్వం చేసిన కృషి అని తెలిపారు. కానీ ప్రస్తుతం రైతులకు ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి 2లో

# దండకారణ్యంలో ఎన్కౌంటర్‌లను ఆపాలి

**మావోయిస్టు లతో చర్చలు జరపాలి**

**ఇరు దేశాల మధ్య చర్చలతో హింసకు స్వస్తిపలుకు తున్నప్పుడు తమ దేశ పౌరులతో చర్చలు చేస్తే తప్పేంటి?**

**తెలుగు బిడ్డలను పిట్టల్లా కాల్చుతుంటే రెండు ప్రభుత్వాలు పట్టించుకోవా?**

**మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్.**



హైదరాబాద్ : దండకారణ్యంలో కొన్ని నెలలుగా సాగుతున్న మారణకాండ ఆగాలంటే చర్చలే పరిష్కారం అని సీనియర్ జర్నలిస్ట్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. ఆయుధాలతో సంచరిస్తున్నారనే నెపంతో ఒక వ్యక్తి ప్రాణాలు తీసేహక్కు పోలీస్ బలగాలకు లేదన్నారు. విదేశీ శక్తులు దేశం మీద దాడికి ప్రయత్నం చేస్తే వారి జాడనునుకనిపెట్టి వారిపై దాడికి ప్రయోగించే డ్రోన్‌లను శాటిలైట్ గన్ , రోబో దేగలను మన పౌరుల మీదే ఉపయోగించడం, దారుణంగా మట్టుబెట్టడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. రెండు నెలల్లోనే వందల మంది ఎన్కౌంటర్ లో చనిపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్ట్ గా 25 ఏళ్ళు పనిచేసిన మాజీ ఎం ఎల్ ఏ క్రాంతి కిరణ్ ఇన్వెస్టిగేషన్ రిపోర్టింగ్ లో



# కుంభమేళాకు హాజరైన రాష్ట్రపతి ముర్ము

అక్కడి నుంచి మహాకుంభమేళా ప్రాంతానికి చేరుకున్నారు. త్రివేణీ సంగమ ప్రాంతంలో పడవలో విహరించారు. ఈ సందర్భంగా సంగమం వద్ద వలస పక్షులకు ఆహారం అందించారు. అనంతరం గంగా, యమునా, సరస్వతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించి గంగమ్మకు ప్రార్థనలు చేశారు. రాష్ట్రపతి ప్రయాగ్‌రాజ్‌లో ఎనిమిది గంటలకు పైగా ఉండనున్నారు. బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవట్ వృక్షాన్ని సందర్శిస్తారు. అదేవిధంగా కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్‌ను పరిశీలిస్తారు. సాయంత్రం 5.45 గంటలకు ప్రయాగ్‌రాజ్ నుంచి న్యూఢిల్లీకి బయల్దేరుతారు. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. జనవరి 13న పుష్య పౌర్ణమి సందర్భంగా మహాకుంభ్ మేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం వరకు ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగుతుంది. ఇప్పటివరకూ 42 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్రస్నానాలు ఆచరించారు. కాగా, ఈ నెల 5న ప్రధాని మోదీ కూడా కుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించారు. గంగానదికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. 90 నిమిషాల పాటు ఆయన మహాకుంభమేళాలో గడిపారు.

# తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన

17,500 రూపాయలు బాకీ ఉందని, ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి కంది రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోవడం, బాధాకరమని ఆయన అన్నారు. ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ రైతులకు, పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమిషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. కోస్గి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రజలు ఉప ఎన్నిక కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రేవంత్ రెడ్డిని ఉప ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50,000 ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ చెప్పారు. కొడంగల్ ప్రజలు రేవంత్ రెడ్డిని ఎప్పుడు బొంద పెడదామా అని ఎదురుచూస్తున్నారని, ఆయనపై ప్రజల ఆగ్రహం అంతగా పెరిగిందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ, 'రేషం లేని వ్యక్తి కాబట్టి, ఆయన తుడిచేసుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రాన్ని 'దుర్యోధనుడు'గా అభివర్ణిస్తూ, కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం జరుగుతున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి 14 నెలల పాలనలో ఏనుముల అన్నదమ్ములు, అల్లుడు, అదాని కోసం మాత్రమే పని చేస్తున్నారని ఆరోపించారు. లగచర్ల పచ్చని పంట భూములపై పలువురు చేసిన వ్యాఖ్యలపై 40 మంది రైతులను జైలుకు పంపడం వంటి అంశాలను ప్రస్తావించారు. కొడంగల్ రేవంత్ అయ్య, తాత జాగీరు కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# మతతత్వ ఎజెండాతో బిజెపి పోటీ

కరీంనగర్ : ప్రజాస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్‌ని అర్బన్ నక్సల్స్ అని ముద్ర వేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మతోన్మాదులు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీజేపీ మతతత్వ ఎజెండాతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ కి తగిన గుణపాఠం చెప్పాలని అభ్యర్థిస్తున్నానని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరుతున్నాని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరంర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకమైన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలని, గ్రాడ్యుయేట్లకు కాంగ్రెస్ ఎంతో మేలు చేసిందన్నారు. నాలుగు జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, నాటి ప్రభుత్వాన్ని జీవన్ రెడ్డి గడగడలాడించారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, జిల్లా ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ఎన్నిక కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకమన్నారు. అనంతరం పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. అన్ని కోణాల్లో నుంచి పరిశీలించి సత్తా ఉన్న నరేందర్ రెడ్డి ని అభ్యర్థిగా ఎంపిక చేయడం జరిగిందని, కాంగ్రెస్ అంటే కమిట్మెంట్ పార్టీ అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ఇస్తామని చెప్పాము ఇచ్చామని, బీజేపీ తో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. డిపాజిట్ రాదనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, కేసీఆర్ ఏడాదికి 5వేల ఉద్యోగాలు ఇస్తే సీఎం రేవంత్ నెలకు 5వేల ఉద్యోగాలు ఇస్తున్నారన్నారు. ఖాళీలు భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని, కేంద్రమంత్రిగా ఉండి బండి సంజయ్ రూపాయి కూడ తీసుకు రాలేదన్నారు. బ్జడెట్ లో తెలంగాణ రూపాయి పెట్టించలేని బీజేపీ నలుగురు ఎంపీ లు సమాధానం చెప్పాలని, కాంగ్రెస్ మాట నిలుపుకుంది కాబట్టి నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలన్నారు. ఏడాది కాలం లో రేవంత్ రెడ్డి ,శ్రీధర్ బాబు రెండు లక్షల 30 కోట్లు పెట్టుబడులు తీసుకు వచ్చారని, ఏ ప్రభుత్వం కూడ చేయని కుల సర్వే చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. బీసీ కుల గణన చారిత్రాత్మకం . కాంగ్రెస్ చేసిన కుల గణన వల్లే 56శాతం బీసీలున్నట్లు తేలిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సాగునీటి కోసం రైతుల ఆందోళన

సూర్యాపేట : ఎస్సారెస్పీ కాల్వ ద్వారా సాగునీటిని అందించాలని ఆందోళనకు దిగారు రైతులు. కాలువ ద్వారా సరిపడా సాగునీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని.. డిమాండ్ కు సరిపడ సాగునీటిని అందించి రైతులను ఆదుకోవాలని.. రైతులు సూర్యాపేట జిల్లా ఇరిగేషన్ సీఈ కార్యాలయాన్ని ముట్టడించారు. మోతే, చివ్వెంల, నడిగూడెం.. మండలాలకు చెందిన రైతులు భారీ ఎత్తున తరలిరావడంతో సీఈ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది.. యాసంగి పంటకు సాగునీరు ఇవ్వలేమని ఎడ్యుకేషన్ అధికారులు ముందే చెప్పి ఉంటే పంట సాగు చేసే వాళ్ళము కాదని రైతులు వాపోయారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యాన్ని రైతులు ఎండగట్టారు. ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా లక్షల రూపాయలు రైతులు నష్టపోయారని రైతులు మండిపడుతున్నారు.

# పరీక్షలే సర్వస్వం కాదు.. మనం రోబోలం కూడా కాదు

న్యూఢిల్లీ : కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. దిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు.పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ప్రతి పిల్లలు ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా మాత్రం 36 మంది, మిగతావారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. 'ప్రతి విద్యార్థికి భిన్నమైన టాలెంట్ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి' అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను ప్రధాని ఉదహరించారు. 'సచిన్‌కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దాన్ని గుర్తించిన అతడి తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు' అని ప్రధాని గుర్తుచేశారు. 'సమయపాలన అన్నింటికంటే ముఖ్యం. రేపు మీరు ఏం చేయాలని అనుకుంటున్నారో ఒక కాగితం మీద రాసుకోవాలి. ఏ పని కోసం ఎంత సమయం వెచ్చించాలో ఆలోచించుకోండి. మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌కు ఎక్కువ సమయం, ఇష్టం లేని దానికి తక్కువ సమయం కేటాయించొద్దు. దానికి భిన్నంగా చేయండి. కష్టమైన పాఠ్యాంశాన్ని ఒక సవాలుగా స్వీకరించండి' అని సలహా ఇచ్చారు. 'స్నేహితుల్లో మంచి లక్షణాలు గమనించండి. దానివల్ల ప్రతి పనిలో సానుకూలతను చూసే అలవాటు పెరుగుతుంది. ఇక స్నేహితుల కష్టాలను అర్థం చేసుకునేందుకు వారితో మాట్లాడండని అన్నారు. కేరళ నుంచి వచ్చిన విద్యార్థి ఆకాంక్షా ప్రధాని మోదీని హిందీలో పలకరించారు. దాంతో ఆశ్చర్యపోయిన ఆయన.. ఇంత చక్కగా హిందీ ఎలా నేర్చుకున్నావంటూ ప్రశ్నించారు. 'నాకు హిందీ అంటే చాలా ఇష్టం. నేనొక కవిత కూడా రాశా' అంటూ దానిని చదివి వినిపించారు. అలాగే.. మీరు ప్రధాని కాకపోయి ఉంటే ఏ మంత్రిత్వ శాఖ తీసుకుంటారని ఓ విద్యార్థి మోదీని అడిగారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'నైపుణ్యాభివృద్ధి శాఖ అంటే ఆసక్తి' అని చెప్పారు. 'నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి నేను నైపుణ్యాల విభాగాన్ని ఎంచుకుంటాను అని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నైపుణ్యాలపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలు అలసిపోతే పరీక్షల్లో బాగా రాయగలరా? అని అన్నారు. మనం రోబోలము కాదు, మనుషులం. పిల్లలను నాలుగు గోడల మధ్య బంధించి పుస్తకాల చెరసాలలో వేస్తే, వారు ఎప్పటికీ ఎదగలేరు అని ప్రధానమంత్రి అన్నారు. వారికి బహిరంగ ఆకాశం కల్పించాలని, స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమని అన్నారు. పరీక్షల ఒత్తిడి నుండి విద్యార్థులను విముక్తి చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ కార్యక్రమం లక్ష్యం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి ఒత్తిడి స్థాయిలను తగ్గించడం, వారు ఆరోగ్యంగా ఉండటానికి ప్రేరేపించడమే ప్రధాన ఉద్దేశం.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ

న్యూఢిల్లీ : భారాస ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోమారు వాయిదా పడింది. ఏడుగురు ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ తన పిటిషన్‌లో తెలంగాణ స్పీకర్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లను ప్రతివాదులుగా చేర్చారు. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ఇవాళ ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది.అసెంబ్లీ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. స్పీకర్ నుంచి సమాచారం కోసం మరింత సమయం కావాలని రోహత్గీ కోర్టును కోరారు. స్పీకర్‌తో చర్చించి వివరాలు అందిస్తామని తెలిపారు. ఇప్పటికే 10 నెలలు పూర్తయిందని.. ఇంకెంత గడువు కావాలని ధర్మాసనం ప్రశ్నించింది. ముకుల్ రోహత్గీ విజ్ఞప్తితో పిటిషన్‌పై తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఈ పిటిషన్ పెట్టారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్లమెంటరీ పక్రియను ఫ్రస్టేషన్‌కు గురి చేయొద్దని, ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయని తెలిపింది. ఎమ్మెల్యేలు పార్టీలు మారి 10 నెలలు అయింది.. ఇది రీజనబుల్ టైం కాదా అంటూ సుప్రీం కోర్ట్ ప్రశ్నించగా..మాకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజుల సమయం కావాలని రోహిత్గి కోరారు. మరోవైపు సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బిఆర్ఎస్ వాదిస్తుంది. రీజనబుల్ టైమ్ అంటే ఎంత సమయం కావాలో చెప్పండని కోర్టు లేవనెత్తింది. అనంతరం ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు, ఈ పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మార్పులు ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించేలా ఉంటాయని కేటీఆర్ ఆరోపించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల చర్యలతో ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసినట్లు కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కేసు తదుపరి విచారణకు వేచి చూడాల్సి ఉంది. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు ఇటీవల తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై పిటిషన్ వేయగా.. మరో ఏడుగురి పేర్లను జత చేసి కేటీఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లను జత చేసి ఈరోజు సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది.ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి దాదాపు 10 నెలలు అవుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని... వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోర్టు ముందు వాదనలు వినిపించారు బీఆర్ఎస్ తరపు న్యాయవాది. అనంతరం కేసు విచారణను 18కి వాయిదా వేసింది ధర్మాసనం. ఈ క్రమంలో 18న జరగబోయే వాదనలపై ఉత్కంఠ నెలకొంది.

# ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం

అయితే ఈ నామినేషన్లు ఉప సంహరించుకోనే గడువు 13వ తేదీతో ముగియనుంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికకు ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3వ తేదీన ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల పక్రియను మార్చి 8వ తేదీలోగా పూర్తి చేస్తారు. తెలుగు రాష్టాల్లో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ దాఖలు గడువు ముగిసింది. ఈ నేపథ్యంలో కరీంనగర్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – మెదక్ పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ, నల్లగొండ – ఖమ్మం – వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీకి ఇప్పటి వరకు మొత్తం 85 నామినేషన్లు దాఖలైనాయి. ఇక వరంగల్ – ఖమ్మం – నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఇప్పటి వరకు 17 మంది 23 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. పీఆర్‌టీయూ బలపర్చిన అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డితోపాటు బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, టీజేఏసీ అభ్యర్థిగా హర్షవర్ధన్ రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ నామినేషన్‌ను వేశారు. అయితే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ దూరంగా ఉండడం గమనార్హం. తెలుగు రాష్టాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ రెండు రాష్టాల్లో మూడు, మూడు చొప్పున మొత్తం 6 ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది మార్చి 29వ తేదీన ఈ ఆరు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నిలకు అనివార్యమైనాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో సైతం ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని అభ్యర్థులు ముమ్మరం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ పదవులకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి.

# పాతబస్తీలో అగ్ని ప్రమాదాలు

హైదరాబాద్ : అగ్ని ప్రమాదాలతో నగరవాసులను కంటిమీద కునుకు లేకుండాపోతోంది. ఎప్పుడు ఎటువైపు నుంచి అగ్నిప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. తాజాగా పాతబస్తీ చార్మినార్ సమీపంలో దివాన్‌దేవిడిలో సోమవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగో అంతస్తులో ఉన్న బట్టల షాప్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. వరుసగా ఉన్న పలు షాపులకు మంటలు వ్యాపించి ఆస్తి నష్టం వాటిల్లిందని వ్యాపారులు తెలిపారు. సుమారు 30కి పైగా బట్టల షాపులకు మంటలు అంటుకున్నాయి... 20 ఫైర్ ఇంజన్లు ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. రంజాన్ పండుగా దగ్గర పడుతుండడంతో బట్టల షాపు యజమానులు కొత్త స్టాకును తెచ్చిపెట్టారు... అగ్ని ప్రమాదంలో భారీగా నష్టం జరగడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఆస్థి నష్టం భారీగానే జరిగినట్టు ప్రాథమిక అంచనా వేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదము జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# దండకారణ్యంలో ఎన్కౌంటర్‌లను ఆపాలి

నక్సల్స్ వార్తల సేకరణలో బాగా అనుభవం ఉండి గతంలో నక్సల్స్ తో చర్చల సమయంలో కూడా క్రియాశీలకంగా పనిచేసిన అనుభవంతో మీడియాతో తన అభిప్రాయాలను పంచుకున్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి నక్సల్స్ ని నిర్మూలించేకంటే అదే టెక్నాలజీ ఉపయోగించి దేశంలో పేదరిక నిర్మూలనకు ప్రణాళికలు రూపొందించాలని అదే టెక్నాలజీ ఉపయోగించి దేశ సంపద దోచుకుంటున్న వారిని, ప్రజలను దోచుకుంటున్న వారిని నిర్మూలించాలని అలా చేస్తే భవిష్యత్తు లో నక్సలైట్ల ఉనికి ఉండకపోవచ్చు కదా అని ఆయన అన్నారు. సమస్య మూలాల ను పరిష్కరించే బాధ్యతను వదిలి విచక్షణారహితంగా కాల్పులు జరిపి చనిపోయిన వారి శవాలను ఇలా కుప్పలుకుప్పలుగా పంపించడం అమానవీయమని, రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు. ఈ మారణకాండలో వేలాది మంది అమాయక ప్రజలు కూడా ప్రాణాలు కోల్పోతున్నట్టు వార్తల్లో చూస్తున్నాం అందుకే మావోయిస్టు లను చర్చలకు పిలవాలని ఈ నరమేధానికి ముగింపు పలకాలని క్రాంతి కిరణ్ కోరారు. దేశాల మధ్య ఆధిపత్య పోరులో వేలాది మంది చనియేయినప్పటికి ఇజ్రాయిల్ పాలస్తీనా దేశాలు చర్చల ద్వారా కాల్పుల విరమణ చేసి హింసకు స్వస్తిపలుకుతున్న పరిస్థితి మన కళ్లముందర కనిపిస్తున్న తరుణంలో తమ దేశ బిడ్డలతో చర్చలు జరపడానికి మన ప్రభుత్వాలు ఎందుకు ముందుకురావడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం చొరవ చూపి కాల్పుల విరమణకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## కుంభమేళాకు భారీగా భక్తుల తాకిడి

### ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వే స్టేషన్ మూసివేత

ప్రయాగ్‌రాజ్ : కుంభమేళాలో భక్తుల తాకిడి కొనసాగుతోంది. కోట్లమంది భక్తులు ప్రయాగ్‌రాజ్ కు పోటెత్తుతుండడంతో వందల కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో విపరీతమైన ట్రాఫిక్ వల్ల స్థానిక ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధిక రద్దీ కారణంగా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను శుక్రవారం వరకు మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాకు వెళ్లే వారి సంఖ్య భారీగా పెరిగింది. జనసమూహం ఎంతగా ఉందంటే నగరమంతా ట్రాఫిక్‌తో ఇబ్బంది పడుతుంది. అటువంటి పరిస్థితిలో, ప్రయాగ్‌రాజ్‌లోని సంగం రైల్వే స్టేషన్ కూడా భారీ జనసమూహం కారణంగా మూసివేసినట్లు వార్తలు వచ్చాయి. దీనికి సంబంధించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ నుంచి ప్రకటన వెలువడింది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహా కుంభమేళా సందర్భంగా 8 స్టేషన్లలో రైల్వే పనులు క్రమపద్ధతిలో జరుగుతున్నాయని ఆయన అన్నారు. దీనికోసం రాష్ట్ర పరిపాలన, న్యాయమైన పరిపాలనతో సహకారం, సమన్వయంతో పని జరుగుతోంది. ఆదివారం ప్రయాగ్‌రాజ్ జంక్షన్ నుండి 330 రైళ్లు బయలుదేరాయని ఆయన చెప్పారు. ఎక్కడా సమస్య లేదు. ఎవరైనా పుకార్లు వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తే, వాటిని పట్టించుకోవద్దని తెలిపారు. మహా కుంభమేళాకు ఊహించని రీతిలో భారీగా భక్తులు తరలివస్తున్నారు. కనీసం కాలు తీసి కాలు వేయలేనంతగా భక్తులు వస్తున్నారు. ఇసుకేస్తే రాలనంతగా భక్తులు తరలివచ్చారు. దీంతో వారణాసి, కన్పూర్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గాలన్నీ వాహనాలతో నిండిపోయాయి. ఇక ఆదివారం సెలవు దినం కావడంతో ఊహించని విధంగా భక్తులు తరలి రావడంతో రహదారులన్నీ వాహనాలతో కిక్కిరిపోయింది. ఇలా దాదాపు 300 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో భక్తులకు నరకం కనిపిస్తోంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మహాకుంభం ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు 44 కోట్ల మంది పుణ్య స్నానాలు ఆచరించారు.

# ఉత్తరాది రాష్ట్రాలకంటే అభివృద్ధి చెందటం తప్పా

తెలంగాణను హైదరాబాద్ కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ అనే మూడు జోన్లుగా విభజించామని, 160 కిలోమీటర్ల పొడవైన ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ ఏరియాలో 1.2 కోట్ల ప్రజలు నివసిస్తున్నారన్నారు. ఈ ప్రాంతం సాఫ్ట్ వేర్, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉందని, చార్మినార్, హైదరాబాద్ బిర్యానీ, ముత్యాలకు హైదరాబాద్ ప్రసిద్ధి అని చెప్పారు. ఓఆర్ఆర్ పరిధిలోని ఈ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్స్‌తో 100 శాతం నెట్ జీరోగా మార్పు చేయనున్నట్లు వివరించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు తాము పలు కార్యక్రమాలు చేపడుతున్నామని, దేశంలోని ముంబాయి, ఢిల్లీ, బెంగుళూరు, చెన్నై వంటి నగరాలతో కాకుండా ప్రపంచంలోని ముఖ్య నగరాలైన న్యూయార్క్, లండన్, సింగపూర్, టోక్యో, సియోల్ వంటి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్ ఉండాలనుకుంటున్నామన్నారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నామని, ఇది భారతదేశంలోని పూర్తి హరిత, పరిశుభ్రమైన, అత్యుత్తమమైన నగరంగా ఉండనుందని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గత యాభై ఏళ్లుగా కాలుష్యం కోరల్లో చిక్కి మూసీ కనుమరుగయ్యే స్థితికి చేరిందని, తమ ప్రభుత్వం మూసీకి పూర్వ వైభవం తీసుకురావాలనుకుంటోందన్నారు. గోదావరి నీటిని మూసీలో కలపడం ద్వారా త్రివేణి సంగమంగా మార్చనున్నామని, అక్కడే 200 ఎకరాల్లో గాంధీ సరోవర్‌ను నిర్మిస్తున్నామన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో తీర ప్రాంతం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఈ నేపథ్యంలో తాము డ్రై పోర్ట్ నిర్మించనున్నామని, దానిని ఆంధ్రప్రదేశ్‌లోని సీపోర్ట్ (సముద్ర రేవు)కు ప్రత్యేక రైలు, రోడ్డు మార్గం ద్వారా కలుపుతామని వివరించారు. హైదరాబాద్ వృద్ధి చెందితేనే తెలంగాణ రైజింగ్ సాధ్యమవుతుందని, అభివృద్ధి మొదట నగరాలతోనే మొదలవుతుందనేది తన భావన అని, హైదరాబాద్ రైజింగ్ కావాలంటే అది వేగవంతమైన, పరిశుభ్రమైన, సుక్షితమైన అవకాశాలు కల్పించే నగరంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తాము రీజనల్ రింగు రోడ్డును, రైల్వే లైను నిర్మించబోతున్నామని, ఈ రెండింటిని రేడియల్ రోడ్ల ద్వారా కలపనున్నట్లు వివరించారు. తాము ఇటీవల ఎనర్జీ పాలసీని విడుదల చేశామని, ఈవీలపై ఉన్న అన్ని పన్నులను తొలగించామని, ఈవీల అమ్మకాల్లో తెలంగాణ దేశంలోనే తొలి స్థానంలో ఉందని, రాష్ట్రంలోని మూడు వేల ఆర్టీసీ బస్సులను దశలవారీగా ఈవీలుగా మార్చనున్నట్లు చెప్పారు. ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య ఉన్న సెమీ అర్బన్ ఏరియాను ఉత్పత్తి (మాన్యుఫ్యాక్చరింగ్) జోన్‌గా మార్చబోతున్నామని, ఇది చైనాం1 అనే తమ వ్యూహానికి ప్రపంచానికి సమాధానంగా నిలవనుందని అన్నారు. ఔషధాలు, విత్తనాల ఉత్పత్తిలో తెలంగాణ ముందు వరుసలో ఉందని, వాటికి అదనంగా ఎఫ్ఎంసీజీ, రక్షణ రాకెట్స్, స్పేస్, ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో ముందు వరుసలో నిలవాలనుకుంటున్నామన్నారు. భారతదేశానికి డాటా సెంటర్ హబ్‌గా, పంప్ స్టోరేజీ హబ్‌గా తెలంగాణ నిలవనుందని తెలిపారు. దేశంలోని ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర దిక్కులకు అనుసంధానమై, దక్షిణాది రాష్ట్రాలకు ముఖ ద్వారంగా ఉన్న తెలంగాణ దేశానికి లాజిస్టిక్ సెంటర్‌గా ఉండాలని తాము ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆర్ఆర్ఆర్ వెలుపల నుంచి రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్న గ్రామాలను మార్చాలనుకుంటున్నామని, గ్రామాల్లోనూ అత్యుత్తమ వసతులు కల్పిస్తామన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ విధానం అని, దళితులు, ఓబీసీలు, గిరిజనులు, మైనారిటీలకు సామాజిక న్యాయం చేస్తామని తమ నాయకులు రాహుల్ గాంధీ అభయమిచ్చారని చెప్పారు. సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని, దానిని అసెంబ్లీలోనూ ప్రవేశపెట్టామని, జనాభా దామాషా ప్రాతిపదికన తాము వనరులు సమకూర్చుతామన్నారు. వర్గీకరణ కోసం 30ఏళ్లుగా మాదిగ సోదరులు పోరాడుతున్నారని, వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తరువాత వర్గీకరణ చేపట్టాలని తాము ఫిబ్రవరి 4న నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రత్యేక శాసనసభ సమావేశం ఏర్పాటు చేసి దాని అమలుకు తీర్మానం చేశామని, ఫిబ్రవరి 4న ఇక నుంచి తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవంగా జరపుకోనున్నట్లు సీఎం తెలిపారు. సుపరిపాలన ఏడాదిలోనే ఎంత మార్పు తెస్తుందనేందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఉదాహరణ అని అభివర్ణించారు.

# ట్రంప్ సుంకాల కొరడాతో మార్కెట్లో ఒడిదుడుకులు

## మరోమారు పడిపోయిన రూపాయి విలువ



న్యూఢిల్లీ : డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూలతలు, స్టీల్, అల్యూమినియంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం టారిఫ్ విధించడంతో దేశీయ సూచీలు సోమవారం నష్టాలతో మొదలయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 45 పైసలు క్షీణించి 87.88కి పడిపోయింది. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (77, 860)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 450 పాయింట్లకు పైగా కోల్పోయి 77, 396కు పడిపోయింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 134 పాయింట్ల నష్టంతో 23, 425 వద్ద కొనసాగుతోంది. మిగిలిన ఆసియా మార్కెట్లు కూడా నేడు మిశ్రమంగానే కదలాడుతున్నాయి. సెన్సెక్స్‌లో బ్రిటానియా, కమిన్స్, ఎన్‌సీసీ, పేజ్ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఆల్కెమ్ ల్యాబ్, వేదాంత, సెయిల్, ఆయిల్ ఇండియా షేర్లు నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 676 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 266 పాయింట్ల నష్టంతో ఉంది. డోనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలను, వాటి కరెన్సీలను ప్రభావితం చేస్తోంది. సోమవారం డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ 44 పైసలు తగ్గి చారిత్రాత్మక కనిష్ట స్థాయి 87.9400కి చేరుకుంది. ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కారణంగా ఈ తగ్గుదల సంభవించిందని చెబుతున్నారు. రూపాయి పతనం తర్వాత, భారత స్టాక్ మార్కెట్‌లో కూడా పెద్ద క్షీణత కనిపిస్తోంది. ముఖ్యంగా మెటల్ సెగ్మెంట్ షేర్లు భారీ క్షీణతను చూస్తున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తగ్గడం వల్ల సామాన్యుడి జేబుపై ప్రత్యక్ష ప్రభావం పడుతుంది. రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతి చేసుకున్న వస్తువుల ధర పెరుగుతుంది. దీని కారణంగా దేశంలో ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉంది. డాలర్ ధర పెరిగితే వస్తువులను దిగుమతి చేసుకోవడానికి మరిన్ని రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. రూపాయి విలువ పతనం వల్ల పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి ఖరీదైనదిగా మారుతుంది, దీనివల్ల పెట్రోల్, డీజిల్ ధరలు పెరగవచ్చు. రూపాయి బలహీనపడటం వల్ల మొబైల్ ఫోన్లు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు, ఏసీలు వంటి ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ధరలు పెరగవచ్చు. దీనికి తోడు, దిగుమతి చేసుకున్న ముడి పదార్థాల ధర కారణంగా, ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది, ఇది వినియోగదారులపై ప్రభావం చూపుతుంది. విదేశాలలో చదువుతున్న విద్యార్థులకు, విదేశాలకు ప్రయాణించే విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు, జీవన వ్యయాలు కూడా పెరుగుతాయి. రూపాయి విలువ పతనం కారణంగా, దిగుమతులపై ఆధారపడిన వ్యాపారాలకు సవాలు పెరుగుతుంది. ఎందుకంటే పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చు లాభాల మార్జిన్‌లపై ఒత్తిడి తెస్తుంది. విదేశీ కరెన్సీలో రుణాలు తీసుకునే కంపెనీలు అధిక తిరిగి చెల్లించే ఖర్చులను చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ఎగుమతి చేసే వ్యాపారాలు, ముఖ్యంగా ఐటీ, ఫార్మా, రత్నాలు, ఆభరణాలు వంటి రంగాలు విదేశాల నుండి డాలర్లలో చెల్లింపులను అందుకుంటాయి కాబట్టి కొంత ప్రయోజనం పొందవచ్చు.

# పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

## నూతన టూరిజం పాలసీలో పొందు పర్చండి

## అధికారులకు సిఎస్ శాంతికుమారి ఆదేశం



హైదరాబాద్ : ఃఃష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన ప్రదేశాలను, వారసత్వ కట్టడాలను, గుర్తించి ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీలో పొందు పరుచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎకో, టెంపుల్, హెల్త్ టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేసి తద్వారా పర్యాటకుల సంఖ్యను భారీ ఎత్తున ఆకర్షించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీ -2025 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షతన డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సోమవారంఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని పలు చారిత్రక కట్టడాల సందర్శనకు వచ్చే పర్యాటకుల కోసం ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో సందర్శించేందుకు స్కై వాక్ లాంటి ప్రాజెక్టును చేపట్టాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. తర రాష్ట్రాలలో అమలులో ఉన్న వివిధ టూరిజం పాలసీలను అధ్యయనం చేసి తెలంగాణ రాష్ట్రానికి సరిపడ నూతన టూరిజం పాలసీ-2025 ను యువజన, పర్యాటక శాఖ అధికారులు సిద్ధం చేశారు. నూతన పాలసీపై సి.ఎస్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పరిశ్రమలు, ఐటీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శులు ఎస్.సంగీత, చంద్రశేఖర్‌రెడ్డి, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ప్రకాష్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పాక్ అమన్-2025 యుద్ధ విన్యాసాలు

## చైనా పాల్గొనడంపై భారత్ ఆందోళన

లాహోర్ : పాక్ చేపట్టిన అమన్-2025 యుద్ధ విన్యాసాల్లో తాజాగా చైనా కూడా భాగమైంది. హిందూ మహా సముద్రంలో చైనా బలోపేతం అవుతున్న వేళ ఈ పరిణామాలు మరింత ఆందోళనకరంగా మారాయి. ఫిబ్రవరి 7-12 వరకు జరిగే ఈ విన్యాసాల్లో మొత్తం 32 దేశాలు పాల్గొన్నాయి. వీటిల్లో అమెరికా జపాన్, ఇటలీ, మలేషియా సహా చైనా వంటి దేశాలు ఉన్నాయి. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీకి చెందిన గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్, హెలికాప్టర్, మెరైన్ దళాలు దీనిలో పాల్గొన్నాయి. వీరితోపాటు చైనాకు చెందిన సీనియర్ మిలిటరీ అధికారులు హాజరయ్యారు. హిందూ మహాసముద్రంలో యాంటీ పైరసీ ఆపరేషన్లను నిర్వహించడం, సముద్రమార్గాల సంరక్షణ కోసం వీటిల్లో పాల్గొన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇటీవలే మత్స్య పరిశోధన పేరిట చైనాకు చెందిన రెండు భారీ నౌకలు అరేబియా సముద్రం లోకి ప్రవేశించాయి. వీటిని లాన్‌హై 101, 201గా గుర్తించారు. ఈ విషయాన్ని ఓపెన్ ఇంటెలిజెన్స్ నిపుణుడు డామియన్‌సైమన్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. మారిటైమ్ ఇంటెలిజెన్స్ సేకరణ కోసమే బీజింగ్ వీటిని పంపినట్లు నిపుణులు అనుమానిస్తున్నారు. ఈ నౌకలు తమ మత్స్యకారుల బోట్లకు అదే సమయంలో మిలిటరీకి అవసరమైన సమాచారం సేకరిస్తున్నట్లు భావిస్తున్నారు. ఈ నౌకలకు మాల్దీవుల్లోని చైనా అనుకూల ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చినట్లు తెలుస్తోంది. లాన్ హై 101లో అండర్ వాటర్ డ్రోన్లు, రిమోట్ వెస్సెల్స్ కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇవి సముద్రగర్భాన్ని మ్యాపింగ్ చేయగలవని చెబుతున్నారు. ఇప్పటికే చైనా ఫిషింగ్ బోట్లను రానీయకూడదని పాకిస్థాన్, శ్రీలంకలోని మత్సకారులు ఆందోళనలు కూడా చేశారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి అనిత

నరసరావుపేట : ఏపీ హోంమంత్రి అనిత మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువతికి స్వయంగా సపర్యలు చేశారు. ఈ ఘటన పల్నాడు జిల్లా నరసరావుపేటలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నరసరావుపేట బైపాస్ రోడ్డులోని వై జంక్షన్ వద్ద సోమవారం ఉదయం బైక్ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఓ యువతికి గాయాలయ్యాయి. అదే మార్గంలో శ్రీశైలం పర్యటనకు వెళ్తున్న మంత్రి అనిత దీన్ని గమనించి తన కాన్వాయ్‌ను ఆపారు. గాయపడిన యువతి వద్దకు వెళ్లి సపర్యలు చేశారు. మంచినీరు అందించి ధైర్యం చెప్పారు. అనంతరం వేరే వాహనంలో ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు.

# టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షునిగా లాయక్ పాషా...

## ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు

## లాయక్ పాషాను ఘనంగా సన్మానించిన జిల్లా జర్నలిస్టులు



రాజన్న సిరిసిల్ల : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం 143 రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా లాయక్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ లో ప్రకటించారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని మహాదేవ్ కళ్యాణ మండపంలో జరిగిన మహాసభలో లాయక్ పాషాను జిల్లా జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండున్నర దశాబ్దాలుగా వివిధ హోదాల్లో జర్నలిస్టుగా కొనసాగుతూ, జర్నలిస్టు సంఘాలలో జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహించి జర్నలిస్టుల హక్కులు, సమస్యలు, సంక్షేమం , అభివృద్ధి పై కృషిచేసి జర్నలిస్టు సమాజం మన్ననాలను పొందిన లాయక్ పాషా జిల్లా అధ్యక్షుడిగా గెలుపొందడం పట్ల సహచర జర్నలిస్టులు శ్రేయోభిలాషులు వివిధ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న జిల్లా జర్నలిస్టులకు, సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, యూనియన్ ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంఘం బలోపేతం కోసం, సభ్యుల సంక్షేమం కోసం ఆహర్నిశలు కృషి చేస్తానని జర్నలిస్టు సమాజానికి ఆయన భరోసా కల్పించారు. మహాసభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కోర్టులో న్యాయం జరగడం లేదని ఆవేదన

## అక్కడే ఆత్మహత్యకు యత్నించిన మహిళ

రంగారెడ్డి : కోర్టులో తనకు న్యాయం జరగడం లేదని ఆరోపిస్తూ రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం కోర్టు ఆవరణలో సోమవారం ఓ మహిళ డిజిల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. యాచారం మండలం, మంతన్‌గౌరెల్లి అనుబంధ గ్రామం కేస్లీ తండాకు చెందిన జర్కుల చంద్రియ కు 30 సంవత్సరాల క్రితం కమలాభాయితో వివాహం జరిగింది. వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారి జీవనం సాఫీగానే కొనసాగుతున్న తరుణంలో గత కొన్నాళ్ళుగా ఆస్తి గొడవలు జరుగుతున్నాయి. అంతలోనే నగరంలో ఉపాధి చేసుకుంటూ ఇంటికి వచ్చి పోతుండేవాడు చంద్రియ. కొన్నాళ్ళ క్రితం అతనికి పద్మ అనే మహిళతో పరిచయం ఏర్పడి మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండానే రెండవ వివాహం చేసుకున్నాడు. దీంతో మొదటి భార్యకు, చంద్రియకు మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. మొదటి భార్య 1.30 గుంటల భూమిలో వాటా కావాలని కోర్టులో భర్తపై కేసు వేసింది. అంతకు ముందే రెండవ భార్య పద్మతో కలిసి 0.20 గుంటల భూమిని అమ్మేశాడు. మరో ఎకరా భూమిని కూడా అమ్మేందుకు చంద్రియ ప్లాన్ చేస్తున్నాడు. కోర్టులో కేసు ఉండగా భూమిని ఎలా అమ్ముకుంటారని తెలిసి న్యాయవాది కేసు నిర్వీర్యం చేస్తున్నారని మొదటి భార్య వాపోయింది. న్యాయం చేయాలని లాయర్లను బతిమాలింది. అయినా ఫలితం లేదని భావించి సోమవారం కోర్టు ముందు డిజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో పోలీసులు ఆమె నుంచి డీజిల్ బాటిల్‌ను లాగేసుకొని నివారించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించి ఆమెకు కౌన్సెలింగ్ యిచ్చి మరొకసారి కోర్టుకు తీసుకువచ్చారు. న్యాయం స్థానంలోనే చట్టపరంగా కొట్లాడాలని ఆమెకు సూచించారు. ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని సిఐ జగదీష్ తెలిపారు.

# బడ్జెట్‌లో లేనివాటికి సైతం కేంద్రం సాయం

## నదుల అనుసంధానానికి నిధులు ఇవ్వాలని కోరాం

## ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని నీతి ఆయోగ్ వెల్లడి

## 2023 నాటికి రెవెన్యూ గ్రోత్ చాలా పడిపోయింది

## టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు వెల్లడి

న్యూఢిల్లీ : విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై సీఎం చంద్రబాబుప్రత్యేక దృష్టి పెట్టారని టిడిపి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. కేంద్రం నుంచి 8 నెలల్లోనే రూ.లక్షల కోట్ల నిధులు వచ్చాయని అన్నారు. దిల్లీలో తెదేపా ఎంపీలు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బడ్జెట్‌లో లేనివాటికి సైతం కేంద్రం సాయం చేస్తోందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. వికసిత్ భారత్‌లో ఏపీ ముఖ్య పాత్ర పోషిస్తోందన్నారు. 'ఏపీ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని నీతి ఆయోగ్ చెప్పింది. 2023 నాటికి రెవెన్యూ గ్రోత్ చాలా పడిపోయింది. 2014-19 మధ్య రూ. వందలో రూ.59 ఖర్చు పెట్టాం. అదే 2019-24 మధ్య రూ.వందలో రూ.22.54 మాత్రమే ఖర్చు పెట్టారని నీతిఆయోగ్ తెలిపింది. ఏపీ పరిస్థితి మెరుగుపర్చేందుకు కృషి చేయాలని, విద్యాప్రమాణాలు పెంచే స్టార్స్ కార్యక్రమంలో ఏపీని కూడా చేర్చాలని కేంద్రాన్ని కోరాం. నదుల అనుసంధానానికి నిధులు ఇవ్వాలని కోరామని వివరించారు. అప్పు చేయడం తప్పు కాదని.. కానీ దానిని ఎలా వినియోగించాలనే దానిపై స్పష్టత ఉండాలని శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. 2019 -2024 మధ్య రూ.100 అప్పు తీసుకుంటే రూ. 24 మాత్రమే మౌలిక సదుపాయాలకు ఖర్చు చేశారని నీతి అయోగ్ నివేదికలో స్పష్టం చేసిందన్నారు. సంపద సృష్టించి.. అభివృద్ధి చేయాలని ఆయన పేర్కొన్నారు. దీనిపై దేశం మొత్తం చర్చ జరగాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే ప్రతీ రాష్ట్రం ఆర్థిక పరిస్థితిపై మెరుగు పర్చాలనే అంశంపై సైతం చర్చ జరగాల్సి ఉందన్నారు. ఇక 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు సైతం అలానే తీర్పు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. 2,369 పీఎంఎస్ స్కూల్స్ కావాలని అడిగామని.. కానీ 530 స్కూల్స్ మాత్రమే ఇచ్చారన్నారు. ఇక స్కూల్స్ మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల నియామకం చేపట్టక పోవడం వల్ల.. 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూల్స్ మానేసి.. ప్రైవేట్ స్కూల్స్‌లో చేరారని వివరించారు. గత ప్రభుత్వానికి సంబంధించిన విద్యా విధానంపై దారుణమైన నివేదిక వచ్చిందని తెలిపారు. జలశక్తికి కేంద్రం కేటాయించిన నిధులు గత ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. గోదావరి నుంచి పెన్న వరకు కావాల్సిన నిధులు ఇవ్వాలని ఇప్పటికే కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని చెప్పారు. విశాఖపట్నం, విజయవాడకు మెట్రో వెసులుబాటు కల్పించాలని విభజన చట్టంలో ఉందని ఆయన పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.12 వేలు కోట్లు మాత్రమే ఇచ్చారు కొందరు అంటున్నారని.. అయితే గత పాలనలో అసలు అభివృద్ధి జరగలేదని.. అది ముందు ఆలోచించాలంటూ వైసీపీ నేతలను పరోక్షంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు చురకలంటించారు. అలాగే ఇప్పటి వరకు ఏం చేశారో కూడా చెప్పి.. వారు ప్రశ్నిస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఏపీకి సంబంధించిన సూచనలు ఏమైనా ఉంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వండంటూ వైసీపీ నేతలకు స్పష్టం చేశారు. పోలవరం ఎత్తు మార్చడం లేదన్నారు. అయితే ప్రాజెక్ట్ ఎత్తు విషయంలో మాత్రం అపోహలు సృష్టించ వద్దని రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మొత్తం 17 మెడికల్ కాలేజీలో మూడు మాత్రమే నిర్మాణంలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బ్జడెట్‌పై పార్లమెంట్‌లో తాము మాట్లాడామన్నారు. ఈ బ్జడెట్‌లో రూ. 12 లక్షలు వరకు పన్ను మినహాయింపు ఇచ్చారని వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం ఏపీ ప్రజల కోరిక అని.. అలాగే ఎన్నికల్లో సైతం తీర్పు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఇక అమరావతి రాజధాని.. గ్రీన్ ఫీల్డ్ సిటీ నిర్మాణం కోసం కేంద్రం రూ.15 వేల కోట్లు కేటాయించారన్నారు. ఏపీ రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన పనులు గత పాలనలో ముందుకు వెళ్ళ లేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం ముందుకి తీసుకెళ్లాలంటూ పిలుపునిచ్చారన్నారు. ఆ క్రమంలో కేంద్రం రూ.12 వేల కోట్లు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు, రాజధాని అమరావతి బాధ్యత కేంద్రానిదేనని స్పష్టం చేశారు. ఆంధ్రుల సెంటిమెంట్ విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ అని.. ఎన్నో ఉద్యమాల తర్వాత అది ఏర్పాటు అయిందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న స్టీల్ ప్లాంట్‌పై సిఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ద పెట్టారన్నారు. ఆ క్రమంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.1,140 కోట్లు నిధులు కేటాయించారన్నారు. అలాగే విశాఖ రైల్వే జోన్‌తోపాటు పలు సంస్థలకు శంకుస్థాపన చేసుకున్నామని ఆయన వివరించారు. గత ఎనిమిది నెలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళు తున్నామన్నారు. వచ్చే నాలుగేళ్లలో కూడా ఏపీకి సహకారం అందించాలని ఇప్పటికే కేంద్రాన్ని తాము కోరామని తెలిపారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో.. నీతి ఆయోగ్ ఒక నివేదిక ఇచ్చిందని చెప్పారు. అందులో మొత్తం 18 పెద్ద రాష్ట్రాలను పరిగణనలోకి తీసుకుంటే వాటిలో ఆంధ్రప్రదేశ్‌కు 17 వ స్థానం వచ్చిందన్నారు. రెవెన్యూ గ్రోత్ 2018-2019 ఆర్థిక సంవత్సరంలో 17 శాతం ఉంటే.. అది 2022-2023 మధ్య 8.9 శాతానికి పడిపోయిందని అన్నారు. అదే విధంగా 2018 నుంచి 2023 మధ్య ప్రతి ఏడాది 16 శాతం చొప్పున ఆంధ్రప్రదేశ్ అప్పు పెరిగిందని ఎంపీ లావు గణాంకాలతో సహా వివరించారు.

# బండ్లగూడ ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

## ఫిర్యాదులతో స్పందించి హైడ్రా చర్యలు

రంగారెడ్డి :రంగారెడ్డిలోని బండ్లగూడలో మునిసిపల్ అధికారులు ఫుట్‌పాత్ ఆక్రమణలపై కొరడా ఝుళిపించారు. ఫుట్ పాత్‌పై వెలసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు కొనసాగుతున్నాయి. పాదచారులు నడిచే ఫుట్ పాత్ ను ఆక్రమించుకొని వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేశారు వ్యాపారస్తులు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ అదేశాల మేరకు బండ్లగూడ జాగీర్ మునిసిపల్ అధికారులు రంగంలోకి దిగారు. గత కొన్ని సంవత్సరాలుగా ఫుట్ పాత్ కబ్జా చేసి వ్యాపారాలు చేస్తున్నారు. దీంతో పాదచారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఫుట్ పాత్ కబ్జా చేయడంతో రోడ్డు పై నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి రావడంతో పాదచారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై అడ్డంగా వాహనాలు నిలపడంతో తరుచూ భారీ గా ట్రాఫిక్ జామ్ అయ్యేది. ఫుట్ పాత్ కబ్జా చేయడంతో పాదచారుల పైకి వాహనాలు దూసుకొని వెళ్లిన ఘటనలు ఉన్నాయి. రోడ్డు ప్రమాదం లో పలువురు మృతి చెందిన ఘటనలూ ఉన్నాయి. దీని పై సీరియస్ అయిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. అక్రమంగా వెలసిన నిర్మాణాలను జేసీబీ సహాయంతో కూల్చివేతలు చేపట్టారు.

# సంపాదకీయం

## మోడీకి కలిసి వస్తున్న విఫల ప్రతిపక్షం !

బాధ్యతలేని ప్రతిపక్షాల కారణంగా మోడీ ప్రభుత్వానికి చెక్ పెట్టే అవకాశం లేకుండా పోతోంది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ తన బాధ్యతను సరిగా నిర్వహించలేక పోతోంది. దేశం ఏమైపోతున్నా పట్టించుకోవడం లేదు. బడ్జెట్ సమావేశాల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా సమస్యలపై చర్చిస్తారని ఆశిస్తున్న దేశ ప్రజల అడియాశలు కాక తప్పడం లేదు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించారు. రాష్ట్రపతిపై తల్లీకుమారులు సోనియా, రాహుల్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారి అహంకారానికి ఇది పరాకాష్ట అని చెప్పాలి. ఇకపోతే అనవసర సమస్యలపై మాట్లాడుతున్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు, దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చకు సిద్దంగా ఉండడం లేదు. ఒకప్పుడు బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలను చూస్తే అధికార పక్షం వణికి పోయేది. ఏ సమస్యను ఎక్కడ లేవదీస్తారో అన్న భయం ఉండేది. ప్రతిపాదనల్లో కోతలు విధించేవారు. సవరణలకు పట్టుబట్టేవారు. అదనపు కేటాయింపులు జరిగేలా చూసేవారు. కమ్యూనిస్టుల ప్రధానంగా ఈ పాత్ర పోషించేవారు. కానీ కమ్యూనిస్టులు లేకపోవడం, ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారానికి బాగా అలవాటై పోవడం వల్ల ప్రతిపక్ష బాధ్యతలను సరిగా నిర్వహించడం లేదు. పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం వెండి ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. నిత్యావసర ధరలు విపరీతంగా
పెరిగాయి. ఉప్పులు,పప్పులు సామాన్యుడికి అందనంతగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో సమావేశాల్లో ఒక్కో సమస్యపై చర్చించినా సమయం సరిపోదు. కానీ కాంగ్రెస్, ఇతర విపక్ష సభ్యులు అనవసర సమస్యలను నెత్తికి ఎత్తుకుని సభా సమయాన్ని వృధా చేసుకుంటున్నాయి. అభివృద్ధి పేరుతో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఊదర గొడుతూ కాలక్షేపం చేస్తోంది. పదేళ్ల పాటు యూపిఎ పాలన అంతా కుంభకోణాలమయంగా మారింది. వారూ ఓటమి చెందారు. తరవాత 2014లో మరోమారు బిజెపి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావిగానే గుర్తించాలి. కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశానని ప్రధాని మోడీ పదేపదే చెబుతున్నారు. అయితే పెరుగుతున్న ధరలతో సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనడం చూస్తే.. ఎండమావిని చూపి నీళ్లు తాగమనే మాటలు చెబుతున్నారన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న మాటలన్నీ డొల్లగా చూడాల్సిందే. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని పదేపదే చెబుతున్నారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జివిఎస్టీ సడలింపులపై ఒక్కరూ మాట్లాడడం లేదు. తానో గొప్ప విజనరీ అని చెబుతున్న చంద్రబాబు కూడా దీనిపై ఎక్కడా చర్చించడం లేదు. ఎన్‌డిఎ భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేవలం పొగడ్తలకే పరిమితమయ్యారు. ఏ అంశాన్ని కదిలించడం లేదు, కదిలిస్తే తన రాష్ట్రానికి ఎక్కడ నిధులు రావో అన్న భయం ఆయనలో ఉంది. నితీశ్ కుమార్ తదితరులు కూడా ప్రేక్షకులుగా మారారు. ప్రధాన ప్రతిపక్షమే నాయకత్వ లోపంతో ఉంది. రాహుల్‌కు దేశంపైనా, సమస్యలపైనా అవగాహన లేకుండా పోవడం కూడా ఇందుకు కారణమని చెప్పుకోవాలి. నిజానికి జిఎస్టీపై తక్షణం ఈ సమావేశల్లో చర్చించాలి. దానివల్ల కలుగుతున్న దుష్పరిణామాలను చర్చించాలి. పన్నుల వల్ల ప్రజలు ఎంతగా దెబ్బతింటున్నారో చర్చించాలి. కాంగ్రెస్, ఇతర విపక్షాలు ఈ ఒక్క అంశంపై ఎన్నిరోజులైనా చర్చించేందుకు నిలబడగలగాలి. కానీ ఆ పని చేయడం లేదు. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 70 వేల కోట్లకు చేరడం చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలపై పన్నుల కొరడా అని గుర్తించడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితు ల్లో ఉన్నారు. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండ లేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణ లు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. ఆదాయపు పన్ను సడలింపులు, ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపులు కేవలం పైపూతలు మాత్రమే. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, జిఎస్టీ వంటి అంశాలపై పార్లమెంటులో చర్చించాలి. ఇందుకు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ కసరత్తు చేయాలి. ప్రభుత్వాన్ని నిలదీయగలగాలి. ప్రజల్లో ఇమేజ్ పొందాలంటే ఇదే సమయం. బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీయగలిగేంతగా బలం ప్రతిపక్షానికి ఉంది. దీనిని ఉపయోగించుకునే సామర్థ్యం రాహుల్‌కు ఉందా లేదా అన్నది చూడాలి. ప్రతిపక్షనేతగా ఎదగాలంటే ప్రజల సమస్యలపై చర్చించాలి. ఏదో ఒక పనికిరాని సమస్యను ముందుకు వేసుకుని ధర్నాలు, ప్లకార్డు ప్రదర్శనలు చేసినంత మాత్రాన ప్రజలు పట్టించుకోరు. ప్రధాన సమస్యలపై చర్చించేలా కాంగ్రెస్‌లో కూడా సరైన నేతలు కాని, సలహాలు కానీ ఇచ్చేవారు కరువయ్యారు. అందుకే మోడీని ఎదిరించేలా ప్రతిపక్ష బాధ్యతలను రాహుల్ నిర్వహించడం లేదు.

# సొంతింటి కలకు ప్రభుత్వాల మోకాలడ్డు



## ధరలకు తోడు అనేక రకాల పన్నుపోట్లు

హైదరాబాద్ : హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. రియల్ రంగం పూర్తిగా దెబ్బతింటోంది. ప్రజల్లో ఇల్లు కొనుక్కోవాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వా తీరు ఉంటోంది. భూముల ధరలు పెరగడం, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచడం, ఇళ్లు అందుబాటులో లేకుండా పోవడం అన్నది అభివృద్ధికి సంకేతం కాదు. ఇది తిరోగమన చర్యగా చూడాలి. ప్రధానంగా రియల్ రంగంతో వేలాదిమంది ఉపాధి పొందుతున్నారు. వివిధ రకాల వృత్తులు దీనితో పెనవేసుకుని వున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాలయాపన చేస్తూ...పోయేబదులు సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించాలి. ఇల్లు లేదా అపార్ట్‌మెంట్ కొనాలను కుంటున్న వారికి పన్నుల భారతం తడిసి మోపెడు అవుతోంది. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది నుంచి 20 లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. తెలంగాణలో కెసిఆర్ పుణ్యమా అని లోన్‌పైనా 50వేల అదనపు పన్నులు వేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలు దోపిడీ కేంద్రాలుగా మారాయి. నిజానికి బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే కనిపిస్తోంది. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని బడ్జెట్‌లో చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతు న్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్ధాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ప్రధాన మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ అభివృద్ధిలో దూసుకుని పోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి.

# కుంభమేళా నిర్వహణలో యోగి విఫలం

## సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ యాదవ్ విమర్శలు

లక్నో : అధిక రద్దీ కారణంగా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను శుక్రవారం వరకు మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈవిషయంపై ఇప్పటికే ప్రతిపక్షాలు అధికార ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి. తాజాగా సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ యోగి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుంభమేళా నిర్వహణలో యోగి ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ప్రయాగ్‌రాజ్ ప్రజలు ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటున్నారని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. ప్రతిచోట వాహనాల రద్దీ నెలకొనడంతో భక్తులకు ఆహార ధాన్యాలు, కూరగాయలు, ఔషధాలు, పెట్రోల్, డీజిల్ వంటివి అందటం లేదన్నారు. దీంతో కోట్లాది మంది ప్రజలకు ఆకలిదప్పులు తప్పట్లేదని ఆవేదన వ్యక్తంచేశారు. గంటగంటకు ట్రాఫిక్ రద్దీ పెరగుతుండడంతో భక్తులు ఆహారం, విశ్రాంతి లేక నీరసించిపోతున్నారని పేర్కొన్నారు. ఆదివారం ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పెద్దఎత్తున పోటెత్తడంతో వందల కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయిన దృశ్యాలను అఖిలేశ్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ విఫలమయినప్పుడు ప్రభుత్వాన్ని అధికారం నుంచి తప్పిస్తారు. అదేవిధంగా అసమర్థులు చేసే అసత్య ప్రచారాలను నమ్మకుండా కుంభమేళా వైఫల్యాన్ని విశ్లేషించి.. ప్రజలు సమర్థుడైన వ్యక్తికి పరిపాలనా బాధ్యతలు అప్పచెప్పాలి' అని పేర్కొన్నారు.



# డంకీరూట్‌లో అక్రమంగా ప్రవేశం

## సాహసంతో ప్రాణాల మీదకు తెచ్చుకున్న జనం

## తాజాగా పంజాబీ యువకుడు దుర్మరణం

న్యూఢిల్లీ : డంకీ రూట్..అంటే దొంగమార్గమని వేరుగా చెప్పనక్కరలేదు. అగ్రరాజ్యంలో ఈ రూట్లో ప్రవేశించేందుకు యత్నించిన అనేకమంది అసవులు బాసారు. ఇందులో అనేకదేశాల వారూ ఉన్నారు. భారీతయులు కూడా ఇలా ప్రతయ్నించి ప్రాణాలు పోగట్టుకుంటున్నారు. ఈ క్రమంలోనే అక్రమంగా తమ దేశానికి వచ్చిన 104 మంది భారతీయులను ఇటీవల అమెరికా తిప్పి పంపిన సంగతి తెలిసిందే. అక్రమ వలసదారులపై ట్రంప్ మొదటినుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు పక్రియను వేగవంతం చేశారు. ఈక్రమంలోనే ఇటీవల 104 మంది భారతీయులను సైనిక విమానంలో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే. దీంతో అగ్రరాజ్యంలోకి అక్రమంగా వెళ్లగలిగే మార్గాలపై చర్చ మొదలైంది. ఈనేపథ్యంలోనే తాజాగా ఓ పంజాబీ యువకుడు డంకీ రూట్ లో అమెరికా వెళ్తూ మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయిన ఘటన వెలుగు చూసింది. 33 ఏళ్ల గుర్‌ప్రీత్‌సింగ్ గ్వాటెమాలాలో గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఈ విషయాన్ని మృతుడి కుటుంబసభ్యులు మీడియాకు వెల్లడించారు. 'నా సోదరుడు గుర్‌ప్రీత్ అమెరికా వెళ్లేందుకు మూడు నెలల కిందట ఇంటి నుంచి బయల్దేరారు. ఇందుకోసం చండీగఢ్‌లోని ఏజెంట్ బల్విందర్‌సింగ్‌ను సంప్రదించాడు. అతడు రూ.16.5 లక్షలు తీసుకొని నా సోదరుడిని గయానా పంపించాడు. అక్కడ ఓ పాకిస్థానీ ఏజెంట్‌కు అప్పగించాడు. అనంతరం మరికొందరు వలసదారులతో కలిసి పనామా అడవి గుండా కొలంబియాకు బయల్దేరాడు. మధ్యలో ఓసారి మాకు ఫోన్ చేసి గ్వాటమాలాలోని హోటల్‌లో ఉన్నట్లు చెప్పారు. ఆ తర్వాత ఇటీవల ఓ వ్యక్తి మాకు ఫోన్ చేసి గుర్‌ప్రీత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పాడు. కారులో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నాడని తెలిపాడు. ఆ తర్వాత ఐదారు నిమిషాలకే నా సోదరుడు చనిపోయినట్లు సమాచారమిచ్చారు' అని గుర్‌ప్రీత్ సోదరుడు తారాసింగ్ మీడియాకు వివరిస్తూ కన్నీరుమున్నీరయ్యారు. తన సోదరుడి మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు సాయం చేయాలని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని వేడుకున్నారు. మృతుడి కుటుంబాన్ని పంజాబ్ రాష్ట్ర మంత్రి కుల్దీప్‌సింగ్ దలివాల్ పరామర్శించారు. 'గుర్‌ప్రీత్ మరణం విచారకరం. ఎవరైనా సరే ఏ దేశానికైనా అక్రమమార్గంలో వెళ్లొద్దు. చట్టపరంగా అన్ని అనుమతులు తీసుకొని వెళ్లండి. డంకీ రూట్‌లో వెళ్లడం సరికాదని మంత్రి సూచించారు.


# ఢిల్లీలో ఓటమికి ఆప్, కాంగ్రెస్‌లదే బాధ్యత

## ఉద్ధవ్‌ఠాక్రే శివసేన నేత సంజయ్ రౌత్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర పరాజయాన్ని మూట కట్టుకుంది. 27 ఏళ్ల తర్వాత కాషాయ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇక సుదీర్ఘ అనుభవం కలిగిన కాంగ్రెస్ అయితే ఘోరంగా చతికిలపడింది. ముచ్చటగా మూడోసారి కాంగ్రెస్ జీరో సీట్లు సాధించింది. తాజాగా ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి ఆప్, కాంగ్రెస్ బాధ్యత వహించాలని సూచించారు. మనమంతా ఇండియా కూటమిలో భాగస్వాములం.. కాంగ్రెస్ సీనియర్ భాగస్వామి.. అందరినీ కలుపుకుని తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్‌కు ఉందని హితవు పలికారు. అలాగే ఆప్ కూడా బాధ్యత ఉందని చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో కలిసి పోటీ చేసుంటే.. ఫలితాలు భిన్నంగా ఉండేవని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందే దీనిపై చర్చ జరగాల్సి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఆప్–కాంగ్రెస్ కలిసి పోటీ చేసుంటే.. బీజేపీ గెలిచేది కాదు అన్నారు. ఇప్పుడు ఓటమికి ఆప్, కాంగ్రెస్ రెండూ కూడా బాధ్యత వహించాల్సిందేనని పేర్కొన్నారు. అయినా ఇండియా కూటమిలో ఎవరికీ అహం ఉండకూడదన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పెద్దన్న పాత్ర పోషించాలని సంజయ్ రౌత్ హితవు పలికారు. గత శనివారం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదల య్యాయి. ఈ ఫలితాల్లో బీజేపీ అధికారం చేజిక్కించుకుంది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఇక ఆప్‌లో కేజీవ్రాల్, మనీష్ సిసోడియా లాంటి రాజకీయ ఉద్దండులంతా ఓడిపోయారు. మాజీ ముఖ్యమంత్రి అతిషి మాత్రమే కల్కాజీ నియోజకవర్గం నుంచి స్వల్ప మెజార్టీతో గ్టటెక్కారు. లిక్కర్ స్కామ్, శేష్ మహల్ అంశం ఆప్‌ను ఘోరంగా దెబ్బకొట్టింది. ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. బీజేపీకి 48, ఆప్‌కి 22 సీట్లు వచ్చాయి.

# నైతికబలమే ఆత్మశక్తి

ప్రభువు చుట్టూ ప్రజలు తండోపతండాలుగా ఉండేవారు. ఆయన సన్నిధిలో ఆకలి నిద్రలు మరచి పులకించిపోయేవారు. ప్రభువు పలుకులే వారికి దివ్యౌషధాలు. అలాంటి వారిని అప్పుడప్పుడూ కొందరు అహంకారులు పట్టి పీడించేవారు. వారిపై దౌర్జన్యానికి పాల్పడేవారు. అయినా వారంతా మొక్కవోని ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ప్రభువు దగ్గరే అచంచలమైన దీపాల్లా వెలుగుతుండేవారు. వారిని చూసి జాలిపడిన ప్రభువు.. 'ఆత్మవిషయమై దీనులైన మీరు ధన్యులుబీ పరలోకరాజ్యము మీదే' అని ఊరట కలిగించేవారు. ప్రభువు కొండమీద కూర్చొని అలా పలుకుతుంటే, చిన్నగా జాలువారే అమృతధారలు వారిలో జీవం ఉప్పొంగించేవి. అలా ఆయన మాటలు దుఃఖపడే వారిని ఓదార్చేవి. నీతి కోసం నిలబడే నైతిక బలమే ఆత్మశక్తిని, తృప్తినీ ఇస్తాయని ప్రభువు వారికి బోధిస్తుండేవారు. ప్రభువు బోధనలు ఆధ్యాత్మిక, భౌతిక, తాత్వికతకు మూలబీజాలుగా ఉండేవి. ఎందరెందరో బాధితుల జీవితాల్లో కొత్త ఆశలు చిగురింపజేసేవి. బాధితుల మనసుకు సాంత్వన చేకూర్చేవి.



ఆధ్యాత్మికం

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులదే గెలుపు

## • మోదీ నేతృత్వంలో బలమైన దేశంగా భారత్

## • పట్టాభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి సతీమణి గోదావరి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో భారత్ అన్ని రంగాల అభివృద్ధిలో దూసుకుపోతున్నదని కరినగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల బిజెపి పట్టాభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి సతీమణి గోదావరి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా జిల్లాకేంద్రంలోని నందనగార్డనులో నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా అంజిరెడ్డి వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతున్నారని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా వాటి పరిష్కారంలో ముందుటారని తెలిపారు. దేశహితం, ధర్మహితమే ఊపిరిగా నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే వ్యక్తిత్వం అంజిరెడ్డిదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టాభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవబోతున్నారన్న ఆమె, భవిశ్యత్ భారతమంతా బిజెపిదేనని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలని, పట్టాభద్రుల ఓటర్లను ఎక్కువమొత్తంలో పోలింగ్ కేంద్రాలకు తరలించే ప్రయత్నాలు సాగాలని సూచించారు. ప్రతీ ఓటరును వ్యక్తిగతంగా కలిసి అంజిరెడ్డి చేస్తున్న సేవలు, నిజాయితిని గురించి వివరించి ఓటువేసేలా చూడాలని దిశానిర్దేశనం చేశారు. సమావేశం అనంతరం ఇటీవలే జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా బాద్యతలు చేపట్టిన కర్రె సంజీవరెడ్డీని సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి సురభి నవీన్ రావు, నియోజకవర్గ ఎన్నికల అధికారి ఆరుముళ్ళ పోషం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల్ల ఆంజనేయులు, మాజీ జడ్పిటీసి గుర్రాల మాలేశం, దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శీ పల్లె సదానందం, కోమల్ల మహేష్, పర్ష సమ్మయ్య, జంగ చక్రధర్ రెడ్డి, శిలివేరి ఓదెలు, అక్కెపల్లి క్రాంతి, బెజ్జంకి దిలీప్ కుమార్, అమరగాని ప్రదీప్, ఆది సతీష్, వేల్పుల రమేష్, కంకణాల జ్యోతిబసు, మంథెన క్రిష్ణ, ఎండి ఫహీం, శనిగరపు రమేష్, తూడి రవీందర్, గర్రెపల్లి నారాయణస్వామి, చాతరాజు రమేష్, ముస్త్యాల సంతోష్, ఉప్పు కిరణ్, గుడ్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





# పకడ్బందీ వ్యూహంతో పరీక్షలు ధీమాగా రాసినప్పుడే విజయం దరిచేరుతుంది

## - రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్ డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని బి.సి. వసతి గృహంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.జనార్ధన్ రావు ఆదేశాల మేరకు బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులను నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రముఖ రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్ డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.....నేటి విద్యార్థుల్లో విశ్వాసం కొరవడుతుందని, బలమైన ఆత్మవిశ్వాసంతో సమస్యలను ధైర్యంగా ఎదురొడ్డి సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తూ ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు ముందున్న లక్ష్యాన్ని చేరుకోవడంలో ఎదురయ్యే అటంకాలను దూరంగా తరమాలని సూచించారు. ఆహారం, నిద్రను నిర్లక్ష్యం చేయకుండా ఒత్తిడిని దూరం చేసి పకడ్బందీ వ్యూహంతో పరీక్షలు ధీమాగా రాసినపుడే విజయం దరిచేరుతుందని పేర్కొన్నారు.విద్యార్థులు పరీక్షల సమయంలో ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటూ సమయం దొరికినపుడు సరిపడా విశ్రాంతిని తీసుకుని మనసును ఆధీనంలో ఉంచుకుంటే 10 జి.పి.ఎ. విద్యార్థుల సొంతం అవుతుందని సూచించారు.అనంతరం డా.అట్ల శ్రీనివాస్ స్వయంగా రచించిన "ప్రపంచాన్ని జయించండిలా" అనే పుస్తకాన్ని విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అనిల్ ప్రకాష్, విషయ నిపుణులు బి. రమేష్, రావుల గంగారాం గౌడ్, వై భాను ప్రకాష్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ మహ్మద్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్‌డీల్లో పెట్టుబడితో రాబడితో పాటు నష్టాలెన్నో..!

# సీనియర్ సిటిజన్లకు ఈ జాగ్రత్తలు మస్ట్

భారతదేశంలో చాలా మంది కష్టపడి సంపాదించిన సొమ్మును నమ్మకమైన రాబడి కోసం ఫిక్స్ డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెడుతున్నారు. అయితే ఎఫ్‌డీలను మన సొమ్ముకు ఎంత భద్రతనిస్తాయో? అంతేస్థాయిలో నష్టాలు తీసుకొస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ద్రవ్యోల్బణం వల్ల ఎఫ్‌డీలు పెద్ద ముప్పును ఎదుర్కొంటాయని స్పష్టం చేస్తున్నారు. ద్రవ్యోల్బణం వల్ల 20 సంవత్సరాల వ్యవధిలో మన ఎఫ్‌డీలపై 60 శాతం రాబడిని తగ్గించవచ్చని నిపుణులు అంటున్నారు. ఎఫ్‌డీలు స్థిరత్వం, హామీతో కూడిన రాబడిని అందిస్తున్నప్పటికీ అవి ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రభావాలకు అతీతం కావని గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత స్థిరమైన ఆదాయం కోసం తరచుగా ఎఫ్‌డీలపై ఆధారపడే సీనియర్ సిటిజన్లకు ఇది ఒక ప్రత్యేక సవాలుగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎఫ్‌డీల పెట్టుబడితో వచ్చే రిస్కుల గురించి వివరాలను తెలుసుకుందాం. ఎఫ్‌డీల మన సొమ్ముకు మంచి భద్రతను అందిస్తున్నా వాటి రాబడులు ద్రవ్యోల్బణం ద్వారా గణనీయంగా తగ్గుతాయి. ఉదాహరణకు ఎవరైనా ఆరు శాతం వార్షిక వడ్డీ రేటుతో ఎఫ్‌డీలో రూ.1 కోటి పెట్టుబడి పెడితే వార్షిక ద్రవ్యోల్బణం రేటు ఐదు శాతంగా నిర్ణయించిన తర్వాత పెట్టుబడికి సంబంధించిన వాస్తవ విలువ కాలక్రమేణా గణనీయంగా తగ్గిపోతుంది. 20వ సంవత్సరం నాటికి ద్రవ్యోల్బణం ఎఫ్‌డీ రిటర్న్ నుంచి దాదాపు రూ. 2 కోట్లను నష్టం చేకూరుస్తుంది. దీర్ఘకాలిక పొదుపుల పై ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రతికూల ప్రభావాన్ని అంచనా వేయాలని నిపుణులు సూచిస్తున్నారు. సీనియర్ సిటిజన్లు, ప్రత్యేకించి స్థిర ఆదాయ వనరులపై ఆధారపడే వారు పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కారణంగా ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రభావాలకు గురవుతారు. ఈ ప్రమాదాన్ని తగ్గించడానికి నిపుణులు తమ పెట్టుబడి పోర్ట్ఫోలియోను ఎఫ్‌లకు మించి వైవిధ్యపరచాలని సీనియర్లకు సలహా ఇస్తున్నారు. మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్మెంట్ ట్రస్ట్‌లు, బంగారం, బాండ్లు వంటి ఆస్తుల్లో పెట్టుబడి పెట్టాలని వివరిస్తున్నారు. ఇవి దీర్ఘకాలికంగా ఎఫ్‌డీలతో పోల్చితే చారిత్రాత్మకంగా మెరుగైన రాబడిని అందిస్తాయని పేర్కొంటున్నారు. సీనియర్లు మ్యూచువల్ ఫండ్లలో సిస్టమాటిక్ ఉపసంహరణ ప్రణాళికలు ఎంచుకోమని సలహా ఇస్తున్నారు. ఇవి ఎఫ్‌డీల కంటే మెరుగైన పోస్ట్-టాక్స్ రిటర్న్‌ను అందించేటప్పుడు స్థిరమైన ఆదాయ ప్రవాహాన్ని అందిస్తాయని చెబుతున్నారు. ఇండెక్స్డ్ బాండ్ల వంటి ద్రవ్యోల్బణం రక్షిత సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడం వల్ల కూడా మంచి ఆదాయాన్ని పొందవచ్చని చెబుతున్నారు. వృద్ధులకు ఆర్థిక పరిస్థితుల గురించి తెలియజేయడంతో అనుభవజ్ఞులైన ఆర్థిక నిపుణుల సహాయంతో వారి పెట్టుబడి పోర్ట్ ఫోలియోను క్రమం తప్పకుండా సమీక్షించడం చాలా అవసరం. వైవిధ్యభరితమైన విధానాన్ని అవలంబించడంతో వారి పొదుపుపై ద్రవ్యోల్బణం ప్రభావాన్ని అర్థం చేసుకోవడం ద్వారా సీనియర్లు పదవీ విరమణలో వారి ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవచ్చని వివరిస్తున్నారు.



# భారత్‌లో 22.5లక్షల వీడియోలు డిలీట్ చేసిన యూట్యూబ్..! కారణాలు ఏంటంటే..?

గూగుల్ యాజమాన్యంలో యూట్యూబ్ అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో భారత్‌లో 22.5లక్షల వీడియోలను తొలగించింది. కమ్యూనిటీ కమ్యూనిటీ మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు వీడియోలను తొలగించినట్లు యూట్యూబ్ తెలిపింది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా 90లక్షల వీడియోలను తొలగించినట్లు ఓ నివేదిక పేర్కొంది. ఈ వీడియోల్లో 96శాతం కమ్యూనిటీ గైడ్‌లైన్స్‌ను ఉల్లంఘించినట్లు గుర్తించామని.. అయితే 53.46శాతం వీడియోలు ఒక వ్యూ రాక ముందే తొలగించినట్లు నివేదిక పేర్కొంది. కమ్యూనిటీ మార్గదర్శకాల్లో స్పమ్, సున్నితమైన కంటెంట్, హింసాత్మక కంటెంట్, తప్పుడు సమాచారం, డీప్‌ఫేక్ మొదలైనవి ఉన్నాయి. ఇక అక్టోబర్-డిసెంబర్ 2023 మధ్య 2కోట్ల ఛానెల్స్‌ను సైతం డిలీట్ చేసింది. గత త్రైమాసికంతో పోలిస్తే ఈ సంఖ్య రెట్టింపుగా ఉందని నివేదిక పేర్కొంది. అయితే, ఛానెల్స్‌ను రద్దు చేసిన సమయంలో వీడియోలు సైతం తొలగించనున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో 9 కోట్లకుపైగా వీడియోలు తొలగించినట్లు యూట్యూబ్ పేర్కొంది. ఛానెల్స్ తొలగింపునకు ప్రధాన కారణాల్లో స్పామ్, తప్పుదారి పట్టించే కంటెంట్ 92.8శాతం ఉందని.. 4.5శాతం అశ్లీల కంటెంట్ ఉందని పేర్కొంది. అయితే, యూట్యూబ్ 90 రోజుల్లో మూడుసార్లు మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే యూట్యూబ్ ఛానెల్‌ను రద్దు చేస్తుంది. భారత్‌లో 22.5లక్షల వీడియోలను తొలగించగా.. ఆ తర్వాత సింగపూర్ (,124,387), అమెరికాలో (7,88,354) వీడియోలను తొలగించింది.




## చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై జరిగిన దాడిని ఖండించిన

### - తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు





**కూకట్ పల్లి ఫిబ్రవరి 10 (ది క్రైమ్ న్యూస్):** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ బొంగునూరి మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధారాం రాజలింగం, వీరమహిళా విభాగం అధ్యక్షురాలు కావ్య, రంగరాజన్ నివాసానికి వెళ్లి పరామర్శించి దాడికి జరిగిన పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జనసేన రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రంగరాజన్ పై జరిగిన దాడి బాధాకరమైన విషయమని దోషులను ప్రభుత్వం వెంటనే పట్టుకొని కఠిన శిక్ష విధించాలని, రంగారాజన్ కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరుతు పవన్ కళ్యాణ్, జన శ్రేణులు వారికి అండగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు,గ్రేటర్హైదరాబాద్నాయకులు,జనసైనికులువీరమహిళలుతదితరులుపాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు పెంచాకే ఎన్నికలు నిర్వహించాలి

## - జక్కని సంజయ్ కుమార్



**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టులోని ఏకశిలా గుట్టపై నిర్వహిస్తున్న మత్స్యగిరీంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో సోమవారం బీసీ ఆజాది ఫౌండేషన్ నాయకులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ తప్పకుండా అమలు చేయాల్సిందేనని, లేనిపక్షంలో ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.సంవత్సరానికి రూ20,000 కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని రూ9,000 కోట్లు మాత్రమే ఇచ్చి కాంగ్రెస్ చేతులు దులుపుకున్నదని, కులగణన కోసం ఏడాదిగా పోరాటం చేస్తున్నా స్పందించకపోవడంతో ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రభుత్వం మెడలు వంచామని అయినా మోసపూరిత వైఖరితో తప్పుడు లెక్కలను అసెంబ్లీలో ప్రవేశపెట్టి కాకి లెక్కలు చెబుతూ బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.స్థానిక సంస్థల్లో 42 శాతానికి బీసీల వాటాను పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ మనసు మార్చాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. తప్పుల తడకగా ఉన్న కులగణను తిరిగి నిర్వహించి రిజర్వేషన్లు పెంచాకే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీసీల చైతన్యానికి పల్లెబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొదటి విడుతగా కరీంనగర్ జిల్లాలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసభట్టు మధుసూధన్ రాజు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలకమర్రి శ్రీనివాస్, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ జినుకల లక్ష్మణరావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాడూరి మల్లేష్, నాయకులు కదిరే కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కాళ్ళు కోల్పోయిన బాధితునికి సహాయం చేసిన చీమల రాజు బృందం



**కాటారం, ఫిబ్రవరి - 9:(ది క్రైమ్ న్యూస్):** కాటారం మండల కేంద్రంలో నాలుగు రోజుల క్రిందట రోడ్డు ప్రమాదంలో తోట రవికీ తీవ్ర గాయాలు కాగా చికిత్సలో భాగంగా అతని రెండు కాళ్లు తొలగించడం జరిగింది. బాధితుడు నిరుపేద కావడం తో ఆర్థిక సహాయం చేయడం కోసం చీమల రాజు కాస్త ముందుకు వచ్చి తన మిత్రుల బృందం తో సోషల్ మీడియా ద్వారా పిలుపు ఇవ్వడం తో కాటారం మరియు పరిసర ప్రాంత గ్రామాలలో వ్యాపారస్తులు, ప్రజలు మరియు మిత్రుల ద్వారా విరాళాలు సేకరించారు, సేకరించిన విరాళాలు అక్షరాలా 1,55000( లక్ష యాభై ఐదు వేల రూపాయలు) జమచేసి, సోమవారం బాధితుడు రవి గారి తల్లి రాధమ్మ, మరియు సోదరుడు జయకృష్ణ కీ అందజేశారు. ఈ విరాళాలు సేకరించిన చీమల రాజు బృందం పెండ్యాల రంజిత్, మాచర్ల రాజేందర్, తోట రాజేష్, ఆత్మకూరి కుమారు, దబ్బేట మహేష్, చీమల శ్రీను తదితరులు విరాళాలు సేకరించడంలో చీమల రాజు గారికి సహాయపడ్డారని చీమల రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ కరుణాకర్ రావు, బచ్చు ప్రకాష్, చీమల రాజయ్య, అమీర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంక్షేమం కోసం పని చేసే ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థులకు

# రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ పూర్తి మద్దతు

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి10(ది క్రైమ్ న్యూస్):** రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ స్ పి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కౌడగాని శివాజీ అధ్యక్షత వహించగా,ఆర్ స్ పి పార్టీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజల సంక్షేమం గురించి కాకుండా కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం, రాష్ట్రాల్లో తన ఆధిపత్యాన్ని చాటుకోవడం కోసం వన్ నేషన్, వన్ ఎలక్షన్ అనే అంశాన్ని ప్రతిపాదిస్తుంది అని వారు అన్నారు. రాష్ట్రాల్లో అలజడులు సృష్టిస్తూ, అక్కడి ప్రభుత్వాలను కూల్చడం కోసం కుట్రలు పన్నుతోందని వారు ఆరోపించారు. అలాగె రాష్ట్రంలో ప్రజాపాలన,ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలమవుతోంది అని వారు తెలియజేశారు. ఈ రాష్ట్ర కమిటీ




సమావేశాలలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవడం జరుగుతుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు మానుకోవాలని అదేవిధంగా అధిక ధరల నియంత్రణపై విద్య, ఉద్యోగ అంశాలపై కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం మాట్లాడకుండా కేవలం మతోన్మాద భావజాలను పెంచే విధంగా ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని అన్నారు. అలాగే ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎవరికి మద్దతు ఇవ్వాలి అనే దానిమీద రేపు ఆర్ స్ పి పార్టీగా తెలియజేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ స్ పి పార్టీ రాష్ట్ర నాయకులు, నిజామాబాద్ యార్లగడ్డ సాయిబాబా, సుధాకర్, మోహన్ రావు, వల్లందాస్ కుమార్,భాస్కర్, లక్ష్మణ్,భువనేశ్వరి, ఎఐ పి స్ యూ రాష్ట్ర అద్యక్ష,కార్యదర్శులు బోడ అనిల్, మన్నె కుమార్ మరియు యూ టి యూ సి ,ఆర్ వై ఫ్ ,ఎ ఐ యూ ఎమ్ స్ ,ఎ ఐ స్ కె స్, నాయకులు,వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు. ఆర్ స్ పి పార్టీలో భారీ చేరికలు రేవల్యులేషనరీ సోషలిస్ట్ పార్టీ ప్రజా పోరాటాలకు ఆకర్షితులై 40 మంది పార్టీలోకి చేరారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు వారికి కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో కీసరి ప్రభాకర్,రాజు, రాజేశ్వరి, సుధాకర్, ఆనంద్, గోపాల్, రాజు, మరియు తదితరులు చేరారు.

## దళిత బహుజన గొంతుకను శాసనమండలిలో వినిపించడం కోసమే ఎమ్మెల్సీగా నామినేషన్



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి10(ది క్రైమ్ న్యూస్):** దళిత బహుజన మైనార్టీ సమస్యల పట్ల ప్రశ్నించే గొంతుక శాసన మండలి లో వినిపించడం కోసమే పట్టభద్ధుల ఎమ్మెల్సీ గా నామినేషన్ దాఖలు చేసిన అని సర్దార్ రణధీర్ సింగ్ రాణా అన్నారు. ప్రస్తుతం సర్దార్ రణధీర్ సింగ్ రాణా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా మరియు ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ కార్యాలయంలో పట్టబద్ధుల ఎమ్మెల్సీగా నామినేషన్ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకులాల్లో పేదలు వివక్షకు గురవుతున్నారని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన వారి స్థితిగతులు మారడం వాళ్లకు రావాల్సిన సంక్షేమ పథకాలు అందడం లేదని పట్టభదులు డిగ్రీలు పీజీలు చేసి ప్రభుత్వ ఉద్యోగం పరీక్షలకు కోచింగ్ తీసుకొని పరిస్థితుల్లో ఉన్నారని నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే వారందరికీ ఫ్రీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తానని అన్నారు. పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉండి వారి సమస్యల పరిష్కరానికి ప్రశ్నించే గొంతుకగా మారి బరిలో నిలిచిన తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. పేద,మధ్యతరగతి విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేసి సంపాధించిన ఆస్తులను కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు ఇప్పుడు పట్టభద్రుల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కరానికి శక్తివంచన లేకుండా పోరాటం చేస్తానని అన్నారు.

# బిసి కాలనీకి ఇచ్చిన భూములను కాపాడండి

## • సీపీకి ఫిర్యాదు చేసిన బీసీ కాలనీ పద్మశాలి కులస్తులు

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రంలోని సోమవారం రోజున బీసీ కాలనీవాసులు సీపీకి ఫిర్యాదు కాలనీ వాసులపై భూకబ్జాలు చేసి అరిగోస పెడుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు.... వెంటనే స్పందించిన సీపీ ఉన్నతాధికారులకు ఆదేశం ఇవ్వగా సమస్య పరిష్కారం అయ్యేవరకు అండగా నిలుస్తాం అని అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వద్నాల నరేందర్ అన్నారు. సిపి గారికి ఇచ్చిన లెకలో ప్రభుత్వం మాకు ఇచ్చిన భూములను కొంతమంది కబ్జా చేసి మమ్మల్ని అరిగోస పెడుతున్నరు, మేము బతకడం కష్టంగా ఉంది మీరే న్యాయం చేసి మా భూములను కాపాడాలని సిపి అంబర్ కిషోర్ కు విన్నవించుకున్నరు కమలాపూర్ బీసీ కాలనీ పద్మశాలి కులస్తులు. సోమవారం సిపి కార్యాలయంలో ప్రత్యేకంగా ఆయనను కలుసుకున్న బీసీ కాలనీ పద్మశాలి కులస్తులు బీసీ కాలనీ పద్మశాలి కులానికి చెందిన కొన్ని



ప్లాట్లను ఎస్సి కులానికి చెందిన కొందరు కబ్జా చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నరని, ఇండ్ల నిర్మాణం చేపడుతుంటే అడ్డుకొని నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కబ్జా చేసి లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి వెంటనే స్పందించిన సీపీ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాడ్నాల నరేందర్ మాట్లాడుతూ ఇదే విషయమై గత వారం రోజుల క్రితం కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇవాళ సిపి అంబర్ కిశోర్ ను కలిసి ఫిర్యాదు చేశామని కాలనీ సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని ఆయన కోరారు. సమస్యకు ఆఫీసర్ల నుండి పరిష్కారం దొరకని యెడల ఆందోళన కార్యక్రమాలు చేస్తామని, కబ్జాదారులు ఇకనైనా ఆకబ్జాలు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, పద్మశాలి కులస్తులు వావిలాల మురళి, వెంగళ బాలకృష్ణ, బీసీ కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# గొంతెమ్మ గుట్టపైన ఘనంగా లక్ష్మీ దేవుళ్ళ విన్యాసాలు



**కాటారం, ఫిబ్రవరి - 9:(ది క్రైమ్ న్యూస్):** భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలం ప్రతాపగిరి గొంతెమ్మ గుట్ట పైన లక్ష్మీదేవుళ్ళ పట్నాలు శని వారం నుండి సోమవారం వరకు జరిగే ఆదివాసీల ఆరాధ్య దైవం లక్ష్మీ దేవుళ్ళ పట్నాలు సోమవారం రోజు నాటికి అంగరంగ వైభవంగా జరిగాయి. గుట్ట పైన ఎటు చూసినా జన సందోహం ఏర్పడింది. హొటల్లు, బొమ్మల దుకాణాలు వెలిశాయి. లక్ష్మి దేవుళ్ళ, పోతరాజుల విన్యాసాలు ప్రజలను ఎంతగానో అబ్బురపరిచాయి. ప్రతాపగిరి నుండి గొంతెమ్మ గుట్ట పైకి రోడ్డు మార్గం లేక భక్తులు ఇబ్బంది పడ్డారు. కాకతీయుల కాలం నాటి ప్రతాపరుద్రుడు నివాసము ఉన్న చోటే ప్రతాపగిరి గుట్ట! దీనినే గొంతెమ్మ గుట్ట అని పిలవబడుతుంది. కాకతీయులు పాలించిన స్థలం కాబట్టి రోడ్డు మార్గం ఏర్పడితే టూరిజం ప్లేస్ గా అభివృద్ధి చెందుతుంది.

# కూల్చిన గుడిని పునః ప్రతిష్టించిన యాదవులు...

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి10(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం కొక్కర కుంట గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం ఒక కుటుంబానికి చెందినవారు బీరయ్య గుడికి చెందిన దేవతల విగ్రహాలతో పాటు ఎంపీ నిధులతో వేసిన బోరు భవిని కూల్చగా విషయం తెలుసుకున్న కురుమ కులస్థులు పోలీసులకు పిర్యాదు చేసి కూల్చిన గుడిని పునః ప్రతిష్టించాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేయడంతో ప్రభుత్వ అధికారులు స్పందించి ఇరు వర్గాలతో చర్చించి మళ్ళీ యధా స్థానంలో కూల్చిన గుడి స్థానంలో పునః ప్రతుష్టించాలని నిర్ణయించడంతో కురుమ కుల సంఘం సభ్యులు వారి కుటుంబాలతో సహా బోనాలతో, డోలు వాయిధ్యాలతో గ్రామంలోని పెద్ద కుర్మ ఇంటి నుండి బీరయ్య గుడి వరకు వెళ్ళి కూల్చిన దేవుళ్ళ ప్రతిమలను పూజారుల మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పునః ప్రతిష్టించారు ఈ కార్యక్రమంలో



కురుమ సంఘం నాయకులు మేకల ప్రభాకర్ యాదవ్,వేముల కానుకయ్య, నాగం సంపత్ కుమార్, నాగం మల్లయ్య, వేముల లచ్చయ్య, వేముల కుమార్, తదితరులు పాల్గొన్నారు. తదానంతరం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ కూల్చిన బీరయ్య ఆధ్వర్యంలో మళ్ళీ తిరిగి పునః ప్రతిష్టకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.



# నామినేషన్ వేసిన బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొంరయ్య

**- భారీ ర్యాలీ, తరలివచ్చిన ఉపాధ్యాయులు**

**- ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతా ఎమ్మెల్సీబిజెపి అభ్యర్థి మల్క కొంరయ్య**



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి10(ది క్రైమ్ న్యూస్):** ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతానని,కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీబిజెపి అభ్యర్థి మల్క కొంరయ్య అన్నారు. కరీంనగర్ పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేశారు. అనంతరం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రెండు ప్రభుత్వాలు ఘోరంగా విఫల మయ్యాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కేవలం జీతాలు పొందుతున్నారే తప్ప ఏ సౌకర్యాలు పొందడం లేదన్నారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చెందుతున్న ఉపాధ్యాయులకు పెన్షన్, గ్రాట్యూటి, జిపిఎఫ్, సరెండర్ లీవ్ డబ్బులు, పిఆర్ సి ఇచ్చే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. బి ఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఏనాదు కూడా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల కోసం కొట్లాడింది లేదు, శాసనమండలిలో మాట్లాడింది లేదన్నారు. ఆ రెండు పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందున జరగబోయే ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగాపోటీ చేస్తున్న తనకు అవకాశం కల్పించాలని కోరారు.. అనంతరం మాజీ శాసనసభ్యులు, టీచర్స్ ఎమ్మెల్సీ కోఆర్డినేటర్, ఎన్వీఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు జరగబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్యకు అవకాశం ఇవ్వాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులుఅనంతరావు,ప్రధానకార్యదర్శిసురేష్,నాయకులుపోలిసత్యనారాయణ నరేంద్రరావు కృష్ణవేణి, ఉపాధ్యాయులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ డిబిఎం 38 కాలువ ద్వారా సాగు నీరు అందించాలి

## - సిపిఐ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్

**భూపాలపల్లి/చిట్యాల/ఫిబ్రవరి - 9:(ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని ఎస్సారెస్పి డిబిఎం 38కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిచాలని సిపిఐ ఎంల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో సాగు నీరు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రాజెక్టుల్లో నీరునిల్వచేయడంలో ప్రభుత్వం తీవ్రంగావిఫలంఅయ్యిందని, భూగర్భజలాలు అడుగంటి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం యాసంగి పంటకు నీరు లేక ఎండిపోయే దశలో ఉందని, రైతులు అగమ్య గోచర పరిస్థితిలో ఉన్నారని, రైతులు ఆరుగాలం కష్ట పడి పని చేసి పంట చేతికి వచ్చే దశలో నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నియోజకవర్గ శాసనసభ్యులు స్పందించి ఈప్రాంత రైతుల సంక్షేమం కోసం ఎస్సారెస్పీ డిబిఎం 38 కెనాల్ ద్వారా రేగొండ, చిట్యాల, టేకుమట్ల లోని చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగి రాజు,జీడి రాజు, బండారి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




# నవోదయ విషయంలో ఎక్కడ వెనుకకు తగ్గె ప్రసక్తే లేదు

## • ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, ఫిబ్రవరి 9, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి నియోజకవర్గానికి మంజూరైన నవోదయ పాఠశాల విషయంలో ఎక్కడ వెనుకకు తగ్గె ప్రసక్తే లేదని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లక్ష్మణ్ కుమార్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని ధర్మపురి మండలంలో 252 సర్వే నెంబర్ లో 30 ఎకరాల భూమి ఉందని అందులో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగిందని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు. దానికి సంబంధించి నేరేళ్ళ వద్ద సర్వేనంబర్, పూర్తి స్థాయిలో మ్యాప్‌తో సహా రాష్ట్ర విద్యశాఖకు పంపించడం జరిగిందని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం 18 నవోదయ స్కూల్ని మంజూరు చేయగా దానికి సంబంధించి ధర్మపురి లోని నేరేళ్ల గ్రామంలో విద్యాలయం ఏర్పాటుకు మంజూరు ఇవ్వడం జరిగిందని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నూతనంగా మంజూరైన నవోదయ పాఠశాల కొత్త భవనం నిర్మాణం చేసేంత వరకు ధర్మపురిలోని ఎస్టీ హాస్టల్ ను వాడుకోవాలని నిర్ణయించడం జరిగిందని, దానికి సంబంధించి నవోదయ విద్యాలయ అధికారులు కూడా వచ్చి చూడటం జరిగిందని, త్వరలో తరగతులు ప్రారంభం చేయడం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నవోదయ విద్యాలయాన్ని ధర్మపురి నియోజకవర్గానికి మంజూరు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి పీఎం మోడీకి ధర్మపురి నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గత 10 రోజుల క్రితం ఎంపి అరవింద్ నవోదయ విద్యలయాన్నీ పెద్దపెల్లి పార్లమెంట్ కి కాకుండా నిజామాబాద్ పార్లమెంట్ కి తరలించాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేక రాసినట్లు మాకు తెలిసిందని దాన్ని పూర్తిగా మానుకోవాలని లక్ష్మణ్ కుమార్ కోరారు. జిల్లాకు కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని మన ధర్మపురికి నవోదయ విద్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం సాంక్షన్ ఇచ్చిన తర్వాత కూడా దాన్ని తరలించాలని చూడటం ఎంత వరకు సమంజసం అని ఎంపీని అడుగుతున్నామని దీనికి వారు ఏమి సమాధానం చెప్తారో తెలపాలని కోరారు. రేపు డిల్లీ వెళ్లి నేరుగా అరవింద్ ని, అదే విధంగా సంబంధిత నవోదయ శాఖ



అధికారిని కలిసి వినతి పత్రాన్ని అందజేస్థామని ఇందులో ఎటవంటి భేషజాలు లేవని, దీనిపైన ప్రధాన మంత్రి కి ఉత్తరం రాస్తానని, సమయం దొరికితే తప్పకుండా వారిని కలుస్తానని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మీడియా కు వివరించారు. తప్పకుండా సానుకూలమైన స్పందన ఉంటుందని అనుకుంటున్నానని, లేకపోతే వచ్చిన తర్వాత మా కార్యచరణ ప్రకటిస్తా అని, నవోదయ విషయంలో ఎక్కడ వెనుకకు తగ్గె ప్రసక్తే లేదని విప్ అడ్లూరి పేర్కొన్నారు. పాశిగామ వద్ద ఒక ట్రామ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కూడా ఇప్పటికే సంబంధిత శాఖ మంత్రి, ముఖ్యమంత్రి ని కలిసి వినతి పత్రాన్ని అందజేశాం అని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ వారియర్

## - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ( టీఎస్‌సీఎస్‌బీ) ఆదేశాల మేరకు సైబర్ నేరాల కట్టడిపై రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతీ పోలీస్ స్టేషన్‌లో సైబర్ వారియర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రతి పోలీసు స్టేషన్‌లో ఉన్న సైబర్ వారియర్ సిబ్బందికి, పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యే సైబర్ నేరాల దర్యాప్తును తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, అవగాహన కల్పిస్తూ సిపి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ అనుకోని రీతిలో సైబర్ నేరానికి గురైతే ఖంగారు పడకుండా ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు సైబర్ వారియర్ అందుబాటులోకి వస్తారని, సైబర్ వారియర్స్ 1930 ఫోన్‌లో ఫిర్యాదులను స్వీకరించడం, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సిఆర్‌పి)లో నేరాన్ని నివేధించడం, అనుమానిత ఐడెంటిఫైయర్‌లను విశ్లేషించడం, అలాగే సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలపై దర్యాప్తు చేయడం వంటి వాటిపై వారికి శిక్షణ, అవగాహన కల్పించడం జరిగిందని, పోలీస్ స్టేషన్, టిఎస్‌సిఎస్‌బి మధ్య సైబర్ వారియర్లు సమన్వయ కర్తలుగా పని చేస్తారని సిపి తెలిపారు. శిక్షణ పొందిన వారు విధులు నిర్వహించే పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే సైబర్ నేరాల విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉంటారని అన్నారు. సైబర్ వారియర్స్‌కి ప్రత్యేకంగా ఒక సెల్ ఫోన్, సిమ్ కార్డ్‌ను అందజేశారు. ప్రజలు సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 ఫోన్ నెంబర్‌కు, ఎన్‌సిఆర్‌పి పోర్టల్లో గాని, దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరం ద్వారా మోసపోయిన డబ్బును త్వరగా ఇప్పించే విధంగా నూతన పద్ధతిపై సైబర్ వారియర్స్‌కు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇది వరకే సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు ఎవరన్నా ఉంటే వారి డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీల్కెనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేస్తారని అన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని, మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలని సిపి సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న



టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఎఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్రరావు, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిబ్బంది చిరంజీవి, నరేష్, కోటేష్, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# కుల గణన సర్వే చేసి బీసీలకు అన్యాయం చేస్తారా...

## • హిందూ బిసి, ముస్లిం బిసి లనీ ప్రపంచంలో ఎక్కడైనా ఉందా
## • బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఏన్నం ప్రకాష్



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి10(ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన  కుల గణన సర్వే బీసీ సమాజానికి తీవ్ర అన్యాయం చేసేలా ఉందనీ, సర్వేలో బీసీల జనాభా శాతాన్ని తగ్గించి చూపించారని,  హిందూ బిసి, ముస్లిం బీసీలనీ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కొత్త పదాన్ని సృష్టించారని, దీనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీ సంఘాల నేత ఏన్నం ప్రకాష్ అన్నారు. సోమవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన కులగనన సర్వే బీసీలకు ఎంతో ఉపయోగ పడుతుందని భావిస్తే నేడు  రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన లెక్కలు ,  వివరించిన తీరును చూస్తుంటే బీసీ సమాజానికి తీవ్ర నష్టం చేకూర్చేలా ఉందన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన సర్వేలో 51 శాతం బీసీలు ఉంటే నేడు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో  46 శాతం చూపించారని, దాదాపు 21 లక్షల మంది బీసీల జనాభా తగ్గిపోయిందనీ, ఇది దారుణమైన విషయమన్నారు. రాష్ట్ర జనాభాలో అధిక శాతం  ఉన్న  బిసి లను దెబ్బతీయడానికే  ప్రభుత్వము ఈ కులగనన సర్వే  చేసిందనే ఆరోపణలు వినిపిస్తు న్నాయన్నారు. బీసీ ల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మళ్ళీ రీ సర్వే చేయాలనీ, అలాగే హిందూ ముస్లిం , బీసీ పదాన్ని కూడా  తొలగించాలని అయన డిమాండ్ చేశారు.  కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో మొండిగా వ్యవహరించి బీసీలకు అన్యాయం చేయాలని చుస్తే  తీవ్ర పరిణామాలు ఉంటాయని , భారీ ఎత్తున ఉద్యమిస్తామనీ ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# భూగర్భ జలాల నాణ్యతను పరీక్షించి నివేదిక అందించాలి

## - భూగర్భ జలాల సంచార నాణ్యత ప్రయోగశాల వాహనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భూగర్భ జలాల నాణ్యతను పరీక్షించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్  కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో భూగర్భ జలాల సంచార నాణ్యత ప్రయోగశాల వాహనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్  కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూగర్భ జలాల శాఖ పెద్దపల్లి ఆధ్వర్యంలో నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు కింద భూగర్భ జలాల నాణ్యత విశ్లేషణ కోసం సంచార నాణ్యత ప్రయోగశాల (మొబైల్ క్వాలిటీ ల్యాబ్ ఆన్ వీల్స్) ను సమర్ధవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. రామగుండం పరిసర ప్రాంతాలు, ఎస్సారెస్పీ ఆయకట్టు ప్రాంతంలో భూగర్భ జలాల నాణ్యత పై అధ్యయనం చేసి నివేదికల సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జలాల అధికారి జి. లావణ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన ట్రినిటీ విద్యార్థి




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ ఆసోషియోపన్ ఆధ్వర్యంలో అధివారం జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు ఎన్టిపిసి లో నిర్వహించగా లాంగ్ జంప్ విభాగంలో ట్రినిటీ సిబిఎస్ఈ స్కూల్ విద్యార్థి ఆర్. విష్ణు వర్షన్ 8వ తరగతి అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 18,19 తేదీలలో ఉస్మానియా యూనివర్సిటీ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపల్ సౌజన్య తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ట్రినిటి సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి,  మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, సీబీఎస్ఈ వైస్ ప్రిన్సిపల్ రాహుల్ , పి ఈ టి లు  అజయ్. నితీష్ మౌనిక, అధ్యాపక బృందం అభినందించారు.

## ఓసిపి.3 ప్రాజెక్టులో రక్షణ బృందం తనిఖీ



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా ఓసిపి.3 ప్రాజెక్టులో పాటిస్తున్న రక్షణ చర్యలను సోమవారం సంస్థ రక్షణ బృందం తనిఖీ చేసింది. గనుల్లో యాజమాన్యం చేపట్టిన ప్రత్యేక రక్షణ చర్యల అమలులో భాగంగా ఉదయం ప్రాజెక్టుకు వచ్చిన రక్షణ బృందం సభ్యులు రక్షణ ఏర్పాట్లు వాటి అమలు అంశాలపై తనిఖీ నిర్వహించారు. అలాగే సంబంధిత అధికారులకు రక్షణ పరమైన తలు సూచనలు ఇచ్చారు. ఈ ప్రత్యేక రక్షణ బృందంలో సభ్యులుగా జిడికె సిఎం 2,2ఎ, 5 ప్రాజెక్ట్ అధికారి కే చంద్రశేఖర్, రక్షణ అధికారి పి.శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీరు పి.సైలేంద్ర కుమార్, డబ్ల్యూ.ఓ.ఐ కె.సమ్మయ్య ఉన్నారు. ఇక వారి వెంట ఓసిపి. త్రీ ప్రాజెక్టు అధికారి ఎస్. మధుసూదన్, ఏరియా రక్షణ అధికారి ఎస్. సంతోష్ కుమార్, ప్రాజెక్టు మేనేజర్ భరత్ కుమార్, సర్వే అధికారి ఎస్. నర్సింగరావు, రక్షణ అధికారి శంభునాథ్ పాండే పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ గడ్డం వంశీ జన్మదిన వేడుకలు




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ జన్మదిన వేడుకలను పెద్దపల్లి పట్టణంలోని మజీద్ చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఎంపీ వంశీకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధి కొరకై అహర్నిశలు కృషి చేస్తూ,  తాత వెంకటస్వామి ఆశయాలను ముందుకు తీసుకుపోతూ ఎంపీ ముందుకు వెళుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశాఖ ట్రస్ట్ ద్వారా పలు గ్రామాలలో తాగునీటికి బోర్లు, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు బెంచీలు వితరణ చేస్తూ ముందుకు పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ మస్రత్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బండారి సునీల్ గౌడ్, సజ్జాద్, మసూద్, కాజా, నల్లగొండ కుమార్, బాలసాని సతీష్, దేవరకొండ రాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతగింజల వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే అస్సలోదలరు..ఆ సమస్యలకు చెక్ పెట్టొచ్చు!



కీళ్ల నొప్పులతో బాధపడేవారికి చింతగింజలు దివ్యౌషధంగా పనిచేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చింత గింజల పొడితో దంత సమస్యలను దూరం చేసుకోవచ్చునని చెబుతున్నారు. ఇందుకోసం ముందుగా చింత గింజలను పొడి చేసి అందులో నీళ్లు కలిపి పేస్ట్‌లా చేయా. దాంతో రోజూ దంతాలను తోముకోవాలి. దీంతో దంతాలు తెల్లగా మారుతాయి. దంతాలపై ఉండే గార, పాచి సైతం మాయమవుతుందని నిపుణులు చెబుతున్నారు. మధుమేహంతో ఇబ్బంది పడుతున్నవారికి చింత గింజలు అద్భుతమైన వరం అంటున్నారు నిపుణులు. ఇందుకోసం చింతల గింజల పొడిని నీళ్లలో కలిపి మరిగించి డికాషన్‌ను తయారు చేసుకోవాలి. ఈ డికాషన్‌ను రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు కప్పు మోతాదులో తాగుతుండాలి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. మధుమేహం అదుపులో ఉంటుంది. అంతేకాదు, తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే చింతగింజలను పొడి ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగితే అజీర్ణం తగ్గుతుంది. చింత గింజల పొడి డికాషన్‌ను తాగడం వల్ల హైబీపీ సైతం తగ్గుతుంది. ఈ గింజల్లో ఉండే పొటాషియం బీపీని తగ్గిస్తుంది. చింత గింజల్లో యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ గింజల పొడిలో నీళ్లు కలిపి ఆ మిశ్రమాన్ని గాయాలు, పుండ్లపై రాయాలి. ఇలా చేస్తుంటే అవి త్వరగా మానుతాయి. చర్మంపై మంగు మచ్చలు ఇతర సమస్యలతో బాధపడేవారు చింత గింజలను తీసుకోవాలని సూచిస్తున్నారు. చింత గింజల్లో ఉండే ఆయుర్వేద గుణాలు చర్మం పై ఉన్న మంగు



మచ్చల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. చింత గింజలను పొడిలా తయారుచేసి, ఆ పొడిలో తేనె కలిపి మచ్చల ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయడం వల్ల మంచి ఫలితాలు పొందుతారు. ఈ మిశ్రమాన్ని క్రమం తప్పకుండా అప్లై చేస్తూ ఉంటే.. మీ చర్మం సహజంగా కాంతివంతంగా మారుతుంది. చింతగింజల పొడిని రోజూ ఓ అర టీస్పూన్ మేర రోజుకు రెండు సార్లు నీటితో కలిపి తీసుకోవాలి. పాలు లేదా నెయ్యిని కూడా వాడొచ్చు. దీనివల్ల మోకాళ్ల నొప్పులు దూరమవుతాయి. నాలుగు వారాల్లో మోకాళ్ల నొప్పులు పూర్తిగా నయం కావడానికి అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మోకాలి నొప్పులతో బాధపడే వారు ఈ పొడిని క్రమం తప్పకుండా వాడితే ప్రయోజనం ఉంటుందని సూచించారు.

# నాగకేసర పువ్వులతో ఆరోగ్యప్రయోజనాలు పుష్కలం..! ఇలా వాడితే అనేక సమస్యలకు దివ్యౌషధం..!!



సహజంగా వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టడంలో నాగకేసర్ అద్భుతంగా పనిచేస్తుంది. నాగకేసర పువ్వుతో జలుబును తగ్గించుకోవచ్చు. అందుకు గాను.. ఈ పువ్వును తీసుకుని బాగా నలిపి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమాన్ని నుదుటిపై రాసుకుంటే జలుబు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. నేటి జీవనశైలిలో కడుపు సంబంధిత సమస్యలు సర్వసాధారణం. అజీర్ణం, అసిడిటీ, గుండెల్లో మంట, గ్యాస్, కడుపునొప్పి, వాపు వంటి సమస్యలను అధిగమించడానికి నాగకేసర్ వాడితే ఉపశమనం కలుగుతుంది. . దీని కోసం, మీరు ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా నాగకేసర పువ్వులతో తయారు చేసిన పొడి, తేనె కలిపి తీసుకుంటే, అజీర్ణం, అసిడిటీ, గ్యాస్, కడుపునొప్పి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. చాలా మందికి వెక్కిళ్లు వచ్చాయంటే ఒక పట్టాన తగ్గవు. అటువంటి పరిస్థితిలో నాగకేసర పువ్వుల పొడితో వెక్కిళ్లను తగ్గించుకోవచ్చు. అందుకు గాను ఆ పువ్వుల పొడిని తేనెతో కలిపి తీసుకోవాలి. అదే పొడిని చెరుకు రసంతో కలిపి కూడా తీసుకోవచ్చు. దీంతో వెక్కిళ్లు తగ్గిపోతాయి. ప్రస్తుత కాలంలో చాలా మందికి 40ఏళ్లు కూడా దాటకుండానే కీళ్ల నొప్పుల సమస్య కూడా సర్వసాధారణమైపోతోంది. ఈ సమస్య నుంచి బయటపడాలంటే నాగకేసర్ చక్కటి ఔషధంగా పనిచేస్తుంది. దీని కోసం, నాగకేసర గింజల నూనెను కీళ్లపై లేదా నొప్పి ఉన్న ప్రదేశాలపై నెమ్మదిగా మర్దన చేయాలి.. ఇది నొప్పి నుండి ఉపశమనాన్ని కలిగిస్తుంది.దీంతో కీళ్ల నొప్పులు తగ్గుతాయి. నాగకేసర పువ్వుల పొడిని తేనెతో కలిపి తీసుకుంటుంటే జ్వరం కూడా తగ్గుతుంది. పావు టీస్పూన్ తేనెను అర టీస్పూన్ పొడితో కలిపి తీసుకోవాలి. దీన్ని రోజుకు 2 సార్లు తీసుకోవాల్సి ఉంటుంది. నాగకేసర పువ్వుల పొడిని తేనెతో కలిపి తీసుకుంటుంటే పైల్స్, ఆస్తమా వంటి సమస్యలు తగ్గుతాయి. ఆ మిశ్రమాన్ని రోజుకు 1 లేదా 2 సార్లు తీసుకోవాలి. నాగకేసర నూనెను గాయాలు, పుండ్లపై రాస్తుంటే అవి త్వరగా మానుతాయి. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో అర టీస్పూన్ నాగకేసర పువ్వుల పొడిని కలిపి తాగితే తలనొప్పి తగ్గుతుంది. చాలా మంది మహిళలు బహిష్టు సమయంలో అధిక రక్తస్రావంతో ఇబ్బంది పడుతుంటారు. బహిష్టు రక్తస్రావం సాధారణమైనప్పటికీ, అధిక రక్తస్రావం అనారోగ్యకరం. మీరు ఈ సమస్యతో బాధపడుతున్నట్లయితే, నాగకేసరిని ఈ విధంగా ఉపయోగించండి. ఇందుకోసం 250-500 మి.గ్రా.నగకేసర్ పొడిని పాలవిరుగుడుతో కలిపి మూడు రోజులపాటు తినాలి. ఇది కాకుండా మీ రోజువారీ ఆహారంలో మజ్జిగ తీసుకోండి. ఇలా చేయడం వల్ల మెనోరేజియా సమస్య నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది

## సామాన్య ప్రజల సొంత అవసరాలకు అతి తక్కువ ధరకు

# మట్టి, మోరం తీసుకునేందుకు అనుమతి మంజూరు

**- మట్టి, మోరం తరలింపుకు ట్రాక్టర్ 200 రూపాయల, టిప్పర్‌కు 800 రూపాయల రుసుముతో అనుమతి మంజూరు - ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మట్టి, మోరం తరలింపుకు అనుమతి - దరఖాస్తు చేసుకున్న 24 గంటలలో అనుమతి మంజూరు**

**- ఆదివారం, సెలవు దినాలలో మట్టి తరలింపుకు అనుమతి లేదు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సామాన్య ప్రజలకు సొంత అవసరాల కోసం అవసరమైన మట్టి ,మోరం తీసుకునేందుకు తహసీల్దారుల ద్వారా అతి తక్కువ ధరకు అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు సొంత ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మట్టి, మోరం సరఫరాకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకున్నామని అన్నారు. జిల్లాల్లో మట్టి, మోరం తీసుకునేందుకు ఒక ట్రాక్టర్ 200 రూపాయలు, టిప్పర్ 800 రూపాయల రుసుము తహసిల్దార్ లకు చెల్లించి అనుమతి పొందాలని కలెక్టర్ తెలిపారు. మట్టి, మోరం అవసరమైన వారు మండల తహసిల్దార్ కార్యాలయంలో మట్టి అవసరం, ట్రిప్పుల వివరాలు, వాహన వివరాలు, డ్రైవర్ లైసెన్స్ కాపీ ను జత చేస్తూ దరఖాస్తు చేసుకుని ట్రాక్టర్ 200 రూపాయల, టిప్పర్ 800 రూపాయలు చొప్పున రుసుము చెల్లించిన 24 గంటల్లో అనుమతులు జారీ అవుతాయని అన్నారు. మట్టి తరలింపు స్థలం, తేదీ, సమయం, అనుమతించిన వాహనాలు వివరాలతో తహసిల్దార్ అనుమతులు జారీ చేస్తారని, తహసిల్దార్ జారీ చేసిన అనుమతి పత్రంతో సంబంధిత మండలంలో గుర్తించిన లోకల్ రిసోర్స్ వద్ద నుంచి మట్టి, మోరంను తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు.మట్టి సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఎక్కడా డంప్ లు సృష్టించడానికి వీలు లేదని, డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్య లు తీసుకుంటామని, ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే మట్టి తరలించాలని, సాయంత్రం 5 తరువాత మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మట్టి తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్, టిప్పర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని , వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు. మండలాల్లో గుర్తించిన మట్టి లోకల్ రీసోర్స్ లలో సంబంధిత తహసిల్దార్లు



ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి, ప్రతి రోజు తరలించే మట్టి వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి నెల మట్టి తరలింపు వివరాలతో నివేదికను సంబంధిత తహసిల్దార్లు అందించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# మధుమేహం ఉన్నవారికి ఏ పిండి రొట్టె షుగర్ లెవల్స్ పెంచదు!



బ్రెడ్, పిజ్జా, బర్గర్, పాస్తా వంటి ఆహారాలు చాలా మందికి ఇష్టం. అయితే అవి ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. బ్రెడ్ నుండి పాస్తా వరకు ఈ రకమైన ఆహారాలు పిండితో తయారు అవుతాయి. అయితే పిండి శరీరానికి ప్రమాదం కలిగించేది. పిండితో చేసిన ఆహారాన్ని తినడం వల్ల బరువు పెరుగుతారు. ఊబకాయం వచ్చే ప్రమాదం ఏర్పడుతుంది. ఇది టైప్-2 మధుమేహం, అధిక రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే పిండితో చేసిన బ్రెడ్‌కు కూడా దూరంగా ఉండాలి. డయాబెటిస్‌లో పిండితో చేసిన ఆహారాలు అస్సలు పని చేయవు. మీరు పిండికి బదులుగా రొట్టె చేయడానికి ఎలాంటి పిండిని ఉపయోగిస్తారు? మీరు గోధుమ పిండి లేదా సాదా పిండి బ్రెడ్ తినవచ్చు. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతే కాకుండా ఇంకా ఎలాంటి పిండిని తినవచ్చో తెలుసుకుందాం. రాగుల పిండిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ ఫైబర్ పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మధుమేహం, కొలెస్ట్రాల్, ఊబకాయంతో బాధపడేవారు రాగుల పిండిని ఉపయోగించవచ్చు. గ్యాస్, అజీర్ణ సమస్యల నుండి విముక్తి పొందడానికి జొన్న పిండిని ఉపయోగించండి. మీరు గ్లూటెన్ రహిత ఆహారం కోసం చూస్తున్నట్లయితే, మీరు జొన్న పిండితో చేసిన రొట్టెని ప్రయత్నించవచ్చు. ఇది గ్యాస్, గుండెల్లో మంట, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఓట్స్‌తో చేసిన పిండిని తినవచ్చు. ఈ మిల్లెట్ లాంటి తృణధాన్యాల పిండితో చేసిన రొట్టెలు పిండి ఆధారిత ఆహారాల కంటే చాలా ఆరోగ్యకరమైనవి. అవి రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. గరం పిండి, జొన్నలు, రాగుల పిండి వంటివి మార్కెట్‌లో సులభంగా దొరుకుతాయి. మీరు కొబ్బరి పిండిని కూడా ఉపయోగించవచ్చు. డయాబెటిక్ రోగులకు కొబ్బరి పిండి మేలు చేస్తుంది. కొబ్బరి పిండితో కుకీలు, లడ్డూలు, రొట్టెలు చేస్తే మంచిది. బాదం పిండిని ఇతర పిండి కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. బాదం పిండిలో అధిక ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. మీరు కేకులు, మఫిన్లు చేయడానికి బాదం పిండిని ఉపయోగించవచ్చు. ఈ పిండితో చేసిన ఆహారాన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. (ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందిస్తున్నాము. వీటిని అనుసరించే ముందు నిపుణులను సంప్రదించండి.

# పాదాల్లో కనిపించే ఈ లక్షణాలు.. గుండెపోటుకు సంకేతం కావొచ్చు..



ఇటీవల గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతోన్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. చిన్న వయసు వారు కూడా గుండె పోటుకు గురికావడం అందరినీ కలవరపెడుతోంది. అయితే గుండె జబ్బులను త్వరగా గుర్తించి, చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తుంటారు. పలు రకాల లక్షణాల ఆధారంగా గుండెపోటును ముందుగానే గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి ఓ లక్షణం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు వస్తాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎలివేటెడ్ కొలెస్ట్రాల్, కాళ్ల వాపు గుండె జబ్బుకు ప్రాథమిక సంకేతాలుగా నిపుణులు చెబుతున్నారు. కాళ్లలో వాపు గుండె వైఫల్యానికి సంకేతంగా నిపుణులు చెబుతున్నారు. రక్తప్రసరణలో సమస్యలు కూడా గుండె వైఫల్యానికి కారణమ తెలిసిందే. రక్త ప్రసరణలో సమస్య ఉంటే.. పాదాలలో నీరు నిండుతుంది. దీంతో ఇది పాదం వాపునకు దారి తీస్తుంది. అందుకే కాళ్లలో వాపు గుండె జబ్బుకు ప్రాథమిక సంకేతంగా చెబుతుంటారు. అందుకే కాళ్లు వాపునకు గురైతే ఎట్టి పరిస్థితుల్లో లైట్ తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది అనేక తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని చెబుతున్నారు. పాదాలు, చీలమండలు, పొత్తికడుపు వాపు గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. కాళ్లు, పాదాలలో వాపును పెరిఫెరల్ ఎడెమా అంటారు. దీంతో కాళ్లు బరువుగా ఉంటాయి. చర్మంలో కూడా వాపు లక్షణాలు కనిపిస్తాయి. బూట్లు ధరించడంలో ఇబ్బంది ఉంటుంది. అలాగే వాపు కూడా పాదాలు వేడిగా, గట్టిగా మారడానికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ చిట్కాలు పాటించాలి..చెడు కొలెస్ట్రాల్ పెరుగుదల గుండె సంబంధిత వ్యాధులకు దారితీస్తుందని తెలిసిందే. అలాంటి పరిస్థితిలో, తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆయిల్ ఫుడ్‌ను వీలైనంత వరకు తగ్గించాలి. ప్రతీ రోజూ కచ్చితంగా వ్యాయామం చేయడాన్ని అలవాటుగా మార్చుకోవాలి. తీసుకునే ఆహారంలో ఉప్పును పూర్తిగా తగ్గించాలి. శరీరంలో సోడియం పరిమాణం పెరిగితే అది వాపునకు దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితిల్లో సమయాన్ని వృథా చేయకుండా వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు.

## జున్ను తింటే ఆ వ్యాధులన్నీ మటాష్.. పరిశోధనల్లో వెల్లడి



శాఖాహారంలో అత్యధిక పోషకాలు ఉండే వాటిల్లో జున్ను ఒకటి. పాలతో తయారుచేసే జున్నులోనో పోషకాలు చేపలు, మాంసంతో సమానంగా ఉంటాయి. అందుకే జున్నును ప్రోటీన్ 'పవర్‌హౌస్'గా పరిగణిస్తారు. అమెరికన్ ఫుడ్ డేటా సెంటర్ ప్రకారం.. 100 గ్రాముల చీజ్‌లో 21.43 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, కాల్షియం కూడా పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జున్ను తినడం వల్ల శరీరంలోని అనేక వ్యాధులు నయం అవుతాయట. అనేక వ్యాధులకు చీజ్ ఔషధంలా పని చేస్తుందని చెబుతున్నారు.లో ప్రచురించిన యూనివర్శిటీ హాస్పిటల్‌లోని పరిశోధకుల అధ్యయనం.. క్వాషియోర్కర్ వ్యాధికి ప్రోటీన్ లోపంగా కారణంగా పేర్కొంది. ఈ వ్యాధి కారణంగా శరీరం బక్కచిక్కిపోతుంది. ఇది అధిక బలహీనత, అలసట కలిగిస్తుంది. రోగి ఇటువంటి స్థితిలో జున్ను తింటే, త్వరగా కోలుకుంటాడని నిపుణులు అంటున్నారు. ఈ రోజుల్లో అధిక మంది ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారు. కాలేయ కణాలలో కొవ్వు పేరుకుపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. ఇది శరీరంలో ప్రోటీన్ లేకపోవడం వల్ల సంభవిస్తుంది. కాబట్టి ప్రోటీన్ లోపాన్ని అధిగమించడానికి జున్ను తినవచ్చు. ప్రోటీన్ లోపం వల్ల ఎముకల బలం తగ్గుతుంది. ఇది బోలు ఎముకల వ్యాధి ప్రమాదానికి దారితీస్తుంది. ఆ తర్వాత క్రమంగా పగుళ్లకు దారితీస్తుంది. జున్నులో ప్రోటీన్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అందుకే ఇన్ని ప్రయోనాలు ఉన్న జున్నును ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు.

# స్పోర్ట్స్

# నేను బాదిన సెంచరీ వల్ల ఏమీ మారదు

## గ్రౌండ్ ఏమి చేయాలో నాకు స్పష్టత ఉంది

## టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ

ఇటీవల కాలంలో ఫామ్ లేమితో టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. వాటికి కటక్ వేదికగా ఇంగ్లాండ్ తో జరిగిన రెండో వన్డేలో విధ్వంసకర సెంచరీ(119) చేసి సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో మ్యాచ్ అనంతరం తనపై వచ్చిన విమర్శలు, ఫామ్?పై రోహిత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'ఇంగ్లాండ్?పై నేను బాదిన సెంచరీ వల్ల ఏమీ మారదు. నా వర్క్‌లో ఇదొక రోజు అంతే. నేను చాలా కాలంగా క్రికెట్ ఆడుతున్నాను. ఎలా ఆడాలో నాకు స్పష్టత ఉంది. ఒకటి లేదా రెండు ఇన్నింగ్స్ నా మనసును మార్చవు. మైదానంలో నేను అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడం ముఖ్యం. నేను మైదానంలోకి అడుగుపెట్టిన ప్రతిసారీ బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. కొన్నిసార్లు అది సాధ్యమవుతుంది. మరికొన్ని సార్లు సాధ్యం కాదు. గ్రౌండ్ ఏమి చేయాలో నాకు స్పష్టత ఉంది. ఇంకేమీ పట్టించుకోను. అయితే ప్రతిసారి ఎక్కువ పరుగులు సాధించడం అంత ఈజీ కాదు' అని మ్యాచ్ అనంతరం రోహిత్ మాట్లాడాడు. రోహిత్ శర్మ తాజా శతకంలో పలు రికార్డులను బద్దలు కొట్టాడు. వన్డే క్రికెట్?లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో టాప్-10లోకి దూసుకొచ్చాడు. రాహుల్ ద్రవిడ్ (10,889 పరుగులు, 318 ఇన్నింగ్స్ లు)ను అధిగమించి హిట్ మ్యాన్ పదో స్థానంలో నిలిచాడు. ప్రస్తుతం రోహిత్ 10,964 పరుగులు (264 ఇన్నింగ్స్ లు)చేశాడు. భారత జట్టు తరపున ఓపెనర్?గా దిగి అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రోహిత్ రెండో ప్లేస్?లో నిలిచాడు. సచిన్ (15,335 పరుగులు)ను దాటేసి రోహిత్(15,404 రన్స్) సెకండ్ పొజిషన్ కు చేరుకున్నాడు. ఈ లిస్ట్?లో టాప్ లో వీరేంద్ర సెహ్వాగ్ (15,758) ఉన్నాడు. టీమ్ ఇండియా తరపున 50 వన్డేలకు కెప్టెన్?గా వ్యవహరించాడు రోహిత్. ఇందులో కటక్?లో ఇంగ్లాండ్?పై టీమ్?ఇండియాను విజయ తీరాలను చేర్చడం వల్ల 36 విజయాలు రోహిత్ ఖాతాలో పడ్డాయి. దీంతో వన్డేల్లో కెప్టెన్?గా విజయాల్లో విండీస్ దిగ్గజం వివియన్ రిచర్డ్స్(36)తో సమానంగా ఉన్నాడు. విరాట్ కోహ్లీ, రికీ పాంటింగ్, క్లైవ్ లాయిడ్ 39 విజయాలతో అగ్రస్థానంలో ఉన్నారు. ఇంగ్లాండ్?తో జరిగిన మ్యాచ్?లో రోహిత్ శర్మ 7 సిక్సర్లు కొట్టాడు. దీంతో వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక సిక్స్‌లు (338) బాదిన రెండో బ్యాటర్?గా రికార్డుకెక్కాడు. ఈ క్రమంలో క్రిస్ గేల్(331)ను దాటేశాడు. పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది 351 సిక్స్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు.



## శార్దూల్ ఠాకూర్ అద్భుతమైన బౌలింగ్


### 6 వికెట్లు పడగొట్టిన శార్దూల్



ముంబై స్టార్ ఆటగాడు శార్దూల్ ఠాకూర్ దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కొనసాగుతోంది. రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్లో హర్యానాతో జరిగిన తొలి ఇన్నింగ్స్‌లో శార్దూల్ 6 వికెట్లు పడగొట్టాడు. శార్దూల్ ఆరు వికెట్లు పడగొట్టి హర్యానా తొలి ఇన్నింగ్స్‌ను 301 పరుగుల వద్ద ముగించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ముంబై 315 పరుగులు చేయగా, ఇప్పుడు 14 పరుగుల ఆధిక్యంలో ఉంది. శార్దూల్ నిలకడగా అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడం వల్ల, భారత సెలెక్టర్లు అతన్ని ఎక్కువ కాలం విస్మరించడం అంత సులభం కాదు. టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్తున్న భారత జట్టు తరపున శార్దూల్ తన ఎంపికను నిరంతరం బలపరుస్తున్నాడు. హర్యానా తరపున ఓపెనర్ అంకిత్ కుమార్ ఒక ఎండ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. కానీ, మరో ఎండ్ నుంచి పడిపోతున్న వికెట్ల కారణంగా ముంబైపై పెద్దగా ఒత్తిడి లేదు. అంకిత్ 136 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. కానీ, జట్టులోని మరే ఇతర బ్యాట్స్‌మన్ కూడా అర్ధ సెంచరీ చేయలేకపోయాడు. 18.5 ఓవర్లు బౌలింగ్ చేసిన శార్దూల్ కేవలం 58 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. అతను తన స్పెల్‌లో మూడు మెయిడెన్ ఓవర్లు కూడా బౌలింగ్ చేశాడు. ప్రస్తుత రంజీ సీజన్‌లో శార్దూల్ బ్యాట్‌తో పాటు బంతితో కూడా అద్భుతంగా రాణించాడు. అతను ఇప్పటివరకు తొమ్మిది ఇన్నింగ్స్‌ల్లో 44 సగటుతో 396 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో శార్దూల్ మూడు అర్ధ సెంచరీలు, ఒక సెంచరీ సాధించాడు. ప్రత్యేకత ఏమిటంటే ముంబై జట్టు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నప్పుడు శార్దూల్ తన పరుగులు సాధించాడు. ఈ సీజన్‌లో శార్దూల్ ఇప్పటివరకు 32 వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా పర్యటనలో టెస్ట్ సిరీస్‌లో భారత్ శార్దూల్‌ను చాలా మిస్ అయింది. ఇప్పుడు అతని ప్రదర్శన ఎంతగా ఉందంటే అతన్ని విస్మరించడం అంత సులభం కాదు. జూన్‌లో భారత్ టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్ కోసం భారత జట్టు ఎంపికకు ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. కానీ, శార్దూల్ తన ప్రదర్శనతో పర్యటనకు ఎంపికైన జట్టులో తన పేరు ఖచ్చితంగా ఉండేలా నిరంతరం చూసుకుంటున్నాడు.

## వైరల్ అవుతున్న నటాషా, అలెగ్జాండర్ వీడియోలు

విడాకుల తర్వాత టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా, బాలీవుడ్ నటి నటాషా స్టాంకోవిచ్ ఎవరి పనుల్లో వారు బిజీగా మారిపోయారు. క్రికెట్ మ్యాచులతో పాండ్యా బిజీగా గడుపుతుంటే, నటాషా మళ్లీ కెమెరా ముందు నటించేందుకు రెడీ అవుతోంది. ఇదే సమయంలో తమ డేటింగ్, రిలేషన్ షిప్ విషయాలతో హార్దిక్, నటాషా. తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. నటాషాతో విడాకుల తర్వాత హార్దిక్ పాండ్యా డేటింగ్ లో ఉన్నాడని పుకార్లు వచ్చాయి. అలాగే నటాషా కూడా మళ్లీ ప్రేమలో పడిందని ప్రచారం జరిగింది. . ఇంతలో నటాషా ఒక మిస్టరీ మ్యాన్ తో ఉన్న వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. నటాషా స్వయంగా ఆ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. నటాషాతో కలిసి కనిపించిన వ్యక్తి మరెవరో కాదు. ఆమె సన్నిహితుడు అలెగ్జాండర్ అలెక్స్ ఇలిచ్. ఇప్పుడు నటాషా, అలెగ్జాండర్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో వారిద్దరూ కలిసి వ్యాయామం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ వీడియోను పోస్ట్ చేస్తూ, నటాషా 'ఫ్రై డే ఫన్ డే' అనే క్యాప్షన్ జత చేసింది. నటాషా, అలెగ్జాండర్ ఈ మధ్యన తరచుగా కలిసి కనిపిస్తున్నారు. పార్టీల నుంచి వర్కౌట్ల వరకు వారి ఫోటోలు, వీడియోలు ప్రతిచోటా వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు నటాషా, అలెగ్జాండర్ వర్కౌట్ వీడియోలు వైరల్ అవుతున్నాయి. దీనిపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తూ, కామెంట్లు చేస్తున్నారు. నటాషా, అలెగ్జాండర్‌లను ఒకరితో ఒకరిని లింక్ చేస్తున్నారు. అదే సమయంలో వారిద్దరి ఫిట్‌నెస్ దినచర్యను చాలా మంది ప్రశంసిస్తున్నారు.




# రిటైర్మెంట్ ప్రకటించిన లంక క్రికెటర్ కరుణ రత్నే

### 2011లో వన్డేల్లో అంతర్జాతీయ అరంగేట్రం

### 13 ఏళ్ల కెరియర్లో వంద టెస్టులు పూర్తి

### టెస్టు కెరియర్లో 7222 పరుగులు చేసిన కరుణ రత్నే



శ్రీలంక మాజీ కెప్టెన్, ఓపెనర్ దిముత్ కరుణరత్నే అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికాడు. ఆదివారం ఆస్ట్రేలియాతో గాలేలో జరిగిన రెండో టెస్టులో తన వందో మ్యాచ్ ను పూర్తి చేసుకున్నాడు. ఈ మ్యాచ్ ముగిసిన తర్వాత తను అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికాడు. ఈ మ్యాచ్ లో 36, 14 పరుగులు చేశాడు. 2011లో ఇంగ్లాండ్ పై వన్డేల్లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన దిముత్.. 2012లో టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. అప్పటి నుంచి 13 ఏళ్ల కెరీర్లో వంద టెస్టులు పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్ గా తన టెస్టు కెరీర్లో 7222 పరుగులు చేసిన 36 ఏళ్ల కరుణ రత్నే.. 40 సగటును కలిగి ఉన్నాడు. అతని అత్యధిక స్కోరు 244 కావడం విశేషం. తన కెరీర్లో 30 టెస్టుల్లో లంకకు నాయకత్వం వహించాడు. అందులో 11 మ్యాచ్ ల్లో గెలవగా, మరో 11 టెస్టుల్లో పరాజయం పాలైంది. సౌతాఫ్రికా గడ్డపై సిరీస్ విజయం సాధించడంతో అతని కెప్టెన్సీలో మణిమకుటం అనడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో 1992 తర్వాత క్రికెట్ లోకి అడుగు పెట్టిన తర్వాత అక్కడ టెస్టు సిరీస్ సాధించిన తొలి, ఏకైక జట్టుగా లంక నిలిచింది. ఇక అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికిన కరుణరత్నకు ఐసీసీ ప్రశంసించింది. ఇన్నాళ్లుగా క్లాసిక్ ఫార్మాట్ అయిన టెస్టుల్లో ఆకట్టుకున్నాడని ఐసీసీ చైర్మన్ జై షా ఒక ప్రకటనలో తెలిపారు. ఇకపై క్రికెట్ ప్రేమికులు కరుణ రత్నే ఆటను మిస్సవ్వనున్నారని పేర్కొన్నారు. లంక తరపున వంద టెస్టులో ఆడిన ఏడో ప్లేయర్ గా తను నిలిచాడని, టెస్టుల్లో తనదైన మార్కును చూపించాడని ప్రశంసించారు. ఇక కరుణరత్నే చేసిన 16 సెంచరీలు, ఓపెనర్ గా సాధించినవే కావడం విశేషం. లంక తరపును ఓపెనర్ గా అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్ గా మార్వన్ ఆటపట్టుతో సమంగా నిలిచాడు. కరుణ రత్నే మెయిన్ గా టెస్టు ప్లేయర్ గానే పరిగణించబడ్డాడు. కేవలం 50 వన్డేలు మాత్రమే ఆడాడు. అందులో 1316 పరుగులు చేశాడు. ఇక వంద టెస్టులు ఆడినప్పటికీ, ఒక్క టీ20 ఆడని ప్లేయర్ గా కూడా తను రికార్డులకెక్కాడు. ఇప్పటికే ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్లోకి చేరుకున్న ఆస్ట్రేలియా.. ఈ టెస్టు సిరీస్ ను 2-0తో క్లీన్ స్వీప్ చేసి సత్తా చాటింది. ఆదివారం మూడో రోజే ముగిసిన ఈ మ్యాచ్ లో 9 వికెట్లతో ఘన విజయం సాధించింది. నాలుగో రోజు ఓవర్ నైట్ స్కోరు 211/8తో బ్యాటింగ్ ప్రారంబించిన లంక.. 231 పరుగులు చేసింది. కుశాల్ మెండిస్ ఫిఫ్టీ (50) అయ్యాక వెనుదిరిగాడు. బౌలర్లలో మథ్యూ కున్నెమన్, నాథన్ లయోన్ కు నాలుగేసి వికెట్లు దక్కాయి. దీంతో 75 పరుగుల స్వల్ప టార్గెట్ ను విధించింది. ఛేదనను 17.4 ఓవర్లలో వికెట్ నష్టానికి 75 పరుగులు చేసి విజయం సాధించింది. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా (27 నాటౌట్), మార్నస్ లబుషేన్ (26 నాటౌట్) అజేయంగా నిలిచి జట్టును విజయ తీరాలకు చేర్చారు. ట్రావిస్ హెడ్ (20) వికెట్ ను ప్రభాత్ జయసూరియా తీశాడు. తొలి ఇన్నింగ్స్ లో లంక 257 పరుగులు చేయగా, ఆసీస్ 414 రన్స్ చేసింది. అలెక్స్ క్యారీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, ఆసీస్ స్టాండిన్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ కు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు దక్కింది.

## రిషభ్ పంత్ బెంచ్‌కే పరిమితం..

### డగౌట్ లో ఎమోషనల్ అయిన పంత్

ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ప్రస్తుతం టీమిండియా వన్డే సిరీస్ ఆడుతోన్న సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ తో మూడు వన్డేల సిరీస్ బరిలో దిగింది. అయితే ఈ సిరీస్ లోని తొలి రెండు వన్డేలకు వికెట్ కీపర్గా కేఎల్ రాహుల్‌ను తీసుకుంది మేనేజ్‌మెంట్. రిషభ్ పంత్‌ను బెంచ్‌కే పరిమితం చేసింది. దీంతో పంత్.. మ్యాచ్ జరిగే సమయంలో డగౌట్ లో ఎమోషనల్ అవుతూ కనిపించాడు!. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కేఎల్ రాహుల్ కు వన్డే స్పెషలిస్ట్‌గా ప్రత్యేక పేరు ఉంది. వికెట్ల వెనక చురుగ్గా క్యాచులు పట్టుకోవడం, రనౌట్లు, స్టంపింగ్స్ చేయడం.. ఇన్నింగ్స్‌ను నిలబెట్టే బ్యాటర్ గా గుర్తింపు సంపాదించుకున్నాడు. అయితే ఇప్పుడు స్థానాలు మారుస్తూ అతడిపై ప్రయోగాలు చేస్తున్నారు. తాజాగా ఇంగ్లాండ్ తో జరుగుతోన్న వన్డే సిరీస్ కోసం పంత్ ను పక్కనపెట్టి అతడిని ఎంపిక చేశారు. కానీ అతడు తొలి రెండు మ్యాచుల్లోనూ విఫలమయ్యాడు. నాగ్‌పూర్ మ్యాచ్ లో కేవలం 2 పరుగులు మాత్రమే చేశాడు. కటక్‌లో జరిగిన రెండో వన్డేలో 14 బంతులు ఎదుర్కొన్న అతడు.. 10 పరుగులే చేశాడు. మొత్తంగా 12 పరుగులు మాత్రమే చేశాడు. అయితే రెండో వన్డే మ్యాచ్ జరిగేటప్పుడు డగౌట్ లో కూర్చొన్న పంత్ కాస్త దల్ గా నిరుత్సాహంగా కనిపించాడు. కాస్త ఎమోషనల్ గానూ అనిపించాడు. మాజీ క్రికెటర్, కామెంటేటర్ రవిశాస్త్రి కూడా గురించి పంత్ గురించి స్పందిస్తూ జట్టు కూర్పు గురించి తాను ఆలోచిస్తున్నట్లు పేర్కొన్నాడు. ఏదేమైనా వన్డేల్లో మంచి డీసెంట్ రికార్డు ఉన్న పంత్.. ఈ సిరీస్ కు ఎంపికకాకపోవడంపై అలా నిరాశగా కూర్చున్నాడని నెటిజన్లు అనుకుంటున్నారు. మరోవైపు కేఎల్ రాహుల్ విఫలమవ్వడంతో అతడిని ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పించే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది.

# పాకిస్థాన్ సెమీస్ చేరితే మరింత ప్రమాదకరం

### ఏ మాత్రం తేలికగా తీసుకోవద్దు

### టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి హెచ్చరిక



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆతిథ్య పాకిస్థాన్ సెమీస్ చేరితే మరింత ప్రమాదకరంగా మారుతుందని టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి ప్రత్యర్థి జట్లను హెచ్చరించాడు. పాకిస్థాన్‌ను ఏ మాత్రం తేలికగా తీసుకోవద్దని సూచించాడు. ఫిబ్రవరి 19 నుంచి ఈ మినీ వన్డే ప్రపంచకప్‌కు తెరలేవనున్న విషయం తెలిసిందే. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో పాకిస్థాన్ హైబ్రిడ్ మోడల్‌లో ఈ టోర్నీకి ఆతిథ్యం ఇస్తోంది. భారత్ మ్యాచ్‌లు దుబాయ్ వేదికగా జరగనున్నాయి. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. యావత్ క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారత్-పాక్ దాయాదుల పోరు ఫిబ్రవరి 23న జరగనుంది. తాజాగా ఈ టోర్నీ గురించి ఐసీసీ రివ్యూలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్‌తో కలిసి మాట్లాడిన రవి శాస్త్రి.. పాకిస్థాన్ జట్టు పటిష్టంగా ఉందని అభిప్రాయపడ్డాడు. 'యువ ఓపెనర్ సయీమ్ ఆయుబ్ పాకిస్థాన్ జట్టుకు దూరమయ్యాడు. అతను క్వాలిటీ ప్లేయర్. అయినప్పటికీ.. పాకిస్థాన్ ఏ మాత్రం తక్కువ అంచనా వేయవద్దు. పాకిస్థాన్ జట్టుకు లోతైన బ్యాటింగ్ లైనప్ ఉంది. అంతేకాకుండా గత కొద్ది నెలలుగా పాకిస్థాన్ అద్భుత ప్రదర్శన చేస్తోంది. సౌతాఫ్రికా గడ్డపై మెరుగైన ప్రదర్శన చేసింది. సొంతగడ్డపై ఆ జట్టును ఓడించడం చాలా కష్టం. ఏ జట్టు అయినా సరే తమ దేశంలో ప్రమాదకరంగానే ఉంటాయి. ఒకవేళ పాకిస్థాన్ సెమీస్ చేరితే మాత్రం ఆ జట్టు మరింత ప్రమాదకరంగా మారుతుంది.'అని రవిశాస్త్రి హెచ్చరించాడు. రవి శాస్త్రి వ్యాఖ్యలతో రికీ పాంటింగ్ కూడా ఏకీభవించాడు. పాకిస్థాన్‌ను ఏ మాత్రం లైట్ తీసుకోవద్దని సూచించాడు. 'రవి శాస్త్రి కామెంట్స్‌తో నేను ఏకీభవిస్తున్నాను. సయీబ్ ఆయుబ్ లేని లోటు పాకిస్థాన్ జట్టులో స్పష్టంగా కనిపిస్తోంది. కానీ, బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ సంచలనాలు చేయగల సమర్థులు ఆ జట్టులో ఉన్నారు. పాక్ పేస్ బౌలింగ్‌ను పరిశీలిస్తేనే ఈ విషయం అర్థమవుతోంది. షాహిన్ షా అఫ్రిది, నసీమ్ షా అత్యంత ప్రమాదకరంగా మారారు.ఇటీవల జరిగిన సిరీస్‌ల్లో వారు అద్భుత ప్రదర్శన కనబర్చారు. ఎంతటి బ్యాటింగ్ లైనప్‌నైనా కట్టడి చేయగలరు. బ్యాటింగ్ విషయానికొస్తే.. బాబర్ ఆజామ్, రిజ్వాన్ కీలకం కానున్నారు. ఈ ఇద్దరూ చెలరేగితే పాకిస్థాన్‌కు తిరుగుండదు. సొంతగడ్డపై ఆడుతుండటం పాక్‌కు కలిసొచ్చే అంశం. సొంత అభిమానుల మద్దతు ఉంటుంది. అయితే ఒత్తిడి కూడా ఉంటుంది. తమదైన రోజున ఎంత పెద్ద జట్టునైనా ఓడించే సత్తా పాకిస్థాన్‌కు ఉంది.'అని రికీ పాంటింగ్ పేర్కొన్నాడు.

# విశ్వజి

# బాడీ లోషన్ వాడుతున్నారా? అయితే వీటిని తప్పక గుర్తించుకోండి!



చర్మం పొడిబారడం చాలా మంది ఎదుర్కొనే సమస్య. ఇది ముఖ్యంగా శీతాకాలంలో, తక్కువ తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువగా కనిపిస్తుంది. చర్మం తేమను కోల్పోతే, పొడిదనంతో పాటు, చర్మం అసౌకర్యం గురికావడం వంటి సమస్యలు వస్తాయి. పొడిబారిన చర్మాన్ని మృదువుగా, తేమతో నిండినట్లు ఉంచడానికి బాడీ లోషన్ ఉపయోగించడం చాలా మంచిది. ఇవి చర్మాన్ని తేమగా ఉంచడానికి , పొడిబారడాన్ని నివారించడానికి సహాయపడుతుంది. అయితే, బాడీ లోషన్ రాసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం.

సరైన బాడీ లోషన్ ఎంచుకోండి:
మీ చర్మ రకానికి సరిపోయే బాడీ లోషన్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం. పొడి చర్మం కోసం, మీరు మాయిశ్చరైజింగ్ పదార్థాలు అధికంగా ఉండే బాడీ లోషన్‌ను ఎంచుకోవాలి. జిడ్డుగల చర్మం కోసం, మీరు తేలికపాటి ,జిడ్డు లేని బాడీ లోషన్‌ను ఎంచుకోవాలి. సున్నితమైన చర్మం కోసం, మీరు సువాసన లేని , చర్మంపై సున్నితంగా ఉండే బాడీ లోషన్‌ను ఎంచుకోవాలి.

స్నానం చేసిన వెంటనే రాయండి :
బాడీ లోషన్ రాసే ముందు మీ చర్మాన్ని శుభ్రంగా ఉంచడం ముఖ్యం. మీ చర్మాన్ని శుభ్రం చేయడానికి మీరు తేలికపాటి సబ్బును ఉపయోగించవచ్చు. అంతే కాకుండా స్నానం చేసిన వెంటనే మీ చర్మం ఇంకా తేమగా ఉన్నప్పుడు బాడీ లోషన్ రాయడం ఉత్తమం. ఇది చర్మంలో తేమను నిలుపుకోవడానికి సహాయపడుతుంది.

బాడీ లోషన్‌ను మసాజ్ చేయండి:
బాడీ లోషన్‌ను మీ చర్మానికి మసాజ్ చేయడం వల్ల అది చర్మంలోకి బాగా గ్రహించబడుతుంది. ముఖ్యంగా మోచేతులు , మోకాళ్ళు సాధారణంగా పొడిగా ఉంటాయి. ఈ ప్రాంతాలపై ఎక్కువ శ్రద్ధ వహించడం మరియు ఎక్కువ బాడీ లోషన్ రాయడం ముఖ్యం. రాత్రిపూట బాడీ లోషన్ రాయడం వల్ల మీ చర్మం రోజంతా తేమగా ఉంటుంది.

సన్‌స్క్రీన్ లోషన్: గోరువెచ్చని నీటితో స్నానం చేయండి. వేడి నీరు మీ చర్మం నుండి సహజ నూనెలను తొలగిస్తుంది. దానిని పొడిగా చేస్తుంది. మీ చర్మాన్ని తేమగా ఉంచడానికి పుష్కలంగా నీరు త్రాగండి. పొడిబారిన చర్మానికి కారణమయ్యే కఠినమైన సబ్బులు, ఉత్పత్తులను ఉపయోగించడం మానుకోండి. మీ చర్మాన్ని సూర్యుని నుండి రక్షించండి. పొడిబారిన చర్మం సూర్యకాంతికి త్వరగా రేడియేషన్‌ను గ్రహిస్తుంది. కాబట్టి, సన్‌స్క్రీన్ అప్లై చేయడం చాలా ముఖ్యం.



# కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!

సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు. అన్ని ఇంద్రియాలలోకి కళ్ళు చాలా ముఖ్యమైనవి. మనకు చూపు సరిగా ఉంటేనే ఏ పనైనా చేయగలుగుతాం. అటువంటి కళ్ళ విషయంలో ఎప్పుడూ నిర్లక్ష్యంగా ఉండడం మంచిది కాదు. కళ్ళ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే ఒక్కోసారి చూపుకే ప్రమాదం వస్తుంది. చాలామందికి ఒక్కోసారి చూపు మసక మసకగా కనిపిస్తూ ఉంటుంది. అందుకు ఎన్నో కారణాలు ఉంటాయి. కళ్ళు మసకబారటం వెనుక కారణాలు చూపు మసక సమస్య ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. అసలు ఎందుకు కళ్ళు మసకబారతాయి అంటే.. అనేక కారణాలతో కళ్ళు మసకబారే సమస్య వస్తుంది. కళ్ళల్లో శుక్లాలు ఉన్నా, గ్లోకోమా వంటి సమస్యలతో బాధపడుతున్న, మయోపియా, హైపర్ మెట్రోపియా వంటి కంటి సమస్యల వల్ల కళ్ళు మసకబారుతాయి. అంతేకాదు డయాబెటిస్ బాధితులకు కళ్ళు మసకబారే సమస్య వస్తుంది. డయాబెటిస్ కంటిలోని రక్తనాళాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల కూడా చూపు మసకబారుతుంది. మందులు, ఈ లోపాలతోనూ కళ్ళు మసకబారే సమస్య అంతేకాదు అధిక రక్తపోటు కంటినరాలను దెబ్బతీస్తుంది. దీని వల్ల కూడా చూపు మసకబారుతుంది. ఇక మనం ఉపయోగించే కొన్ని రకాల మందులు కళ్ళు మసకగా కనిపించేలా చేస్తాయి. ఈ సమయంలో వెంటనే డాక్టర్ ను సంప్రదిస్తే మంచిది. అంతేకాదు విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఈ వంటి కొన్ని విటమిన్ల లోపం వల్ల కూడా కళ్ళు మసక బారుతాయి. కంటి చూపు తగ్గటం వెనుక ఈ సమస్యలు కొంతమంది శరీరంలో నీటి శాతం తగ్గడం వల్ల కూడా కళ్ళు మసకగా కనిపిస్తాయి. అందుకే నీళ్లు ఎక్కువగా తాగాలి. కళ్ళ చూపు మందగించటం వెనుక ఇంకా ఎన్నో కారణాలు ఉంటాయి. చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడుతూ ఉంటారు. తగినంత నిద్ర లేకపోవడం వల్ల కూడా కళ్ళు మసకగా కనిపిస్తాయి. స్ట్రోక్ తోనూ కంటి చూపు మందగింపు అందుకే ఎనిమిది గంటలు నిద్రపోవాలని వైద్యులు సూచిస్తారు. ఎవరికైనా స్ట్రోక్ వస్తే కూడా చూపు మసకబారుతుంది స్ట్రోక్ కంటికి రక్తాన్ని సరఫరా చేసే నరాలను దెబ్బతీస్తుంది దీనివల్ల చూపు మసకబారుతుంది ఈ సమస్య ఉంటే వెంటనే వైద్యులను సంప్రదిస్తే మంచి ఫలితం ఉంటుంది.

# డయాబెటిస్ రోగులకు దివ్యౌషధం.. రైస్‌కు బదులు దీనిని తీసుకుంటే రెట్టింపు ప్రయోజనం!



జొన్న సంగటి అనేది దక్షిణ భారతదేశంలో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో ప్రధాన ఆహారంగా ఉపయోగించే ఒక సంప్రదాయ వంటకం. పూర్వం కాలం నుంచి మన పెద్దలు దీనినే ఎక్కువగా తినేవారు. దీనిని రోజూ తీసుకోవడం వల్ల పరిపుష్టిగా ఉండేవారు. జొన్న సంగటిని జొన్న పిండితో తయారు చేస్తారు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ప్రతిరోజూ జొన్న సంగటి తినడం వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు చూద్దాం. పోషక విలువలు జొన్న సంగటిలో అనేక పోషక పదార్థాలు ఉంటాయి, అవి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. జొన్నలలో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, కాల్షియం, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావలసిన శక్తిని అందిస్తాయి. అనేక ఆరోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. జీర్ణక్రియకు మంచిది జొన్న సంగటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు చాలా మంచిది. ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది . మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. ఇది పేగుల కదలికను సులభతరం చేస్తుంది . జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. బరువు నియంత్రణకు సహాయపడుతుంది జొన్న సంగటిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి . ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు నియంత్రణకు చాలా సహాయపడుతుంది. ఫైబర్ కడుపు నిండినట్లు అనిపించేలా చేస్తుంది, దీని వలన ఆహారం ఎక్కువగా తినాలనే కోరిక తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది జొన్న సంగటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా మంచిది. జొన్నలు రక్తంలో చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తాయి, దీని వలన చక్కెర స్థాయి అకస్మాత్తుగా పెరగదు. గుండె ఆరోగ్యానికి మంచిది జొన్న సంగటిలో ఫైబర్ , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది , యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఎముకలను బలపరుస్తుంది జొన్న సంగటిలో కాల్షియం , ఫాస్ఫరస్ పుష్కలంగా ఉంటాయి, ఇవి ఎముకలను బలపరుస్తాయి. ఇది ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడుతుంది. బోలు ఎముకల వ్యాధిని నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది జొన్న సంగటిలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇది శరీరాన్ని వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. %శీబ మీుఎ౯ాశ్రీంశీ ాఱఅఎవ% "కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!" చర్మ ఆరోగ్యానికి మంచిది జొన్న సంగటిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి చర్మ ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. జుట్టు ఆరోగ్యానికి మంచిది జొన్న సంగటిలో ఐరన్ , జింక్ పుష్కలంగా ఉంటాయి, ఇవి జుట్టు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి మరియు జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. అంతే కాకుండా జొన్న సంగటి శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇది శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. కండరాలను బలపరుస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జొన్న సంగటిని ప్రతిరోజూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఇది ఒక సంపూర్ణ ఆహారం, ఇది ఆరోగ్యకరమైన జీవనశైలికి చాలా ముఖ్యమైనది.

# టీలో యాలకులు కలిపి తీసుకుంటున్నారా?

## ఒక్కసారి ఇవి తెలుసుకోండి!

యాలకులను ఆహారంలో జోడించడం వల్ల రుచినే కాదు సువాసనను అందిస్తుంది. భారతీయ వంటకాల్లో వీటి ప్రాధాన్యత ఎక్కువ. ఈ మసాల దినుసును బిర్యానీ, కూరలు, టీ, పానీయాల వరకు అన్నింటిలో ఉపయోగిస్తారు. ముఖ్యంగాటీలో యాలకులు వేసి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. యాలకులు సువాసన, రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: యాలకులు జీర్ణ వ్యవస్థకు చాలా మంచివి. ఇవి జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరచడానికి సహాయపడతాయి, దీని వలన ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ , మలబద్ధకం వంటి సమస్యలను నివారించడానికి యాలకులు సహాయపడతాయి. %ూాశ్రీంశీ =ఝుం% శివరాత్రి నుండి లక్ష్మీదేవికి ఇష్టమైన ఈ రాశుల పంట పండుతుంది! రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాలకులలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి శరీరానికి హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి . వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. గుండె ఆరోగ్యానికి మంచిది: యాలకులు గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి రక్తపోటును తగ్గించడానికి , కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడానికి సహాయపడతాయి. యాలకులు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ఒత్తిడిని తగ్గిస్తుంది: యాలకుల సువాసన చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇది ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. యాలకులు మెదడును శాంతపరచడానికి , మానసిక స్థితిని మెరుగుపరచడానికి కూడా సహాయపడతాయి. !
" నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: యాలకులు నోటి ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి నోటి దుర్వాసనను నివారించడానికి , చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. యాలకులు దంతాల పురుగును నివారించడంలో కూడా సహాయపడతాయి.

# మార్కెట్

# సుజ్లాన్ ఎనర్జీ ఇన్వెస్టర్లకు షాక్..!! బ్రోకరేజీలు అలా..

స్టాక్ మార్కెట్లో పెట్టుబడిదారులు ఎల్లప్పుడూ స్మాల్ క్యాప్, పెన్నీ స్టాక్ కోసం వెతుకుతుంటారు. కొన్ని కంపెనీలకు మంచి భవిష్యత్తు ఉన్నప్పటికీ షేర్ ధర తక్కువలో ఉంటుంటాయి. వీటిని ముందుగా పసిగట్టి క్వాలిటీ షేర్లలో ఇన్వెస్ట్ చేసేవారి సంఖ్య మార్కెట్లో ఎక్కువే. అలాంటి వారి రాడార్‌లో ఉండే షేర్లలో ఒకటి సుజ్లాన్ ఎనర్జీ కంపెనీ కూడా ఉంది. ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో పనిచేస్తూ వేగంగా ఇటీవలి కాలంలో వ్యాపార వృద్ధిని నమోదు చేస్తున్న సుజ్లాన్ ఎనర్జీ కంపెనీ షేర్ల గురించే. రానున్న స్వల్ప కాలంలో కంపెనీ షేర్లు ఒక్కోటి రూ.50 స్థాయికి పతనం అవుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. గడచిన కొన్ని ట్రేడింగ్ సెషన్ల నుంచి కంపెనీ షేర్లు కరెక్షన్ మోడ్‌లో ఉండటం దీనికి కారణంగా తెలుస్తోంది. జనవరి నెలాఖరు నుంచి కంపెనీ షేర్లు దాదాపు 7.4 శాతం క్షీణతను చూశాయి. వాస్తవానికి జనవరి 31, 2025న సుజ్లాన్ స్టాక్ ఒక్కోటి రూ.58.15 వద్ద ట్రేడింగ్ ముగించిన సంగతి తెలిసిందే. ఒక్కో షేరుపై రూ.150 డివిడెండ్, లాభం పొందండిలా..!" గడచిన ఆరు నెలలుగా కంపెనీ షేర్ల పనితీరును పరిశీలిస్తే దాదాపు 30 శాతం పతనాన్ని చూశాయి. అలాగే 2025లో కంపెనీ షేర్లు 18 శాతం పతనంతో కొనసాగుతున్నాయి. నేడు మధ్యాహ్నం 2.52 గంటల సమయంలో కంపెనీ షేర్లు బీఎస్ఈలో ఒక్కోటి రూ.53.69 వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో కంపెనీ షేర్ల 52 వారాల గరిష్ఠ ధరను పరిశీలిస్తే రూ.86.04గా ఉంది. ఈ క్రమంలో నేడు కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.73,167 కోట్ల వద్ద కొనసాగుతోంది. ఇదే క్రమంలో టెక్నికల్స్ పరిశీలిస్తే అన్ని మూవింగ్ యావరేజ్ కింద ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. స్టాక్ బాక్స్ టెక్నికల్ అనలిస్ట్ కుషాల్ గాంధీ ప్రకారం కంపెనీ షేర్లు దాని గరిష్ఠమైన రూ.85.85 నుంచి దాదాపు 44 శాతం క్షీణతను చూసింది. ఇది 2024 మార్చి ధర కంటే 142 శాతం అధికం కావటం గమనార్హం. అలాగే సెబీ రిజిస్టర్డ్ అనలిస్ట్ రామచంద్రన్ ప్రకారం స్టాక్ రూ.52 స్థాయి కిందకు పడిపోతే రూ.47.8 రేటుకు చేసుకోవచ్చని చెప్పారు. అలాగే మోర్గన్ స్టాన్లీ కంపెనీ షేర్లకు ఓవర్ వెయిట్ రేటింగ్ అందిస్తూ భవిష్యత్తులో స్టాక్ ధర ఒక్కోటి రూ.71 స్థాయికి పెరగవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. అలాగే జేఎం ఫైనాన్షియల్ కంపెనీ షేర్లకు బై రేటింగ్ అందిస్తూ టార్గెట్ ధరను రూ.80 వద్ద ఉంచింది.

# కొంపముంచిన సిబిల్ స్కోర్.. దెబ్బకి పెళ్లి క్యాన్సల్.. ఎంతపని చేసిందయ్యా..!




పెళ్లిళ్లలో కొన్ని సందర్భాల్లో గొడవలు సహజం. ఈ గొడవలకు రకరకాల కారణాలు కూడా మనం వింటుంటాం. పెళ్లి జరుగుతున్న సమయంలో ఎదో ఒక చిన్న కారణంగా పెళ్లిళ్లు ఆగిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇలాంటి ఘటనే ఒకటి తాజాగా వైరల్ అవుతుంది. ఏంటంటే మహారాష్ట్రలోని ముర్తిజాపూర్‌లో ఒక వధువు కుటుంబం కూతురి వివాహాన్ని రద్దు చేసుకుంది. ఇందుకు జాతక కాలవకనో లేదా గొడవల కారణంగానో కాదు, వరుడి సిబిల్ (%జ×దీ×ూ%) స్కోరు తక్కువగా ఉండటం వల్ల. అవును, మీరు విన్నది నిజమే ఫైనాన్షియల్ క్రెడిబిలిటీ పెళ్ళికి ఒక అడ్డంకిగా మారింది. అసలు విషయం ఏంటంటే పెళ్ళికి అన్ని సంప్రదింపులు దాదాపుగా ముగిశాయి,. సాధారణ పద్ధతులు, అంగీకారాలు తర్వాత రెండు కుటుంబాలు సరే అని అనుకున్నాయి. కానీ పెళ్లి దగ్గరికి వచ్చేసరికి వధువు మామ ఎవరు కూడా ఊహించని డిమాండ్ చేశాడు. అతను వరుడి స్కోర్‌ను చెక్ చేయాలని పట్టుబట్టాడు. దింతో తరువాత జరిగింది అందరినీ ఆశ్చర్యపరిచింది. స్టార్ట్ షాపింగ్.." పెళ్లికొడుకుకి చాల లోన్స్ తీసుకున్నాడని, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నాడని వెల్లడైంది. దింతో కూతురు భవిష్యత్తు గురించి ఆందోళన చెంది ఏమాత్రం లెట్ చేయకుండా వధువు కుటుంబం పెళ్లి క్యాన్సల్ చేసింది. అయితే "అప్పుల్లో మునిగిపోయిన అబ్బాయిని ఎందుకు పెళ్లి చేసుకోవాలి?" అని వధువు మామ వాదించాడని తెలుస్తోంది. మిగిలిన కుటుంబ సభ్యులు కూడా అతనికి సపోర్ట్ ఇవ్వడంతో పెళ్లి అక్కడితో ఆగిపోయింది. సాంప్రదాయం ప్రకారం జాతక కలవక పోవడం లేదా కుటుంబ వంశ చరిత్ర వంటి అంశాలు పెద్దలు కుదిర్చిన పెళ్లిళ్లలో కీలక పాత్ర పోషిస్తాయి. కానీ ఈ ఘటన తర్వాత ఆర్థికంగా అబ్బాయి ఎలా ఉన్నాడు అనే అంశం ఇప్పుడు కొత్తగా కనిపిస్తోంది. దీని బట్టి ఒక విషయం స్పష్టమైంది ఏంటంటే మీ క్రెడిట్ స్కోరు తక్కువగా ఉంటే బ్యాంకులు మిమ్మల్ని రిజెక్ట్ చేయడమే కాదు అంతకంటే ఎక్కువ పరిణామాలే ఉండవచ్చు. స్కోరు ట్రాన్స్‌యూనియన్ సిబిఐఎల్ జారీ చేస్తుంది, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) సిబిఐఎల్ స్కోరుని నిర్వహిస్తుంది. బ్యాంకులు లోన్స్ ఆమోదించే ముందు లేదా క్రెడిట్ అందించే ముందు ఒక వ్యక్తి రిస్క్‌ను అంచనా వేయడానికి ఈ స్కోర్‌ను ఉపయోగిస్తారు. 750 కంటే ఎక్కువ స్కోరు సాధారణంగా లోన్ అప్రూవల్ ఈజీ చేస్తుంది. క్రెడిట్ స్కోరు తక్కువగా ఉంది అంటే లోన్ రిజెక్షన్ లేదా లోన్ వడ్డీ ఎక్కువగా ఉండొచ్చు.

## విప్రో సాఫ్ట్‌వేర్ డెవలపర్ జాబ్స్.. ఓపెనింగ్ పడి గంటైంది, వెంటనే అప్లై చేసేయండి!

ఒకపక్క ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ ట్రైనీలను ఇంటికి పంపించిన వార్త దేశవ్యాప్తంగా ఆందోళనలు రేకెత్తిస్తున్న వేళ మరోపక్క కొత్త ఉద్యోగాల కోసం వేటాడుతున్న రెండు తెలుగు రాష్ట్రాల టెక్కీలకు శుభవార్త ఒకటి వచ్చేసింది. మన నగరంలోనే టెక్ ఉద్యోగం సంపాదించాలని భావిస్తున్న టెక్కీలకు ఇప్పుడు మంచి ఆఫర్ ఉంది. టెక్ దిగ్గజం విప్రో తన లింక్డిన్ ఖాతాలో పంచుకున్న వివరాలను పరిశీలిస్తే సాఫ్ట్‌వేర్ డెవలపర్ రోల్ కోసం ఓపెనింగ్ గురించి పంచుకుంది. దీని కింద ఉద్యోగి క్లయింట్ వైపు మోహరించాల్సిన ఆపరేటింగ్ సిస్టమ్‌లు లేదా అప్లికేషన్‌ల కోసం సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లను రూపొందించాల్సి ఉంటుంది. అలాగే వాటి టెస్టింగ్, మెయింటెనెన్స్ అందిస్తూ 100 శాతం నాణ్యతను పనిలో అందించాల్సి ఉంటుందని వెల్లడించింది. క్లయింట్లకు ఎదురయ్యే సమస్యలను అర్థం చేసుకోవటం వాటిని పరిష్కరించటం ముఖ్యమైన అంశంగా ఉంది. సమస్యలను మూలాల స్థాయికి పరిశీలించి వాటిని సాల్వ్ చేయాల్సి ఉంటుందని కంపెనీ పేర్కొంది. "బెంగళూరికి బ్యాడ్ డేస్.. ఆ విషయం బయటపెట్టిన టెక్కీ.. తెలుగు టెక్కీస్ బీ అలర్ట్.." అలాగే క్లయింట్ల సమస్యలకు అనుగుణంగా సులువైన పరిష్కారాలను అందించాలని కంపెనీ పేర్కొంది. ఈ క్రమంలో ఇతర ఫంక్షనల్ టీమ్స్ తో కలిసి పనిచేయాల్సి ఉంటుందని కంపెనీ వెల్లడించింది. ఈ క్రమంలో కంపెనీ కోడింగ్, సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ చేపట్టాల్సి ఉంటుందని కంపెనీ పేర్కొంది. పనిలో ముఖ్యంగా ఎలాంటి బగ్ల్ లేకుండా టెస్టింగ్ ఫెయిల్యూర్ లేకుండా చూసుకోవాలని కంపెనీ పేర్కొంది. అలాగే కోడ్స్ ప్రాజెక్టు నిబంధనలు అతిక్రమించ కుండా ఉండేలా చూసుకోవాలని కంపెనీ పేర్కొంది.

# పవన్ కల్యాణ్ పనితీరుతో అధికారుల్లో ఆశ్చర్యం

### కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రాభివృద్ధి

### జగన్ 2.0పై మాట్లాడటం దండగ : జనసేన నేత సామినేని ఉదయభాను



అమరావతి : జగన్ 2.0పై మాట్లాడటం ఒట్టి దండగ అని జనసేన నేత సామినేని ఉదయభాను మాట్లాడారు. జగన్ 2.0 వ్యాఖ్యలపై తాము స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల16న జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశం జరుగుతుందని తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే జనసేన విస్తృత స్థాయి సమావేశానికి అన్ని ప్రాంతాల నుంచి కార్యకర్తలు వస్తారని చెప్పుకొచ్చారు. ఈ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం జనసేన నేతలు సామినేని ఉదయభాను, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, అక్కల గాంధీ ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి ఈనెల 16వ తేదీన సమావేశంలో పాల్గొంటారన్నారు. నాగబాబు, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌లు ఈ సమావేశానికి అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ప్లీనరీ సమావేశంలో తీసుకునే నిర్ణయాలను తరువాత తాము ఆచరిస్తామన్నారు. ఈ సంసదర్భంగా సామినేని ఉదయభాను మీడియాతో మాట్లాడారు. పంచాయతీ రాజ్ శాఖ పని తీరు ద్వారా దేశంలోనే ఏపీకి గుర్తింపు తెచ్చిన ఘనత పవన్ కల్యాణ్‌దని తెలిపారు. చంద్రబాబు సహకారంతో గతంలో ఎవరూ చేయని విధంగా పనులు చేసి చూపారని అన్నారు. సర్పంచ్‌లకు నిధులు ఇచ్చి వారికి ఒక గౌరవం తెచ్చారన్నారు. గత జగన్ ప్రభుత్వంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలను పట్టించుకోలేదని చెప్పారు. ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టి వారం వారం నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. నేడు సర్పంచ్‌లు అందరూ పవన్ పని తీరుకు అభినందనలు చెబుతున్నారని తెలిపారు. పవన్ కల్యాణ్ సారథ్యంలో జనసేనను ప్రజలకు మరింత చేరువ చేస్తామని అన్నారు.చాలామంది వైసీపీ నాయకులు జనసేనలోకి చేరేందుకు వస్తున్నారని తెలిపారు. తనకు ఉన్న అనుభవం, పరిచయాల ద్వారా పార్టీని బలోపేతం చేస్తామన్నారు. తన మీద పవన్ కల్యాణ్ పెట్టిన నమ్మకం నిలబెట్టేలా పని చేస్తానని చెప్పారు. కూటమి పార్టీల నేతల మధ్య ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఇద్దరు కలిసి రాష్ట్రం కోసం పని చేస్తున్నారన్నారు. కార్యకర్తల మధ్య అక్కడక్కడ అభిప్రాయ బేధాలు ఉంటే సరి చేస్తామని తెలిపారు. వైసీపీ నుంచి చాలామంది జనసేనలోకి వస్తాం అంటున్నారని చెప్పారు. ఆయా నియోజకవర్గ నాయకులతో మాట్లాడి చేరికపై నిర్ణయం తీసుకుంటామన్నారు. పవన్ కల్యాణ్ చాలా కీలకమైన శాఖలకు మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు, అనుమతులు రావాల్సిన అంశాలు ఉంటాయన్నారు. అటువంటి కారణాల వల్ల కీలక ఫైల్స్ కొంత ఆలస్యం కావడం సహజమని చెప్పుకొచ్చారు. పవన్ పని తీరును చూసి అధికారులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఆనాడు ప్రజారాజ్యం కోసం పని చేసిన వారు చాలామంది జనసేనలోకి వచ్చారని గుర్తుచేశారు. చిరంజీవి ఒక వేడుకలో మాట్లాడిన మాటలను వక్రీకరణ చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఒకే ఆలోచనతో ప్రజలకు మంచి చేయాలని ముందుకు సాగుతున్నారన్నారు. కిరణ్ రాయల్ వ్యవహారంపై తమ పార్టీ పరంగా విచారణ జరుగుతుందన్నారు. ఆయనపై వచ్చిన అభియోగాలపై విచారణలో వాస్తవాలు తెలుస్తాయని చెప్పారు. తనకు తెలిసి కిరణ్ రాయల్‌పై కుట్రతోనే ఈ అభియోగాలు మోపారన్నారు. త్వరలోనే అన్ని విషయాలు ప్రజలకు తెలుస్తాయని సామినేని ఉదయభాను పేర్కొన్నారు.

## అర్చకులు రంగరాజన్‌పై దాడి ఎంతో కలిచివేసింది : పవన్ కల్యాణ్

అమరావతి : చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దురదృష్టకరమైన ఘటన ఇదని... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా– ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు, పోరాటం చేస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని చెప్పారు. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ తనకు అందించారని తెలిపారు. "టెంపుల్ మూమెంట్ " అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో రంగరాజన్ తెలిపారని అన్నారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారని చెప్పారు. రంగరాజన్‌పై చోటు చేసుకున్న దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలని అన్నారు. చిలుకూరు వెళ్లి రంగరాజన్‌ని పరామర్శించి, అండగా ఉండాలని జనసేన పార్టీ తెలంగాణ విభాగానికి ఆదేశించారు. ఈ మేరకు రంగరాజన్‌కు భరోసా ఇవ్వాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## తిరుపతి లడ్డూ ఆరోపణలతో ఇరుక్కున్న బాబు

### బయట పడేందుకు నానా తంటాలు: అంబటి

గుంటూరు : తిరుమల లడ్డూపై ఆరోపణలు చేసి చంద్రబాబు ఇరుక్కుపోయారని వైఎస్సార్సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఈ విషయమై సోమవారం అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు.'తిరుపతి లడ్డూ వ్యవహారం నుంచి బయటపడడానికి బాబు ప్రయ యత్నిస్తున్నారు. రాజకీయంగా లబ్ధి పొందడానికే చంద్రబాబు తిరుపతి లడ్డూపై ఆరోపణలు చేశారు. లడ్డూలో జంతువుల కొవ్వు ఉందని అబద్ధం చెప్పారు. తిరుమల లడ్డూకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది. తిరుమల లడ్డూల తయారీకి నెయ్యి సరఫరాకు ఒక పద్ధతి ఉంది. ఏఆర్ డెయిరీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాకే నెయ్యి సరఫరా ప్రారంభించారు. టెస్టుల్లో ఫెయిలైన ట్యాంకర్లను వెనక్కి పంపుతారు. వైఎస్ జగన్‌హయాంలోనూ ట్యాంకర్లను వెనక్కి పంపారు. దైవాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు రాజకీయంగా లబ్ధి పొందాలనుకున్నారని అంబటి రాంబాబు అన్నారు. చంద్రబాబు నాయుడు అబద్దాలకు అంతులేకుండా పోయిందని వైసిపి మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. కూటమి సర్కార్ పై మంత్రి రాంబాబు మండిపడ్డారు. అబద్దాలు, మోసాలతో కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు చేశారు. జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కారు కూతలు కూస్తున్నారని, 9 నెలల్లో చంద్రబాబు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శలు గుప్పించారు. ఇప్పుడు ఎవరి కాలర్ పట్టుకోవాలి, ఎవరి మెడ పట్టుకోవాలని ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు పడుతున్నాయా? ఉద్యోగాలు ఇస్తామని చెప్పి? ఉన్న ఉద్యోగాలను పీకేస్తున్నారని బాధను వ్యక్తం చేశారు.

## సీఐడీ అధికారుల ఎదుట గైర్హాజరైన రాంగోపాల్ వర్మ

### సినిమా ప్రమోషనల్ వల్ల రాలేకపోతున్నానని వివరణ

అమరావతి : గుంటూరు సీఐడీ అధికారుల ఎదుట విచారణకు డైరెక్టర్ రాంగోపాల్ వర్మ గైర్హాజరయ్యారు. సోమవారం విచారణకు రావాల్సిందిగా ఆర్జీవీకి సీఐడీ నోటీసులు ఇచ్చింది. అయితే తాను సినిమా ప్రమోషన్‌లో ఉన్నందున విచారణకు రాలేనని నిన్ననే సీఐడీకి సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో సోమవారం ఆర్జీవీ తరపున అతని న్యాయవాది నాని బాబు గుంటూరు సీఐడీ కార్యాలయానికి వచ్చారు. ఎనిమిది వారాల పాటు విచారణకు హాజరుకాలేరని.. ఎనిమిది వారాల పాటు సమయం ఇవ్వాలని లిఖిత పూర్వకంగా సీఐడీ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. అయితే ఈ నోటీసులపై సీఐడీ అధికారులు ఎలా స్పందిస్తారనే ఆసక్తి నెలకొంది. కమ్మ రాజ్యంలో కడప రెడ్లు సినిమాపై సీఐడీకి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. తమ మనోభావాలు దెబ్బతినేలా సినిమా ఉందని ఆర్జీవీపై ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికే ప్రకాశం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఆర్జీవీ విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు సీఐడీ కూడా ఆర్జీవీని విచారించాలని నిర్ణయించింది. అయితే సీఐడీ విచారణకు దర్శకుడు గైర్హాజరవడంతో తదుపరి కార్యచరణ ఎలా ఉండబోతుంది అనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. సోమవారం సీఐడీ అధికారులు విచారణ కోసం డైరెక్టర్ రాంగోపాల్ వర్మను గుంటూరు సీఐడీ కార్యాలయానికి రమ్మన్నారని.. విచారణ హాజరుకావడానికి కొంత టైం అడిగామని న్యాయవాది నానిబాబు తెలిపారు. దానికి సంబంధించిన వినతి పత్రాన్ని అధికారులకు అందించామన్నారు. సీఐడీ విచారణకు హాజరుకావడానికి రాంగోపాల్ వర్మ 8 వారాలు టైం అడిగారని ఆర్జీవీ అడ్వకేట్ నానిబాబు వెల్లడించారు. కాగా.. ఇటీవల ఒంగోలు సీఐ ముందు ఆర్జీవీ విచారణకు హాజరైన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫోటోలు మార్ఫింగ్ చేసి రాంగోపాల్ వర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై గత ఏడాది నవంబర్ 10న వర్మపై మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నవంబర్ 19, 25 తేదీల్లో రెండు సార్లు నోటీసులు ఇచ్చినా ఆయన విచారణకు హాజరుకాలేదు. పోలీస్ విచారణకు హాజరుకాకుండా కొద్ది రోజులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయితే ఈ కేసులో పోలీసులు అరెస్ట్ చేయకుండా ఉండేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించి ముందస్తు బెయిల్ పొందారు ఆర్జీవీ. ఈనెల 4న విచారణకు రావాలని పోలీసులు మరోసారి నోటీసులు ఇవ్వగా.. ఈనెల 7న విచారణకు హాజరయ్యారు రాంగోపాల్ వర్మ. దాదాపు 12 గంటల పాటు ఆర్జీవీ విచారణ కొనసాగింది.

## మరోమారు ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

### రాజేంద్రనగర్‌లో రెండు హోటళ్లలో అపరిశుభ్రత కాలం చెల్లిన పదార్థాలతో వంటకాలు

హైదరాబాద్ : వివిధ రకాల వంటకాలకు బ్రాండ్ అయిన హైదరాబాద్‌లో రోజు రోజుకు ఆహార కల్తీ ఘటనలు పెరిగిపోతున్నాయి. నిత్యం ఏదో ఒక చోట ఫుడ్ కల్తీ ఘటనలు వెలుగు చూస్తున్నాయి. బిర్యానీలో బల్లి.. సాంబార్‌లో బొద్దింక వంటి వార్తలు నిత్యం వినిపిస్తున్నాయి. ధనార్జనే లక్ష్యంగా కొందరు హోటళ్ల నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కుళ్లిన కూరగాయలు.. ఎకాలంచెల్లిన పదార్థాలతో వంటలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో బయట ఫుడ్ తినాలంటేనే నగరవాసులు జంకే పరిస్థితి తలెత్తింది. ఆహార కల్తీ ఘటనలు రోజు రోజుకు పెరిగిపోతుండటం తో ఫుడ్ సేఫ్టీ అధికారులు దూకుడు పెంచారు. నగరంలో నిత్యం ఏదో ఒక చోట తనిఖీలు చేయడంతో పాటు.. కస్టమర్ల నుంచి ఫిర్యాదు వచ్చిన వెంటనే అక్కడి వెళ్లి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం హైదరాబాద్ సిటీలోని పలు ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు చేశారు. రాజేంద్ర నగర్‌లోని ది ఫోర్ట్, డెలిష్ బై హోమ్స్ కిచెన్ రెస్టారెంట్?లో అధికారులు చెక్ చేశారు. తనిఖీల్లో భాగంగా.. రెండు హోటల్స్ ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించట్లేదని అధికారులు గుర్తించారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు.. కుళ్లిపోయిన కూరగాయలు వాడుతున్నట్లు గుర్తించి హోటల్ నిర్వాహకులపై అధికారులు మండిపడ్డారు. ఏకంగా కిచెన్‌లో బొద్దింకలు తిరుగుతుండటంతో చూసిన అధికారులు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెస్టారెంట్లో గడువు ముగిసిన ఫుడ్ ఇన్గ్రీడియంట్స్ వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు వాటిని సీజ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడంతో రెస్టారెంట్ నిర్వాహకులకు ఫుడ్ సేఫ్టీ అధికారులు నోటీసులిచ్చారు. ఇకపై ఇలాంటి మళ్లీ పునరావృతం అయితే సీరియస్ యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు. ఫుడ్ కల్తీ చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడొద్దని వార్నింగ్ ఇచ్చారు ఫుడ్ సేఫ్టీ అధికారులు.

# అసెంబ్లీకి ముందే ఎమ్మెల్యేలకు శిక్షణ

### కొత్తగా ఎన్నికైన వారి కోసం అవగాహన శిక్షణ కార్యక్రామానికి లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా రాక

### అసెంబ్లీ రూల్స్ గురించి జగన్ తెలుసుకుంటే మంచిది

### ఢిల్లీలో మీడియాకు వివరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని.. వాటికి హాజరు కావాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను కోరామని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని ఎపి స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు తెలిపారు. సోమవారం న్యూఢిల్లీలో ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుతో కలిసి స్పీకర్ అయ్యన్నపాత్రుడు విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యవహార శైలీపై ఈ సందర్భంగా స్పందించారు. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని తాము నిర్ణయించామన్నారు. అయితే ఈ లోపే ఎమ్మెల్యేలకు విజయవాడలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 174 మందిలో 84 మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై... అసెంబ్లీలో అడుగు పెట్టారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారందరికీ చట్ట సభల్లో ఎలా వ్యవహరించాలనే అంశంపై శిక్షణ ఇస్తే బావుంటుందని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు తాము వివరించామని చెప్పారు. వీటిని రెండు రోజుల పాటు.. అంటే ఫిబ్రవరి 22, 23వ తేదీల్లో నిర్వహిస్తామన్నారు. వీటికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాతోపాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుని ఆహ్వానించామని వారు వెల్లడించారు. అసెంబ్లీకి హాజరుకావాలంటూ తాను స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో ఆయనకు సూచించానని చెప్పారు. కానీ ఆయన అసెంబ్లీకి రాకుండా.. తన ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడుతోన్నారన్నారు. అంతేకాదు.. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడికి ప్రసంగించడానికి ఎంత సమయం ఇస్తున్నారో.. తనకు అంత సమయం ఇవ్వాలని వైఎస్ జగన్ అంటున్నారని ఇదేమి విచిత్రమంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యంగ్యంగా ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం 61 రోజులు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు జరిగాయన్నారు. ఏడాదికి కనీసం..75 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని తాము భావిస్తున్నామన్నారు. అప్పుడే శాసన సభ్యులు.. అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే తాము తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో.. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్.. హైదరాబాద్ నగర శివారులోని గండిపేట వద్ద 7 రోజుల పాటు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించారని ఈ సందర్భంగా స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు గుర్తు చేసుకున్నారు. మరోవైపు.. గత అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు విచక్షణ రహితంగా మాట్లాడారు. అంతేకాదు వివిధ సభలు, సమావేశాల్లో సైతం వారు పరుష పదాలను తరచూ వినియోగించేవారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై.. శాసన సభ, శాసన మండలిలో అడుగు పెట్టేవారు.. ఎంత హుందాగా ఉండాలి, ప్రజా సమస్యలపై సభలో ఏ విధంగా స్పందించాలి తదితర అంశాలను ఈ శిక్షణ తరగతుల్లో వివరించనున్నారు. జగన్ అసెంబ్లీకి రాకుండా ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడితే.. ప్రభుత్వం, మంత్రులు అసెంబ్లీలో సమాధానం చెప్పాలని వైకాపా నేతలు అనడం వింతగా ఉందని అయ్యన్నపాత్రుడు అన్నారు. భారతదేశంలో ఎక్కడైనా ఇలాంటిది ఉందా? చట్టాలపై అవగాహన ఉండే మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు ఇచ్చినంత సమయమే తనకూ కావాలని జగన్ అడుగుతున్నారన్న ఆయన.. ఏ రూల్ ప్రకారం ఇవ్వాలి? ఎందుకు ఇవ్వాలని నిలదీశారు. 'జగన్ ప్రతిపక్ష నేత కాదు. ఆ హోదాకు తగిన సంఖ్యా బలం వైకాపాకు లేదనేది జగమెరిగిన సత్యం. కానీ, అది జగన్‌కు తెలియకపోవడమే బాధాకరం. చట్టాలు, రూల్స్ జగన్ తెలుసుకోవాలి. చట్టాలు, నిబంధనలు మార్చి జగన్‌కు సమయం ఇవ్వలేం కదా!' అని చురకలంటించారు. 'అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవచ్చు. ఫలానా కారణం వల్ల సభకు రాలేకపోతున్నానని స్పీకర్‌కు లేఖ ఇవ్వాల్సి ఉంటుంది. సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారు. సభకు రాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుంది. వైకాపాలో మిగతా ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం జగన్ ఇవ్వాలి. వారి వారి నియోజకవర్గాల సమస్యలను చెప్పుకొనే అవకాశం కల్పించాలి. సభకు వచ్చి సమస్యలపై మాట్లాడాలని జగన్, వైకాపా ఎమ్మెల్యేలను కోరుతున్నా. అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదు' అని స్పష్టం చేశారు. ఇక గత ఎన్నికల్లో వైసీపీలో కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే విజయం సాధించారు. అయితే తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించాలంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్..స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లేఖ రాశారు. ఎమ్మెల్యేల సంఖ్య బలం లేకుంటే.. ఆ హోదా కేటాయించడం కుదరదని స్పష్టం చేశారు. ఈనేపథ్యంలో తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ ఏపీ హైకోర్టును వైఎస్ జగన్ ఆశ్రయించారు. ఇటువంటి పరిస్థితుల్లో వైఎస్ జగన్‌తోపాటు మిగిలిన 10 మంది ఆ పార్టీ ఎమ్మెల్యేలు.. ఈ శిక్షణ తరగతులకు హాజరవుతారా? లేదా అనేది మరికొద్ది రోజుల్లో స్పష్టమయ్యే అవకాశముంది.

## పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ ట్వీట్

### ధన్యవాదాలు తెలిపిన పవన్‌కల్యాణ్

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల వైరల్ ఫీవర్‌తో ఇబ్బంది పడుతున్నారు. అయితే పవన్ త్వరగా కోలుకోవాలని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ సోషల్ మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. అయితే దీనిపై స్పందిస్తూ పవన్ కల్యాణ్ రీ ట్వీట్ చేశారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్‌కు పవన్ కల్యాణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "మీరు నాపై చూపిన సానుభూతి, విషెస్, మీ మాటలు నాకు అపారమైన శక్తినిచ్చాయి" అని పవన్ కల్యాణ్ రీ ట్వీట్ చేశారు. కాగా ఇటీవల పవన్ కల్యాణ్ అనారోగ్యానికి గురయ్యారు. ఆయన వైరల్ ఫీవర్‌తోపాటు స్పాండిలైటిస్‌తో బాధపడుతున్నారు. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం పవన్ విశ్రాంతి తీసుకుంటున్నారు. కొన్ని రోజుల క్రితం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశానికి కూడా పవన్ కల్యాణ్ హాజరు కాలేదని సమాచారం. పవన్ అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న జనసైనికులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నారు.

## కల్తీ నెయ్యిపై దూకుడు పెంచిన సీట్‌బృందం

### మరో కొందరి అరెస్టుకు రంగం సిద్ధం

అమరావతి : తిరుమల లడ్డు తయారీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో సిట్ బృందం దూకుడు పెంచింది. మరికొందరు కీలక వ్యక్తుల ప్రమేయంపై సీబీఐ ఆధ్వర్యంలోని సీట్ టీమ్ ఆరా తీస్తోంది. గత రాత్రి అరెస్ట్ చేసిన నలుగురు నిందితులను తమ కస్టడీకి ఇవ్వాలని తిరుపతి కోర్ట్‌లో సిట్ టీం పిటిషన్లు దాఖలు చేసింది. బోలె బాబా డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డెయిరీ సీఈఓ అపూర్వ విజయకాంత్ చావ్లా, ఏఆర్ డెయిరీ ఎండీరాజు రాజశేఖరన్‌లను సిట్ అరెస్ట్ చేసింది. ఈ నలుగురిని 10 రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ ఆధ్వర్యంలోని సీట్ టీమ్ కోరింది. తదనంతర దర్యాప్తులో ఎటువంటి ప్రణాళికతో ముందుకు వెళ్ళాలి అనే అంశంపై సీట్ బృందం సమావేశమైంది. దర్యాప్తులో కీలక ఆధారాలు లభించడంతో త్వరలో మరిన్ని అరెస్ట్‌లు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సీబీఐ బాస్ అనుమతి తీసుకున్న వెంటనే రేపో మాపో మరికొంతమంది కీలక వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఏఆర్ డెయిరీకి కాంట్రాక్ట్ ఇప్పించడం వెనుక ఉన్న వ్యక్తులు సమాచారాన్ని సిట్ బృందం తెలుసుకుంది. టీటీడీ గత పాలకవర్గంలోని కీలక వ్యక్తులు ఒకరిద్దరు ఏఆర్ డెయిరీ పేరు సిఫార్సు చేశారని సీట్‌కు కీలక సమాచారం అందింది.

## శ్రీవారి సేవలో చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

తిరుమల : ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ సోమవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగ నాయకులు మండపం వద్ద ఆయనకు పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డీఎల్వో శ్రీ వరప్రసాదరావు, డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, పేష్కార్ శ్రీ రామకఅష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నమ్మించి యువతిపై లైంగిక దాడి చేసిన ఆటోడ్రైవర్

హైదరాబాద్ : పెండ్లికి సాయం చేస్తానని నమ్మించి యువతిపై ఓ డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకివెళితే.. జూబ్లిహిల్స్‌లోని ఓ బంగ్లాలో వాచ్‌మెన్ అతని కూతురు (19) ఉంటున్నారు. ఈ క్రమంలోనే అదే బంగ్లాలో డ్రైవర్‌గా పనిచేస్తున్న శివ నరసింహ అనే వ్యక్తి వాచ్ మెన్ కూతురి పెండ్లికి సాయం చేస్తానని నమ్మించాడు. ఈ క్రమంలోనే నిన్న రాత్రి యువతి ఒంటరిగా ఉండటం చూసి ఆమె గదిలోకి వచ్చాడు. పెండ్లి టాపిక్ తీసి ఆమెను ఏమార్చి బలవంతం చేశాడు. యువతి ప్రతిఘటించడంతో దిండుతో నోరు నొక్కేసి యువతిపై డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తమకు న్యాయం చేయాలంటూ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శివ నరసింహపై లైంగికదాడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## కిరణ్‌రాయ్‌పై ఫిర్యాదు చేసిన లక్ష్మి అరెస్ట్

### ఓ కేసులో రాజస్తాన్ పోలీసుల రాక

తిరుపతి : జనసేన ఇన్‌ఛార్జ్ కిరణ్ రాయల్‌పై ఆరోపణలు చేసిన లక్ష్మి అరెస్ట్ అయ్యారు. కిరణ్ రాయల్ విషయంలో తనకు న్యాయం చేయాలని గత కొద్దిరోజులుగా బాధితురాలు లక్ష్మి న్యాయ పోరాటం చేస్తున్నారు. ఈ తరుణంలో సోమవారం లక్ష్మి మీడియా సమావేశం పెట్టారు. కిరణ్ రాయల్ ఆగడాల్ని ఆధారాలతో సహా బహిర్గతం చేశారు. అయితే, ప్రెస్‌మీట్ జరుగుతున్న సమయంలో రాజస్థాన్ పోలీసులు రంగ ప్రవేశం చేశారు. చెక్‌బౌన్స్ కేసంటూ లక్ష్మిని అరెస్ట్ చేశారు. ఆమెపై గతంలో కేసులు ఉన్నాయని, తప్పించుకు తిరుగుతున్నారని పోలీసులు అన్నారు. టీవీల్లో చూసి అమెను అరెస్ట్ చేశామని రాజస్థాన్ పోలీసులు తెలిపారు. అయితే కిరణ్ రాయల్ కోసం కూటమి నేతలు చక్రం తిప్పినట్లు అనుమానాలు తలెత్తుతున్నాయి. ఢిల్లీ నుంచి ఆదేశాలు రావడంతో కిరణ్ రాయల్‌ను కాపాడేందుకు లక్ష్మిని అరెస్ట్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



## నవంబర్ నుంచి దేవం-2 షూటింగ్ ప్రారంభం

ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' భారీ అంచనాల మధ్య వచ్చి బాక్సాఫీస్ దండయాత్ర చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, 'దేవర పార్ట్-2' స్క్రిప్ట్ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. స్క్రీన్ ప్లే, కీలక సన్నివేశాలను ఆసక్తికరంగా మలిచేందుకు డైరెక్టర్ కొరటాల శివ, తన టీమ్‌తో గత కొన్ని వారాలుగా వర్క్ చేస్తున్నారు. అయితే ఈ ఏడాది నవంబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇంకా అధికారిక అప్‌డేట్ రానప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఈ వార్త వైరల్‌గా మారింది. కాగా ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్‌అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు. అలాగే, ఈ చిత్రంలో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, అజయ్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. తాజాగా 'వార్-2' షూటింగ్ పూర్తిచేసుకున్న ఎన్టీఆర్, ప్రస్తుతం ప్రశాంత్ నీల్‌తో చేసే సినిమాపై దృష్టి పెట్టారు.



## అభిమానం వేరే..
### వ్యక్తిగతం వేరు : చిరంజీవి

విశ్వక్ సేన్ నటించిన 'లైలా' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా వచ్చిన చిరంజీవి పుష్ప-2పై కీలక వ్యాఖ్యలు చేశారు. దీనిపై చిరంజీవి మాట్లాడుతూ..అభిమానం వేరు, వ్యక్తిగతం వేరు. ఓ వ్యక్తి మన మనిషి కాదని, దూరం పెట్టడం సరి కాదని చిరంజీవి వ్యాఖ్యానించారు.ఇండస్ట్రీలో హీరోలంతా ఒకటే అని, ఇండస్ట్రీలో అందరూ ఒకటే అని మేసేజ్‌ని ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. మన ఇమేజ్, ఫ్యాన్ బేస్ పెరగాలంటే మనం చేసే సినిమా ఇస్తుంది తప్ప.. మనల్ని మనం దూరం చేసుకోవడం కాదంటూ హీరోలకు హితవు పలికారాయన. అలాగే 'పుష్ప 2' సినిమా పెద్ద హిట్ అయ్యింది. దానికి నేను గర్విస్తానని. ఇండస్ట్రీలో ఒక సినిమా బాగా ఆడింది అంటే ప్రతి ఒక్కరూ హర్షించాలని చిరంజీవి కోరారు.ఓ సినిమా హిట్ అయితే టే ఎంతో మంది కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని చిరంజీవి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం చిరంజీవి చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.



## టైం వస్తేగానీ ఏదీ తెలియదు : కరీనాకపూర్

తాజాగా నటి కరీనా ఇన్‌స్టా వేదికగా కపూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'జీవితంలో మనం అనుకునే సిద్ధాం తాలు, ఊహలు ఏవీ నిజాలు కావు. ఇతరుల కంటే మనమే గొప్ప తెలివైన వాళ్లం అనుకుంటాం. సందర్భం వచ్చినపుడు జీవితం మన మెడలు వంచి గుణపాఠాలు చెబుతుంది" అని బాలీవుడ్ నటి కరీనా కపూర్ తన ఇన్‌స్టాగ్రాం స్టోరీలో హార్ట్ ఈమోజీతో పోస్టు చేశారు. తన భర్త సైఫ్‌అలీఖాన్‌పై ఇటీవల ఓ ఆగంతుకుడు కత్తితో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె పెట్టిన ఈ పోస్టులో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. "ఈ పెళ్లిళ్లు, విడాకులు, ఆందోళనలు, పిల్లలు పుట్టడం, ఆత్మీయుల మరణాలు, పిల్లల పెంపకం.. ఇవన్నీ మనదాకా వస్తేనే పూర్తిగా అర్థమవుతాయి. గత నెల 16న సైఫ్‌పై దాడి జరిగిన రోజు లైఫ్ అంటే ఏంటో తెలిసింది. మా కుటుంబానికి ఎంతో సవాలుతో కూడిన రోజు అది. ఏమి జరిగిందో ఇప్పటికీ మాకు పూర్తిగా అర్థం కావడం లేదు. ఈ కష్ట సమయంలో కనికరం లేని ఊహాగానాలు, కథనాలకు దూరంగా ఉండాలని మీడియాకు, ఫొటోగ్రాఫర్లకు మనవి చేస్తున్నా" ఆమె వ్యాఖ్యానించారు.



## నా భర్తతో పెళ్లి మాత్రమే అయింది : సాక్షి అగర్వాల్

నటి సాక్షి అగర్వాల్ జనవరి 2, 2025న తన చిరకాల స్నేహితుడు నవనీత్‌ను వివాహం చేసుకున్నారు. వీరి వివాహం గోవాలో జరిగింది.పెళ్లి తర్వాత కూడా సాక్షి అగర్వాల్ సినిమాల్లో నటిస్తున్నారు. సాక్షి అగర్వాల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన వైవాహిక జీవితంపై షాకింగ్ కామెంట్స్ చేశారు. సినిమా షూటింగ్‌ల్లో బిజీగా ఉండటం వల్ల ఇంకా వైవాహిక జీవితం ప్రారంభించలేదని సాక్షి చెప్పుకొచ్చింది. పెళ్లి మాత్రమే అయిందని, సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉండటం వల్ల వైవాహిక జీవితానికి టైమ్ కేటాయించలేదని ఈ భామ తెలిపింది. అయితే వాలెంటైన్స్ డే కోసం తమిళనాడు అంతా ట్రిప్ ప్లాన్ చేసుకున్నామని,ఆ తర్వాత యూరప్‌లో హనీమూన్‌కి వెళ్లాలని అనుకుంటున్నామని సాక్షి అగర్వాల్ చెప్పుకొచ్చింది.



## జైల్‌లోనే హాయిగా నిద్రపోయా : సల్మాన్‌ఖాన్

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తన మేనల్లుడు అర్హాన్ ఖాన్ తో కలిసి దంబ్ బిర్యానీ ఓ పోడ్ కాస్ట్ లో సల్మాన్ ఖాన్ పాల్గొన్నారు. ఇందులో సల్మాన్ తన జైలు జీవితం, వ్యక్తిగత జీవితం, వృత్తి జీవితంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నేను సాధారణంగా రోజుకు 2 గంటలు నిద్రపోతా. ఎప్పుడో నెలకోసారి 7గంటలు నిద్రపోతా. షూటింగ్స్ టైమ్ లో ఐదు నిమిషాలు బ్రేక్ దొరికినా కుర్చీలోనే నిద్రపోతాను. సినిమా షూటింగ్స్ , ఖాళీగా ఉన్నప్పుడు చాలాసేపు నిద్రపోతా. జైలులో ఉన్నప్పుడు హాయిగా కావాల్సినంత సమయం నిద్రపోయా. జైలులో నాకు చేయడానికి పని లేదు. అందుకే నిద్రపోయేవాడ్ని " అని సల్మాన్ ఖాన్ చెప్పుకొచ్చారు. "చాలా మంది తాము అలసిపోయాం అని నిద్రపోతారు. కానీ మీరు ఎంత అలసిపోయినా ఎప్పుడూ నిద్రపోవద్దు. ఏదైనా పని చేయడం ప్రారంభించండి. అప్పుడు నిద్ర దానంతట అదే వస్తుంది." అని సల్మాన్ ఖాన్ వివరించారు.



## చైతన్యను చూస్తుంటే గర్వంగా ఉంది : నాగార్జున

తండేల్ మూవీ హిట్ కావడంపై అక్కినేని నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించారు. నాగ చైతన్యను చూస్తుంటే తండ్రిగా గర్వంగా ఉందని ఆయన ఆ పోస్టులో రాసుకొచ్చారు. తండేల్ సినిమా విజయం సాధించడంపై చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. సాయి పల్లవిని డామినేట్ చేసిన ఏకైక హీరో ఈ మేరకు ఆ పోస్టులో.. ఈ సినిమా కోసం నువ్వు సవాళ్లు ఎదుర్కోవడం, నటుడిగా పరిధులు దాటడం చూశాను. తండేల్ సినిమా మాత్రమే కాదు, నీ ప్యాషన్, కష్టానికి నిదర్శనం అని నాగ చైతన్యను మెచ్చుకున్నారు. అక్కినేని అభిమానులు అంతా కుటుంబ సభ్యుల్లాగా ఎప్పుడూ మా వెన్నంటే ఉన్నారని తెలిపారు. ఫ్యాన్స్ ప్రేమకు, సపోర్టుకు ధన్యవాదాలు అని చెప్పారు. అలానే సాయి పల్లవిపై కూడా ప్రశంసలు కురిపించారు. దేవిశ్రీ ప్రసాద్ నువ్వు రాకింగ్. రైజింగ్ స్టార్ డైరెక్టర్ చందూ మొండేటి, 'తండేల్' టీమ్‌కు, నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసుకు కృతజ్ఞతలు అని ఆయన పేర్కొన్నారు. ప్రస్థుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక ఈ సినిమాలో సాయి పల్లవి, నాగ చైతన్య ఇద్దరూ పోటీపడి మరీ నటించారని అంటున్నారు. సినిమా అంతా ఒక ఎత్తు అయితే, చివరి 20 నిమిషాల సినిమాను దర్శకుడు మరో లెవెల్‌కు తీసుకువెళ్లారని చెబుతున్నారు. క్లైమాక్స్‌లో నాగ చైతన్య నటన అందర్నీ కత్తిపడేసిందని కితాబు ఇస్తున్నారు. చందు మొండేటి డైరెక్షన్, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం నెక్స్ట్ లెవెల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## నాన్న.. నువ్వు చనిపోతావా..?
### దాడి ఘటనను గుర్తుచేసుకున్న సైఫ్ అలీఖాన్

బాలీవుడ్ హీరో సైఫ్ అలీఖాన్ ఓ దుండగుడి దాడిలో గాయపడిన విషయం తెలిసిందే. ఆసుపత్రిలో చికిత్స తీసుకుని ఇంటికి చేరుకున్న ఆయన ప్రస్తుతం ఇంట్లో విశాంత్రి తీసుకుంటున్నారు. దాడి తర్వాత మొదటిసారి ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఆరోజు తన కుమారుడు తైమూర్‌మాటలను గుర్తుచేసుకున్నారు. కత్తితో పొడిచి నట్లు మొదట తెలియలేదని, ఏదో చిన్న గాయం అనుకున్నానని చెప్పారు. వీపు భాగంలో నొప్పి రావడంతో కత్తితో దాడి దాడి జరిగిందని గుర్తించినట్లు చెప్పారు. "దాడి జరిగిన కాసేపటికి నాకు వీపులో విపరీతమైన నొప్పి కలిగింది. అప్పుడు గమనిస్తే కత్తితో దాడి చేసినట్లు తెలిసింది. అది చూసి కరీనా చాలా కంగారు పడింది. అందరికీ ఫోన్లు చేసింది. ఎవరూ ఫోన్ తీయలేదు. ఒకరినొకరం చూసుకున్నాం. నేను బాగానే ఉన్నాను.. నాకేం కాదని ఆమెకు ధైర్యం చెప్పాను. తైమూరు నా దగ్గరకు వచ్చి 'నాన్నా.. నువ్వు చనిపోతావా?' అని అడిగాడు. అలా ఏం జరగదన్నాను" అని సైఫ్ అన్నారు. సైఫ్‌ను ఆసుపత్రిలో చేర్చినప్పుడు అతడితో పాటు తైమూర్ కూడా ఆసుపత్రికి వచ్చినట్లు లీలావతి వైద్యులు విడుదల చేసిన నివేదికలో ఉంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com